సూర్య 19వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

సోమవారం | 19 జనవరి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 89

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - హేమంతఋతువు, పుష్య మాసం బహుళ పక్షం మాఘ శుద్ధ పాడ్యమి రా.2.08, ఉత్తరాషాఢ మ.12.19, వర్జ్యం సా.4.30 నుంచి 6.11 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.27 నుంచి 1.11 వరకు తిరిగి మ.2.39 నుంచి 3.23 వరకు

## ఓట్ల కోసం చొరబాటుదార్లకు

# అనుమతులు

● అసోం భూమిని కాంగ్రెస్ అప్పగించిందంటూ ప్రధాని ఆరోపణలు ● సంక్షేమ ప్రాజెక్టులు బీజేపీ అభివృద్ధి మంత్రాన్ని బలోపేతం చేస్తున్నాయ్ ● బీజేపీ ప్రజల విశ్వాసం చూరగొని అధికారంలోకి వస్తోంది ● ఇటీవల బీహార్ ఎన్నికలలో రికార్డు ఓట్లు, సీట్లు సాధించింది ● అసోం కలియాబోర్ బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని మోడీ



6లో

కాంగ్రెస్ పాలనలో అసోం భూములు చొరబాటుదారుల చేతుల్లోకి వెళ్లాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపణలు చేశారు. ఓట్ల రాజకీయాల కోసమే అప్పట్లో అక్రమ వలసదారులను ప్రోత్సహించారని విమర్శించారు. అసోంలోని కలియాబోర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో అసోంలో చొరబాట్లు పెరిగాయని, అడవులు, వన్యప్రాణుల మార్గాలు, సంప్రదాయ సంస్థలపై అక్రమ ఆక్రమణలు జరిగాయని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం అసోం సంస్కృతి, గుర్తింపును కాపాడేందుకు చర్యలు తీసుకుంటోందని ప్రధాని పేర్కొన్నారు. అక్రమంగా భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## అల్ట్రా సెక్యూరిటీ ఈవీఎం ఆవిష్కరణ

● ఒకసారి ఒక వ్యక్తి ఒకే ఓటు వేసే అవకాశం ● రిగ్గింగ్ ఆరోపణలకు చెక్ పెట్టే అద్భుతం ● ప్రిసైడింగ్ అధికారుల ఆవేదనలకు ఫలితం ● సరికొత్త ఈవీఎం సృష్టించిన కోల్‌కతా విద్యార్థినులు



వివరాలు-6లో

## ఎన్టీఆర్‌ను మరువం

# ఆయన మార్గం విడవం

● ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వ పాలన ● ప్రాణం కంటే పార్టీనే మిన్న అనే కార్యకర్తలు టీడీపీకే సొంతం ● కార్యకర్తల వల్లే సీఎం సీటులో కూర్చున్నా ● టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సభలో సీఎం చంద్రబాబు

తెలుగుజాతిని ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తున నిలిపిన నందమూరి తారక రామారావును ఎన్నటికీ మరువలేమని... ఆయన చూపిన మార్గాన్ని విడవబోమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన వారికి సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ఎన్టీఆర్ దూరమై 30 ఏళ్లు అవుతున్నా తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే ఏకైక నాయకుడు. తెలుగు జాతి ఖ్యాతిని ఎవరెస్ట్ అంత ఎత్తుకు తీసుకెళ్లిన యుగపురుషుడు. మన ఆరాధ్య దైవం ఎన్టీఆర్. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చి... ఒక చరిత్ర సృష్టించారు.

వివరాలు-2లో









## ప్రాధాన్యతల వారీగా సాగునీటి

# ప్రాజెక్టుల నిర్మాణం

● ఈ ఏడాదిలోనే వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పూర్తి ● త్వరలో వెలిగొండ ప్రాజెక్టు సందర్శిస్తా ● పీపీపీలో చేపట్టాల్సిన ప్రాజెక్టుల సమగ్ర జాబితా సిద్ధం చేయండి ● దావోస్ వెళ్లే ముందు వివిధ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు సమీక్ష



2లో

## తెలుగువారి ఆత్మగౌరవం ఎన్‌టిఆర్

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ఏలూరు జిల్లాలోని నూజివీడు పట్టణంలో ఆదివారం హనుమాన్ జంక్షను రోడ్డులోగల పోతిరెడ్డిపల్లి రోడ్డు టర్నింగు వద్ద ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, న్యూ ఎంప్లాయిస్ కాలనీలోని విగ్రహానికి ఆదివారం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



3లో

## ఎన్టీఆర్‌కు

# ఘన నివాళులు



3లో

● ఎన్టీఆర్ ఘాట్ వద్ద మంత్రి నారా లోకేశ్ నివాళులు ● ఆకట్టుకున్న ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవిత విశేషాలతో చిత్ర ప్రదర్శన

## ఏపీ ఆర్టీఐకి నలుగురు

## కమిషనర్లు నియామకం



2లో

ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్‌కు ప్రభుత్వం నలుగురు కమిషనర్లను నియమించింది. ఈ మేరకు సీఎస్ విజయానంద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్టీఐ చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు నియమితులయ్యారు. కమిషనర్లుగా వి.శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న, ఒంటేరు రవిబాబు, పరవాడ సింహాచలం నాయుడును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మూడేళ్ల సర్వీస్ లేదా 65 ఏళ్లు వచ్చే వరకు వీరు ఆర్టీఐ కమిషనర్లుగా పదవిలో కొనసాగుతారు.

## అంతా ఇంతే!




ఏపీ, తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ వస్తే బాగుంటుందేమో సార్ !

## రక్త రాజకీయాలకు

# కూటమి ముగింపు

● అభివృద్ధి పాలనకు పల్నాడు ముద్ర ● వైసీపీ హయాంలో పల్నాడులో రక్తం ఏరులై పారింది ● టీడీపీ హయాంలో పంట భూములకు నీళ్లు పారుతున్నాయి ● వ్యక్తుల ఘర్షణకు రాజకీయ రంగు పులిమేందుకు వైసీపీ కుట్రలు ● పల్నాడు ప్రశాంతతకు ఎవరు భంగం కలిగించినా ఉపేక్షించేది లేదు ● పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్

పల్నాడు జిల్లాను ఉద్దేశపూ ర్వకంగా రక్తపాతానికి కేంద్రంగా మార్చిన వైసీపీ కుట్రలను ప్రజలు చరిత్ర లోనే పూడ్చిపెట్టారని పల్నా డు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులిమి అశాంతి సృష్టించడమే వైసీపీ పాలన లక్ష్యమని, ఆ విష రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పే.. వైసీపీకి మిగిలిన 11 సీట్లు అని మండిపడ్డారు.



2లో

## బలులు, రక్తాభిషేకాలు,

# రప్పా రప్పాలు వైసీపీ తత్వం

● సైకో తత్వాన్ని సహించేదిలేదు ● రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



2లో

బలులు, రక్తాభిషేకాలు, రప్పా రప్పాలు వైసీపీ తత్వమని, ఇలాంటి సైకో తత్వాన్ని సహించేదిలేదని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ...సంక్రాంతి పండుగను అందరూ ప్రశాంతంగా జరుపుకుంటుంటే వైసీపీ నేతలు మాత్రం ఆ ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేయడానికి పూనుకున్నారు. ఎన్నికలకు ముందు సైకో పోవాలి.. సైకిల్ రావాలి అని పెద్దగా నినాదాలివ్వడం జరిగింది. ఫలితంగా ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి 93 శాతం తీర్పునిచ్చారు. చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చేసి అభివృద్ధిని పీక్‌కు తీసుకెళ్తున్నారు.

## చార్ధామ్ ఆలయాల్లోకి

# మొబైల్స్ బ్యాన్



6లో

● ఈ ఏడాది నుంచి మొబైల్స్, కెమెరాలు పూర్తిగా నిషేధం
● ఉత్తరాఖండ్ సర్కార్ కీలక నిర్ణయం!

2026లో జరిగే చార్‌ధామ్ యాత్రను దృష్టిలో పెట్టుకొని ఉత్తరాఖండ్ సర్కార్ ఇప్పటి నుంచే ఏర్పాట్లను వేగవంతం చేసింది. అందులో భాగంగా చార్ధామ్ ఆలయాల్లోకి మొబైల్ ఫోన్స్, కెమెరాలు తీసుకెళ్లడంపై పూర్తిగా నిషేధం విధించనున్నారు.




# ప్రాధాన్యతల వారీగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం

- ఈ ఏడాదిలోనే వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పూర్తి
- త్వరలో వెలిగొండ ప్రాజెక్టు సందర్శిస్తా
- పూర్వోదయ స్కీం అమలుపై మరింత శ్రద్ధ
- పీపీపీలో చేపట్టాల్సిన ప్రాజెక్టుల సమగ్ర జాబితా సిద్ధం చేయండి
- పర్యటన నుంచి తిరిగి రాగానే నివేదికలను సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశం
- దావోస్ వెళ్లే ముందు వివిధ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతల వారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గత ఏడాది హంద్రీ-నీవా కాల్వ వెడల్పు పనులకు గడువు నిర్దేశించుకుని పూర్తి చేశామని... అలాగే పోలవరం ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టించామని గుర్తు చేశారు. అదే తరహాలో 2026 ఏడాదిలో వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల నిర్మాణ పనులను పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ఉన్నతాధికారులతో సీఎం సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన కీలక ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. రాయలసీమలో ఉద్యాన రంగంలోని అభివృద్ధి కార్యక్రమాలు, పూర్వోదయ పథకం, నల్లమల సాగర్ సహా ఇరిగేషన్ ప్రాజెక్టులు, వివిధ శాఖల్లో చేపట్టాల్సిన పీపీపీ ప్రాజెక్టులు, జల్ జీవన్ మిషన్ పథకం, సాస్కీ నిధుల వినియోగం వంటి అంశాలపై చర్చించారు. దావోస్ పర్యటనకు వెళ్లే ముందు ఆయా పథకాలు, ప్రాజెక్టులపై సమీక్షించిన సీఎం... దావోస్ పర్యటన నుంచి తిరిగి రాగానే తనకు సమగ్ర నివేదికలు సమర్పించాలని మంత్రులు, ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."గత ఏడాది వివిధ రంగాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం... అలాగే సంక్షేమాన్ని అమలు చేశాం. 2026లో కీలక ప్రాజెక్టులను చేపట్టాల్సి ఉంది. ముఖ్యంగా పూర్వోదయ స్కీం ద్వారా ప్రకాశం నుంచి రాయలసీమలోని తొమ్మిది జిల్లాల్లో అభివృద్ధి చేయిస్తున్నాం. ఉద్యాన రైతులకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. పూర్వోదయ స్కీంలో భాగంగా వివిధ వారీగా ఉద్యాన రంగ అభివృద్ధిపై దృష్టి సారించాలి. ఈ ఏడాది 2 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలను పండించేలా రైతులను సమాయత్తం చేయాలి. ఇక పథకంలో భాగంగా చేపట్టాల్సిన ఇరిగేషన్, రోడ్ నెట్ వర్క్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ, వేర్ హౌసింగ్ సదుపాయాలు, కోల్డ్ చెయిన్ వ్యవస్థలను అభివృద్ధి చేసుకోవాలి. ఆయా శాఖల్లో అభివృద్ధి చేయాల్సిన పనులపై జిల్లాల వారీగా జాబితాను సిద్ధం చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం పూర్వోదయ స్కీం కింద రూ. 40 వేల కోట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది... దీనికి అవసరాల మరిన్ని ప్రాజెక్టులను సిద్ధం చేయాలి."అని సీఎం ఆదేశించారు.

**ప్రాజెక్టులు పూర్తి చేయాలి... చెరువులను నింపాలి**

"ఇక ఈ ఏడాది ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా పని చేయాలి. ముఖ్యంగా వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను ఈ ఏడాదిలో పూర్తి చేయాల్సి ఉంది. వీటి నిర్మాణం విషయంలో టార్గెట్ పెట్టుకోవాలి. ఇక నల్లమల సాగర్ విషయంలో కేంద్రంతో, పొరుగు రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలి. వివాదాలు లేకుండా రెండు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి చెందేలా సహకరించుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. సముద్రంలోకి వృథాగా వెళ్లే వరద నీటిని రెండు తెలుగు రాష్ట్రాలు వినియోగించుకోవాలనేది ఉద్దేశం. అందుకే మేం అభ్యంతరం చెప్పలేదు. వృథాగా పోయే జలాలను వాడుకునేలా రూపొందించిన నల్లమల సాగర్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవడంతోపాటు...పొరుగు రాష్ట్రం కూడా అభ్యంతరం చెప్పకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యాక అవసరమైన పక్షంలో తెలంగాణకు కూడా నీటిని ఇచ్చే పరిస్థితి ఉంటుంది. ఇక ఈ ఏడాది పీపీపీ పద్ధతిన వివిధ రంగాల్లో పెద్ద ఎత్తున ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. సుమారు 290 ప్రాజెక్టులను మొదటి విడతలో చేపట్టాలి. దీనికి కేంద్రం నుంచి సహకారం లభిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పీపీపీ పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయండి. జల్ జీవన్ మిషన్ పనుల్లో వేగం పెంచాలి. 2027 నాటికి ఈ స్కీం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి."అని ముఖ్యమంత్రి తెలిపారు.

**దావోస్ నుంచి వచ్చేలోగా నివేదికలు సిద్ధం చేయండి**

"కీలక రంగాలకు సంబంధించిన వివిధ పథకాలను అమలు చేసే అంశంపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయండి. దావోస్ పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత రిపోర్టులు సమర్పించాలి. ప్రణాళికలతోపాటు.. ఆయా పథకాల అమలుకు అధికారులు సిద్ధంగా ఉండాలి. క్షేత్ర స్థాయి యంత్రాంగాన్ని కూడా సిద్ధంగా ఉంచుకోవాలి. అలాగే సాంకేతిక పరమైన అంశాలు ఏమైనా ఉంటే.. వాటిని కూడా వెంటనే పరిష్కరించుకునే అంశంపై ఫోకస్ పెట్టండి. అవసరమైన మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరపండి."అని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు సీఎస్ విజయానంద్ సహా ఆర్థిక, ఇరిగేషన్, వ్యవసాయం, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌ను మరువం... ఆయన మార్గం విడవం

- ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వ పాలన
- ప్రాణం కంటే పార్టీనే మిన్న అనే కార్యకర్తలు టీడీపీకే సొంతం
- కార్యకర్తల వల్లే సీఎం సీటులో కూర్చున్నా
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సభలో సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి : తెలుగుజాతిని ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తున నిలిపిన నందమూరి తారక రామారావును ఎన్నటికీ మరువలేమని... ఆయన చూపిన మార్గాన్ని విడవబోమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన వారికి సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ఎన్టీఆర్ దూరమై 30 ఏళ్లు అవుతున్నా తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే ఏకైక నాయకుడు. తెలుగు జాతి ఖ్యాతిని ఎవరెస్ట్ అంత ఎత్తుకు తీసుకెళ్లిన యుగపురుషుడు. మన ఆరాధ్య దైవం ఎన్టీఆర్. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చి... ఒక చరిత్ర సృష్టించారు. దేశంలో సుపరిపాలనకు ఎన్టీఆర్ అర్థం చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికారు. విద్యావంతులు, బడుగులు, మేధావులకు టికెట్లు ఇచ్చి సమర్థులను ఎన్టీఆర్ రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. సామాజిక న్యాయం చేశారు... తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో ముందుకెళ్లారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా పాలన చేపట్టారు. పొట్టి శ్రీరాములు భాషా ప్రాయుక్త రాష్ట్రం కోసం పోరాడి సాధించారు. మదరాసీలు అని తెలుగు వాళ్లను పిలుస్తున్న రోజుల్లో తెలుగు జాతికి ఎన్టీఆర్ గుర్తింపు తెచ్చారు. పాలనలో ఎన్టీఆర్ సంస్కరణలు తీసుకొచ్చారు. బడుగుల కోసం కొత్త చట్టాలు తీసుకొచ్చారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. తర్వాత అది దేశంలో చట్టం అయింది. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దాన్ని నేను 33 శాతం చేశాను. రాబోయే ఎన్నికల్లో పార్లమెంట్, శాసన సభల్లో 33 శాతం మహిళలకు రాబోతున్నాయి. ఇది మార్పుకు నాంది."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**రామన్న బాటలో...**

"పేదల కోసం ఎన్టీఆర్ రూ.2కే కేజీ బియ్యం ఇచ్చారు... ఆహార భద్రతకు నాంది పలికారు. తిరుమలలో అన్నదానం ప్రవేశపెట్టారు. ఇప్పుడు ప్రతి రోజూ లక్ష మందికి తిరుమలలో నిత్యం అన్నదానం జరుగుతోంది. నేడు మనం అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5 లకే అన్నం పెడుతున్నాం. అన్ని నియోజకవర్గాల్లో అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. వృద్ధులకు రూ.35లతో పింఛను ప్రారంభించారు. దాన్ని నేను రూ.70 చేశాను. ఆ తర్వాత కాలంలో రూ.200 నుంచి ఒకేసారి రూ.2000లకు, ఇప్పుడు రూ.4 వేలకు పెంచాం. పేదలకు ఎన్టీఆర్ పక్కా ఇళ్లను ఇచ్చారు. అదే బాటలో ఇప్పుడు ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పేదలతో సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తున్నాం. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెట్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తోంది. ఇటీవల 3 లక్షల గృహ ప్రవేశాలు చేశాం. ఉగాది రోజున 5 లక్షల గృహ ప్రవేశాలు ఉంటాయి. మరో 3 ఏళ్లలో అందరికీ ఇల్లు నిర్మించి ఇస్తాం. సూపర్ 6ను సూపర్ హిట్ చేశాం. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం సక్సెస్ చేశాం. ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు పని చేస్తున్నాం. 2024లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం. పెన్షన్లు పెంచాం. మెగా డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చాం. పోలీస్ ఉద్యోగాలు ఇచ్చాం. మరిన్ని ఉద్యోగాలు చేపడతాం. చదువుకున్న ఏ ఒక్క వ్యక్తి ఖాళీగా ఉండకుండా ఉపాధి కల్పించేందుకు ముందుకెళ్తున్నాం. రికార్డులు తారుమారు చేయకుండా ఉండేందుకు ఎన్టీఆర్ ఒకప్పుడు మున్సబ్, కరణం వ్యవస్థను రద్దు చేశారు. గత పాలకులు కొత్త గ్రామాధికారులను తీసుకొచ్చి ప్రజల ఆస్తులు కొట్టేయాలని చూశారు. వారసత్వంగా వచ్చిన భూముల పత్రాలపై వారి ఫోటోలు వేసుకున్నారు. అడ్డదిడ్డంగా వ్యవహరించి భూములను 22ఏలో పెట్టారు. చెప్పిన మాట ప్రకారం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. పట్టాదారు పుస్తకాల్లో గత పాలకులు ఫోటోలు తొలగించి రాజముద్రతో పట్టాదారు పుస్తకాలు అందిస్తున్నాం. రీ-సర్వేను పక్కాగా చేస్తున్నాం. బ్లాక్ చైన్ విధానం తెస్తున్నాం. క్యూఆర్ కోడ్ విధానం తీసుకొచ్చాం. రికార్డులను ట్యాంపర్ చేస్తే జైలుకు వెళ్తారు."అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్రతి ఎకరాకు నీరు... విద్యుత్ ఛార్జీల తగ్గింపు... ఇదే మా లక్ష్యం**

"గత ప్రభుత్వంలో టీచర్లను బ్రాందీ షాపుల వద్ద కాపలా పెట్టారు. వారికి రావాల్సిన బకాయిలు అడిగితే తప్పుడు కేసులు పెట్టారు. నేడు ఉద్యోగులను గౌరవించి బకాయిలు, డీఏలు చెల్లిస్తున్నాం. కొన్ని బకాయిలు చెల్లించి వారు ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకునేలా చేశాం. దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి. కాకినాడలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. ఇదీ తెలుగువారి సత్తా. ఎన్టీఆర్ వచ్చాక కృష్ణా జలాలు వాడుకునే హక్కు ఉందని చూపించారు. తెలుగు గంగ ద్వారా చెన్నైకు నీళ్లివ్వడంతోపాటు... సీమకు కూడా నీళ్లు వచ్చేలా చేశారు. కాల్వల ద్వారా వచ్చే నీళ్లతో పంటలకు నీళ్లిచ్చారు. ఎస్ఆర్బీసీ, తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ-నీవా, తెలంగాణలో ఎస్ఎల్బీసీతో పాటు తెలంగాణలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. సమైక్య రాష్ట్రం, నవ్యాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులకు టీడీపీ ప్రాణం పోసింది. ప్రతి ఎకరాకు నీరు ఇచ్చేలా చూస్తున్నాం... నీటి భద్రత కల్పించాలని సంకల్పించాం. రాష్ట్రంలోని అన్ని జలాశయాలు నిండుగా ఉన్నాయి. ఒక్క సీజన్ లో హంద్రీ-నీవా కాల్వను వెడల్పు చేసి సీమ చివరి ప్రాంతాలకు నీళ్లిచ్చాం. ఈ ఏడాదిలోనే వెలుగొండ, ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. 2027 జూన్ నెలలో పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరిస్తాం. శ్రీకాకుళంలోని వంశధార నుంచి నెల్లూరులోని పెన్నా వరకు నదుల అనుసంధానం చేసి ఎవరికీ నష్టం లేకుండా రాష్ట్రాన్ని బాగు చేస్తాం. గత ప్రభుత్వంలో రూ.32 వేల విద్యుత్ ఛార్జీల భారం మోపారు. రూ.1.20 లక్షల కోట్లు అప్పులు పెట్టారు. రూ.4,600 కోట్ల ట్రూప్ అఫ్ ఛార్జీలు వేస్తే వాటిని ప్రభుత్వమే భరిస్తోంది. భవిష్యత్ లో కరెంట్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చాం..ఆ మాటను నిలబెట్టుకుంటాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను తగ్గిస్తున్నాం...తద్వారా ప్రజలపై విద్యుత్ భారాన్ని తగ్గించేలా కృషి చేస్తున్నాం. ఈ ఏడాది యూనిట్ కు 29 పైసలు విద్యుత్ కొనుగోలు ధరను తగ్గించాం. భవిష్యత్తులో యూనిట్ పై కొనుగోలు ధరపై రూ.1.19 మేర తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. దీని ద్వారా ప్రజలపై విద్యుత్ భారం తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ప్రాణమిచ్చే కార్యకర్తలు టీడీపీకే సొంతం :** "దేశంలో ఏపార్టీకి లేనంతమంది కార్యకర్తలు టీడీపీకి ఉన్నారు. కొటి మంది కార్యకర్తలు పార్టీకి ఉన్నారు. కోటి కుటుంబాలు మన పార్టీకి ఉన్నాయి.. ఇది నా అదృష్టం. గొంతుమీద కత్తి పెట్టినా జై టీడీపీ, జై సీబీఎన్ అని నినదించి కార్యకర్తలు టీడీపీకే సొంతం. నా జీవితంలో తెలుగు ప్రజలకు, టీడీపీ కుటుంబ సభ్యులకు రుణపడి ఉన్నాను. ప్రజలు ఓటేయాలన్నా, వారిని నడిపించాలన్నా కార్యకర్తలే ముందుండాలి. టీడీపీ కార్యకర్తలు, వారి త్యాగాలు, కష్టార్జితమే నేను సీఎం కావడానికి కారణం. నాకు ఎన్ని పనులున్నా పార్టీ విషయంలో అశ్రద్ధ చేయను. కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ పనిచేస్తోంది. చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటున్నాం. ప్రత్యేకంగా స్కూలు పెట్టి చదివిస్తున్నాం. కార్యకర్తలను గౌరవ ప్రదంగా చూసుకుంటున్నాం. కార్యకర్తలు ప్రమాదంలో చనిపోతే రూ.5 లక్షల బీమా కల్పిస్తున్నాం. కార్యకర్తలను చూసుకునే బాధ్యత అధినేతగా నాపై ఉంది. నేను ముఖ్యమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా. ఇచ్చిన మేనిఫెస్టోను కుటుంబ సభ్యులైన మీరు ఇంటింటికీ తీసుకెళ్లారు. వాటిని అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తున్నాం. పాలనలో జవాబుదారీతనం ముఖ్యం. నేను కార్యకర్తలకు జవాబుదారీగా ఉంటాను. మనందరం కలిసి ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ప్రభుత్వం కంటిన్యూగా ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంది. కేంద్రంలో 3వసారి మోదీ ప్రధాని అయి దేశం సత్తా చాటారు. గుజరాత్ లో 5 సార్లు బీజేపీ గెలిచింది. దీన్నీ మనం ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలి."అని చంద్రబాబు సూచించారు.

**జాతీయ స్థాయిలో కీలకంగా ఉన్నా... రాష్ట్రాభివృద్ధే ముఖ్యం**

"టీడీపీ జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. జాతీయ రాజకీయాల్లో కీలకంగా ఉన్నా... రాష్ట్రాభివృద్ధికే అధిక ప్రాధాన్యత ఇచ్చాం. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ ఏర్పాటులో నేను కన్వీనర్ గా చేశాను. వాజ్ పేయ్ హయాంలో ఆరున్నరేళ్లు స్థిరమైన ప్రభుత్వం ఏర్పడేలా సహకరించాం. నరేంద్రమోదీ రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తున్నారు... మన వైపు నుంచి మోదీకి అదే సహకారం అందిస్తున్నాం. దేశం బాగుండాలి, రాష్ట్రం ముందుండాలి, తెలుగుజాతి అన్నింటా ముందుండాలన్నదే నా కోరిక. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండాలి. అప్పుడే పెట్టుబడులు వస్తాయి, స్వర్ణాంధ్రను సాధిస్తాం. గత ఐదేళ్ల వైసీపీ పాలన తర్వాత రాష్ట్రం ఏమవుతుందోననే ఆందోళనతో ఉన్న వారికి 18 నెలల్లో భరోసా కల్పించాం. తెలుగు జాతిలో ఆత్మ విశ్వాసం నింపాం. రాబోయే రోజుల్లో మరింత ముందుకు తీసుకెళ్తాం."అని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలులు, రక్తాభిషేకాలు, రప్పా రప్పాలు వైసీపీ తత్వం

- సైకో తత్వాన్ని సహించేదిలేదు
- రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బలులు, రక్తాభిషేకాలు, రప్పా రప్పాలు వైసీపీ తత్వమని, ఇలాంటి సైకో తత్వాన్ని సహించేదిలేదని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ...సంక్రాంతి పండుగను అందరూ ప్రశాంతంగా జరుపుకుంటుంటే వైసీపీ నేతలు మాత్రం ఆ ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేయడానికి పూనుకున్నారు. ఎన్నికలకు ముందు సైకో పోవాలి.. సైకిల్ రావాలి అని పెద్దగా నినాదాలివ్వడం జరిగింది. ఫలితంగా ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి 93 శాతం తీర్పునిచ్చారు. చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చేసి అభివృద్ధిని పీక్ కు తీసుకెళ్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. ప్రజాహితం కోరుకునే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు. అనుభవం అభివృద్ధి సంక్షేమాన్ని ఆయన కలిపి తీసుకెళ్తున్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నారు. అందుకు అనేక విధాల కృషి చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి పెట్టుబడులు తీసుకురావడానికి కష్టపడుతున్నారు. కంటిన్యూస్ కార్యక్రమాలున్నప్పటికీ దావోస్ వెళ్తున్నారు. రాష్ట్రానికి లబ్ధి చేకూరే కార్యక్రమాలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని అగ్రస్థానానికి తీసుకెళ్లాలని తపన పడుతున్నారు. ప్రజలందరూ పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగరేస్తుంటే సైకో నాయకులు వెనుకబడిన నాయకుల తలలు ఎగురేసే కార్యక్రమంలో ఉన్నారు. తుని నియోజకవర్గంలో లాలం బంగారయ్య అనే వ్యక్తిని అతి ఘోరంగా, కిరాతకంగా చంపారు, సైకో పాలన పోయింది. రాష్ట్రం సుభిక్షంగా ఉంది. ఇలాంటి సమయంలో ప్రజల్ని భయభ్రాంతానికి గురిచేస్తున్నారు. పల్నాడులో రెండు వర్గాల మధ్య ఉన్న గొడవని అందరిమీద రుద్ది దాన్ని శవ రాజకీయం చేశారు. వైసీపీ హయాంలో అనేకమంది బడుగు, బలహీన వర్గాలను హతమార్చారు. తోట చంద్రయ్య, అమర్ నాథ్ గౌడ్ లాంటి బడుగు బలహీన వర్గాలవారిని పొట్టన పెట్టుకున్నారు. దాదాపు 700 మందికి పైగా దళితుల్ని హత్య చేశారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ స్టేట్ గా ఉండాలనే లక్ష్యంతో చంద్రబాబు ముందుకు సాగుతున్నారు. జగ్గన్న ప్రభలు, గండికోట ఉత్సవాలు, ఫ్లెమింగ్ ఉత్సవాలు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకుంటుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదినం రోజున నేరాలను ప్రోత్సహించేలా వ్యవహరించారు. వైసీపీ రక్తంలో నేరం ఉంది. బలులు, రక్తాన్ని చిందించడం వారి పని. నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి రోజున సేవా కార్యక్రమాలు, రక్తదానాలు చేశాం. బ్రెడ్, పాలు పంపిణీ చేశాం. హెల్త్ క్యాంప్ లు నిర్వహించాం. వైసీపీ నాయకులు ప్రజల్ని భయభ్రాంతానికి గురి చేస్తున్నారు. బడుగు, బలహీన వర్గాలను అణచివేసే కార్యక్రమం చేస్తున్నారు. ఎన్టీ రామారావు బీసీలకు గుర్తింపునిచ్చి.. రాజ్యాధికారం ఇచ్చి.. వారికి ఉన్నత స్థానాలకు తెచ్చారు. జగన్ వాటిని ఓర్వలేక వారిని హతమార్చాలని, వారిని మానసికంగా కృంగదీయాలని చూస్తున్నారు. గత ప్రభుత్వాలు చేసిన కార్యక్రమం అలాంటివే. 34 శాతం రిజర్వేషన్లు తగ్గించారు. దీంతో 16,800 ప్రజా ప్రతినిధులు తమ హోదాను పోగొట్టుకున్నారు. సబ్ ప్లాన్ నిధులు తొలగించారు. లోన్లు తీసేశారు. వెనుకబడిన వర్గాలు పైకి రాకూడదనేదే జగన్ లో కసితత్వం, సైకో తత్వం ఉంది. సాక్షిలో అన్నీ తప్పుడు తడకలే. సోషల్ మీడియాలో కూడా తప్పుడు తడకలే. వైసీపీ నాయకులు హత్యలు, హత్యలను ప్రేరేపించిన వారే. అసంఘటిత కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. మహిళలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వం ఊరుకోదు. బంగారయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది. బడుగు, బలహీనవర్గాలు, దళితులు, ఈ ప్రభుత్వ హయాంలో బాగుపడ్డారు. తప్పు చేసినవాడు తప్పకుండా శిక్షార్హుడౌతాడు. బంగారయ్యది సైకో నాయకులు ప్రేరేపించిన హత్య. కష్టపడి పైకి వస్తున్న సామాన్య మానవుల అభివృద్ధిని జీర్ణించుకోలేక కుట్ర తో హత్య చేశారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

## చరిత్ర పుటలలో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ జనవరి 18 : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) వర్ధంతి సందర్భంగా విజయవాడ క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా వెండితెరను ఏలిన కథానాయకుడిగానే కాకుండా, ప్రజలు మెచ్చిన ముఖ్యమంత్రిగా, పేదల సంక్షేమం కోసం అంకితభావంతో కృషి చేసిన మహోన్నత నాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రపుటల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ప్రభుత్వం అంటే ప్రజలను భయపెట్టే యంత్రం కాదని, ప్రజల అండగా నిలిచే వ్యవస్థ అనే భావనను నాటిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. అలాంటి మహోన్నతున్ని చూస్తూ తాను ఎదిగానని, ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీలో హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం లభించడం తన జీవితంలో దక్కిన గొప్ప గౌరవమని మంత్రి అనిత పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. తెలుగు ప్రజల కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి అనిత స్పష్టం చేశారు.

## రక్త రాజకీయాలకు కూటమి ముగింపు



ఏపీ స్టేట్ బ్యూరో,అమరావతి : పల్నాడు జిల్లాను ఉద్దేశపూర్వకంగా రక్తపాతానికి కేంద్రంగా మార్చిన వైసీపీ కుట్రలను ప్రజలు చరిత్ర లోనే పూడ్చిపెట్టారని పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులిమి అశాంతి సృష్టించడమే వైసీపీ పాలన లక్ష్యమని, ఆ విష రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పే.. వైసీపీకి మిగిలిన 11 సీట్లు అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో శాంతి భద్రతలు పునరుద్ధరమయ్యాయని, ఇప్పుడు పల్నాడులో రక్తం కాదు , పంట భూములకు నీళ్లు పారుతున్నాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. పల్నాడు ప్రాంతంలో వైసీపీ హయాంలో రక్తం ఏరులై పారితే కూటమి ప్రభుత్వ హయాంలో పంట భూములకు నీళ్లు పారుతున్నాయని పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణకు రాజకీయ రంగు పులిమి తెలుగుదేశం పార్టీపై బురద చల్లేందుకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు. చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ కి జగన్ నేతృత్వంలోని వైసీపీ కి మధ్య ఉన్న తేడా ప్రజలకు బాగా తెలుసని అన్నారు. అరాచకాలతో గందరగోళం చేసే పార్టీ వైసీపీ అని ఆరోపించారు. కానీ టీడీపీ అలా కాదన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నందుకే ఆ పార్టీని ప్రజలు 11సీట్లకు పరిమితం చేశారన్నారు. అయినా కూడా వైసీపీకి బుద్ధి రాలేదని విమర్శించారు. పల్నాడు ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై వైసీపీ నేతలు చేస్తున్నఅసత్య ప్రచారాన్ని ఖండిస్తూ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అమరావతి లోని క్యాంప్ కార్యాలయం నుంచి ఆదివారం ఒక వీడియో విడుదల చేశారు.

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఫ్యాక్షన్, అక్రమ మైనింగ్ లతో పల్నాడు ప్రాంతం వల్లకాడు అయ్యిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గురజాల నియోజకవర్గం, మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామానికి చెందిన 300 మంది ఊరు వదిలి భయంతో పారిపోయారని అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో పిన్నెల్లి గ్రామంలోనే 12 మందిని చంపేశారని, అందులో ఎస్సీ, బీసీలు కూడా ఉన్నారని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ తో ఏర్పడిన గుంటల్లో పడి ఏడెనిమిది మంది చనిపోయినా పట్టించుకున్న వాళ్లు లేరని విమర్శించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో టీడీపీ నేతలు, కార్యకర్తలపై జరిగిన దాడులు, హత్యా రాజకీయాలు, పల్నాడు ప్రాంతంలో చేసిన గందరగోళాలు అందరికీ తెలుసని మంత్రి గొట్టిపాటి చెప్పారు. బాధితులను పరామర్శించడానికి చంద్రబాబు నాయుడు పల్నాడుకు వెళ్తే అడ్డుకునే ప్రయత్నం చేసిన విషయాన్ని కూడా మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గతంలో ఊరు విడిచి వెళ్లిన వాళ్లందరు తిరిగి ఊళ్లకు వస్తున్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పల్నాడు ప్రాంత రైతుల వ్యవసాయ భూములకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. టీడీపీ, చంద్రబాబు ఎలాంటి వారో అందరికీ తెలుసని ఈ విషయాలు కూడా అదే స్పష్టం చేస్తున్నాయన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని మొదటి నుంచి సీఎం చంద్రబాబు చెబుతుంటారని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ప్రజలందరూ సుఖ, శాంతులతో ఉండాలన్న ఏకైక ధ్యేయంతో., గత 40 సంవత్సరాలుగా చంద్రబాబు పని చేస్తున్నారన్నారు.

**అక్రమ సంపాదన నుంచి పుట్టిందే వైసీపీ...**

జగన్ అధికారం చేపట్టిన తరువాత నుంచి పల్నాడుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఏ విధంగా హత్యా రాజకీయాలు జరిగాయో ప్రజలు కూడా గమనించాలని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. టీడీపీ నేతలపై దాడులు చేయడమే కాకుండా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైలుకు కూడా పంపారన్నారు. అక్రమంగా సంపాదించిన సొమ్ములతో వైసీపీ పార్టీని పెట్టారని మంత్రి ఆరోపించారు. తెలుగోడి ఆత్మ గౌరవం కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ అన్నారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా ఇంకా వైసీపీ నేతలకు సిగ్గు రాలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గ్రామాల్లో జరిగిన హత్యలకు రాజకీయ రంగు పూసి, ఎవరు చనిపోతారా.. లబ్ధి పొందుదామని వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని మంత్రి మండి పడ్డారు. వైసీపీ నేతల అనైతిక చర్యలను ప్రజలు కూడా ఖండించాలని మంత్రి గొట్టిపాటి కోరారు.

**ఫ్యాక్షన్ లేని పల్నాడుకు కృషి చేస్తున్నాం....**

రాష్ట్రంలో హత్యా రాజకీయాలు, ఫ్యాక్షన్ గొడవలు ఎక్కడ జరిగినా అణచి వేసింది చంద్రబాబు నాయుడు ఒక్కరే అని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పల్నాడు ప్రాంతం ఎంతో ప్రశాంతంగా ఉందన్నారు. ఈ ప్రశాంతతను భగ్నం చేయడానికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తే చూస్తూ ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడ హత్యా రాజకీయాలు జరిగినా కూటమి ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రతి రైతు కుటుంబంలోనూ ఒక ఉద్యోగం ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. ఫ్యాక్షన్ గొడవల పట్ల పోలీస్ శాఖ కూడా కఠిన వైఖరి అవలంబిస్తుందన్నారు. బాధితులకు అండగా ఉంటూనే, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి గొట్టిపాటి హెచ్చరించారు.

# ఏపీ ఆర్టీఐకి నలుగురు కమిషనర్లు నియామకం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్‌కు ప్రభుత్వం నలుగురు కమిషనర్లను నియమించింది. ఈ మేరకు సీఎస్ విజయానంద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్టీఐ చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు నియమితులయ్యారు. కమిషనర్లుగా వి.శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న, ఒంటేరు రవిబాబు, పరవాడ సింహాచలం నాయుడును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మూడేళ్ల సర్వీస్ లేదా 65 ఏళ్లు వచ్చే వరకు వీరు ఆర్టీఐ కమిషనర్లుగా పదవిలో కొనసాగుతారు.

**నలుగురూ న్యాయవాదులే :** ప్రధాన కమిషనర్‌గా ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును నియమించింది ప్రభుత్వం. ప్రస్తుతం ఆర్టీఐలో ముగ్గురు కమిషనర్లు ఉండగా..తాజాగా మరో నలుగురిని నియమించారు. ప్రస్తుతం నియమితులైన నలుగురూ న్యాయవాదులే కావడం విశేషం. కడపకు చెందిన రవి యాదవ్, అనంతపురానికి చెందిన ఆదెన్న, విశాఖకు చెందిన సింహాచలం నాయుడు పేర్లు జాబితాలో ఉన్నాయి. **ఎంపిక విధానం ఇలా :** ఆర్టీఐ కమిషనర్లను ఎంపిక చేసేందుకు సెలెక్షన్ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలో ముఖ్యమంత్రి, సీనియర్ మంత్రి, ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉంటారు.

ప్రస్తుతం ప్రతిపక్ష నేత లేకపోవడంతో మరో సీనియర్ మంత్రిని కమిటీలోకి తీసుకున్నారు. ఈ కమిటీ ఎంపిక చేసిన పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపించారు. గవర్నర్ ఆమోదం లభించడంతో.. ఆర్టీఐ ప్రధాన కమిషనర్‌తోపాటు కమిషనర్ల పేర్లను సీఎస్ ప్రకటించారు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

● ఎన్టీఆర్ ఘాట్ వద్ద మంత్రి నారా లోకేశ్ నివాళులు ● ఆకట్టుకున్న ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవిత విశేషాలతో చిత్ర ప్రదర్శన

హైదరాబాద్: నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పలువురు సినీ రాజకీయ ప్రముఖులు ఆదివారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేశ్, ఎంపీ భరత్‌లు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని ఆయన సమాధిపై పూలమాలలు ఉంచి అంజలి ఘటించారు. లోకేశ్‌తో పాటు పెద్ద ఎత్తున టీడీపీ నేతలు, అభిమానులు అక్కడికి తరలివచ్చారు. ఎన్టీఆర్ ఘాట్ వద్దకు సినీనటుడు కళ్యాణ్‌రామ్ చేరుకుని నివాళులర్పించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘాట్‌ను పూలతో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవిత విశేషాలతో చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో బతికే ఉన్నారు: దగ్గుబాటి పురందేశ్వరి : బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ మరణించి 30ఏళ్లు అయినా ఆయన ప్రజల హృదయాల్లో బతికే ఉంటారన్నారు. తెలుగు చిత్రసీమలో అనేక రకాల పాత్రలు పోషించి అభిమానులను సంపాదించుకున్నారని అన్నారు. నాయకుడిగానే కాకుండా ప్రతి నాయకుడి గానూ నటించి మెప్పించారన్నారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తరవాత కేవలం అధికారం కోసమే కాకుండా ప్రజాసంక్షేమం కోసమే రాజకీయాలు అని చాటిచెప్పేలా చేశారన్నారు. ఆనాడు ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయన్నారు. కాస్త మార్పులు జరిగినా ఆ పథకాలను ఎవరూ తీసివేయలేకున్నారు. రూపాయికే కిలో బియ్యం, రైతులకు రూ.50కి విద్యుత్, మాండలిక వ్యవస్థ, మహిళలకు చదువు లాంటి పథకాలన్నీ ఎన్టీఆర్ గట్టిగా సంకల్పించి ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకాలు ప్రజల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు.

సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఎన్టీఆర్ బతికే ఉంటారు: నందమూరి బాలకృష్ణ సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారని ఆయన కుమారుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఘాట్ వద్ద కుటుంబసభ్యులతో కలిసి ఆయన నివాళులర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని తదితరులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మీడియాతో బాలకృష్ణ మాట్లాడారు. ఎన్టీఆర్ సినీ, రాజకీయ ప్రస్థానాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. "మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరం..అవి ఎన్టీఆర్లో ఉండేవి. సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఆయన బతికే ఉంటారు. సినిమాల్లో ఎవరూ చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారు. ప్రతిపాత్రలోనూ పరకాయ ప్రవేశంతో నటనలో ఎన్నో ప్రయోగాలు చేశారు. తెదేపాను స్థాపించి సంచలనం సృష్టించారు. కొంతమందికే పరిమితమైన రాజకీయ రంగాన్ని అందరికీ చేర్చారు. బడుగు, బలహీనవర్గాలకు చేయూత అందించారు. నేను తెలుగువాడినని ప్రతి ఒక్కరూ గర్వించేలా చేశారు. పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు ఆయన. అప్పట్లో ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలు.. ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయి. ప్రజల వద్దకు పాలనను చేరువ చేశారు. తెలుగు గంగ, గాలేరు నగరిలాంటి ప్రాజెక్టులు తీసుకొచ్చారు. ఆయన స్ఫూర్తిని టీడీపీ కొనసాగిస్తోందని బాలకృష్ణ అన్నారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ తెలుగువారి గుండెచప్పుడు, కళామతల్లి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన ఎన్నో సేవలు అందించారన్నారు. తెలుగు జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారని చెప్పారు..

భూమి ఉన్నంత వరకు ఎన్టీఆర్ బతికే ఉంటారు : సినీ నటుడు బాబు మోహన్ భూమి ఉన్నంత వరకు ఎన్టీఆర్ బతికే ఉంటారని సినీ నటుడు బాబు మోహన్ అన్నారు. ఎన్టీఆర్ తన దేవుడు అని, తనను ఎన్టీఆర్ తమ్ముడు అని సంభోదించేవాడని చెప్పారు. ఆయన పరమపదించారని చెప్పడానికి కూడా నోరు రాదన్నారు. . ఆయన మళ్లీ పుట్టి నటుడుగా ఓ వెలుగు వెలగాలని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ తిరిగి వస్తాడని తాను నమ్ముతానని, ఆయన శకపురుషుడని వ్యాఖ్యానించారు.

పేదవాడి ఆకలిని గుర్తించిన మహనీయుడు ఎన్టీఆర్ : మోత్కుపల్లి నర్సింహులు ఎన్టీఆర్ ఎన్ని ఏళ్లు అయినా ప్రజల గుండెల్లో జీవించే ఉంటారని మోత్కుపల్లి నర్సింహులు వ్యాఖ్యానించారు. పేదవాడి ఆకలిని గుర్తించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన గతంలో ప్రవేశపెట్టిన పథకాలే ఇప్పటికీ ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రులు మారినా పథకాలు మారడం లేదన్నారు. మరణించి వంద సంవత్సాలు అయినా ఆయన జీవించి ఉన్నట్టే అని చెప్పారు.



ఏపీకి మళ్లీ మంచి రోజులు వస్తాయ్ : లక్ష్మీపార్వతి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా లక్ష్మీ పార్వతి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎన్నేళ్లు గడిచినా మహనీయులు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతారని చెప్పడానికి ఎన్టీఆర్ సాక్ష్యం అన్నారు. ఊరికే మహానుభావులు కాలేదని వాళ్ళు చేసిన మంచి పనుల వల్లనే మహానుభావులు అయ్యారని అన్నారు. ఎన్టీఆర్ కు మరణంల లేదని చెప్పారు. నమ్ముకున్న ఆశయం కోసం, తనను నమ్ముకున్న స్త్రీ కోసం పదవిని కూడా వదిలేయడానికి సిద్ధపడ్డారని అన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు ఆయన తలవంచకుండా తన ఆశయాన్నికొనసాగిస్తానని చెప్పేవారన్నారు. అంతే కాకుండా సింహం ఎప్పుడూ పచ్చగడ్డితినదు..సింహం ఎప్పుడూ పోరాడి సాధించుకుంటుందని ఎన్టీఆర్ చెప్పేవారన్నారు. తాను కూడా వెన్నుపోటుదారులపై యుద్ధం చేసి పదవిని దక్కించుకుంటానని చెప్పేవారన్నారు. కానీ ఆయన శపతం నెరవేరకముందే కన్నుమూయాల్సి వచ్చిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాన్ని నెరవేర్చేవాళ్లు చాలా మంది వస్తున్నారని చెప్పారు. ఎన్టీఆర్ చివరికోరిక సగం తీరిందని, కొన్నిసార్లు కారు మబ్బులు వస్తాయని అన్నారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్ కు మంచిరోజులు రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎన్టీఆర్ కు భారతరత్నం ఇవ్వడంపై డ్రామా జరుగుతుందన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలే మా ఊపిరి

● రక్తదాన శిబిరంలో పాల్గొని 300 మందికి పైగా రక్తదానం
● పేదలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రి నారాయణ



నెల్లూరు: నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు...జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెడ్‌క్రాస్ బ్లడ్ డొనేషన్ క్యాంపును మంత్రి ప్రారంభించారు...సుమారు 300 మందికి పైగా కార్యకర్తలు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు...అనంతరం నర్తకి సెంటర్లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా వడ్డించారు. ఆ తర్వాత పేదలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు....మంత్రి నారాయణ మాట్లాడారు.. సినీ రంగంలో పౌరాణిక, జానపద పాత్రలకు ప్రాణం పోసి మకుటం లేని మహారాజుగా వెలుగొందడమే కాకుండా, రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ ఒక విప్లవం సృష్టించారని పేర్కొన్నారు..తెలుగు వారికి కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే సంకల్పంతో 2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాల వంటి పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు... ఆస్తిలో మహిళలకు 50 శాతం హక్కు కల్పించిన ఘనత ఆయనదేనని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలే నేటికీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు...ఎన్టీఆర్ స్ఫూర్తితోనే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు నాణ్యమైన ఇళ్లు, బియ్యం అందిస్తున్నారని, ఎన్టీఆర్ ఆశయాలను తాముతో కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు...ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మరియు పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి...మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మీ నాయుడు, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్,నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, డిప్యూటీ జెడ్ శివప్రసాద్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,పెళ్లకూరు శ్రీనివాసుల రెడ్డి, మామిడాల మధు,ధర్మవరపు సుబ్బారావు, దొర్నాల హరి బాబు, దర్శి హరికృష్ణ, పనబాక భూలక్ష్మి, బిటికే నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు రసూల్, తిరుమల నాయుడు రాష్ట్ర ముఖ్య నాయకులు, జిల్లా ముఖ్య నాయకులు రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం ఎన్టీఆర్

● ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారు ● ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కేంద్ర కార్యాలయంలో ఘన నివాళులు ● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం, మహానాయకుడు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన "తెలుగు తేజోమూర్తికి నివాళులు" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఎన్టీఆర్కు తమ సేవా నివాళులు అర్పించారు. రక్తదానం చేసిన ప్రతి కార్యకర్తను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించి, వారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడు అని అన్నారు. తెలుగువారికి ఆత్మవిశ్వాసం, రాజకీయ చైతన్యం ఇచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. "తెలుగుదేశం పార్టీలో ఉన్నామంటే ఒక ధైర్యం, ఒక నమ్మకరా ఆ నమ్మకానికి పునాది వేసింది ఎన్టీఆర్ గారే" అని స్పష్టం చేశారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దశదిశలా వ్యాప్తి చేయాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి, సంక్షేమం, అభివృద్ధి అంటే ఏమిటో దేశానికి చూపించిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఢిల్లీ పెద్దలను వణికించిన ధైర్యశాలి ఎన్టీఆర్ అని కొనియాడారు. రెండు రూపాయల కిలో బియ్యం పథకం ద్వారా పేదవాడి కడుపు నింపిన నాయకుడు ఎన్టీఆర్ అని, కూడు--గుడ్డ--నీడను పేదలకు హక్కుగా అందించిన మహానుభావుడని అన్నారు. స్త్రీలకు ఆస్తి హక్కు కల్పించి సామాజిక విప్లవానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని, బడుగు బలహీన వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించి రాజకీయ చైతన్యం తెచ్చిన గొప్ప నేతగా ఎన్టీఆర్ను గుర్తు చేశారు. రాజకీయ, సామాజిక, సంక్షేమ రంగాల్లో ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు పేదల జీవితాలను మార్చాయని తెలిపారు. గురుకుల పాఠశాలల స్థాపనతో విద్యలో సమానత్వానికి దారి చూపిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. పేదవాడికి రాజకీయ భిక్ష కాదు -- రాజకీయ హక్కు కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ తర్వాత రాష్ట్ర పాలక పగ్గాలు చేపట్టిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తనదైన మార్క్ పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని పల్లా శ్రీనివాసరావు గారు తెలిపారు. ఐటి రంగంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశు దేశానికే మార్గదర్శకంగా నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని అన్నారు. నేడు నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేస్తూ, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. పేదవాడికి కేవలం సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా, ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసి మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను భుజాలపై వేసుకుని చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు. అలాగే, ఎన్టీఆర్--చంద్రబాబు రాజకీయ వారసత్వ బాటలో ముందుకు సాగుతున్న లోకేష్ యువతరానికి స్పష్టమైన విజన్తో నాయకత్వం అందిస్తున్నారని అన్నారు. ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్ల స్థాపన ద్వారా రాష్ట్రాన్ని భవిష్యత్ దిశగా తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఇతర పార్టీల్లో నాయకత్వంపై సందేహాలు ఉన్నా, తెలుగుదేశం పార్టీలో ఆ ప్రశ్నకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని, పసుపు సైనికులు గత ఐదేళ్లుగా ఎన్నో అవమానాలు, కష్టాలు భరించినా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో వారి త్యాగాలు అమూల్యమని పల్లా శ్రీనివాసరావు గారు అన్నారు. ఏ కార్యకర్తకు "మాకు అండ లేదు" అనే భావన రాకూడదని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ ఆశయాలను ఆచరణలో కొనసాగిస్తూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి శిఖరాలకు తీసుకెళ్లడమే తెలుగుదేశం పార్టీ కర్తవ్యమని పల్లా శ్రీనివాసరావు గారు స్పష్టం చేశారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఎన్టీఆర్

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు, ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో : ఏలూరు జిల్లాలోని నూజివీడు పట్టణంలో ఆదివారం హనుమాన్ జంక్షను రోడ్డులోగల పోతిరెడ్డిపల్లి రోడ్డు టర్నింగు వద్ద ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, న్యూ ఎంప్లాయిస్ కాలనీలోని విగ్రహానికి ఆదివారం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిర్వహించిన బ్లడ్ క్యాంపులో పాల్గొని రక్తదాతలను అభినందించి, పండ్లను అందించారు. నూజివీడు పట్టణం గవర్నమెంటు ఏరియా హాస్పిటల్లో పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. లైన్ తండా గ్రామంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ యన్టీఆర్ మనకు దూరమై 30 ఏళ్ళు అయ్యిందని అయినా కూడా ఎవ్వరూ మర్చిపోలేని మహామనిషి అన్నారు. ఆయన అసాధారణ జీవితం దూరదృష్టితో కూడిన ఆయన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్ పై తిరుగులేని చెరగనిముద్ర వేశారన్నారు. అన్ని వర్గాలు ప్రజలకు ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని, ఈ రోజు అందరూ యన్టీఆర్‌ను స్మరించు కుంటారన్నారు. భారతదేశ రాజకీయాలలో చెరగని శాశ్వత ముద్రవేశారని, తమిళనాడులో యంజిఆర్, ఆంధ్రప్రదేశ్ లో యన్టీఆర్ రాజకీయాలలో కొత్త బాటలు వేసి బడుగు, బలహీన వర్గాలు సంక్షేమానికి, అభివృద్ధికి తనదైన ముద్ర వేశారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలు ఇబ్బందులు తొలగించేందుకు కరణాలు వ్యవస్థను రద్దుచేసి విఆర్వో వ్యవస్థ తీసుకువచ్చారని అన్నారు. మండలాలు, మండల ప్రజా పరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తులు ద్వారా సంక్షేమం, అభివృద్ధి ప్రజల చెంతకు తీసుకువచ్చి, ప్రజలు మెచ్చుకునే స్థాయిలో సేవలు అందించారన్నారు. మహా నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలని దేశానికి, రాష్ట్రానికి, పుట్టిన గ్రామానికి సేవలు అందించుటకు మంచి స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. సామాన్యుడి స్వరం రాజకీయాల్లో వినిపించాలనే సంకల్పంతో 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ కేవలం తొమ్మిది నెలల్లోనే ప్రజల ఆశీస్సులతో అధికారాన్ని చేపట్టి భారత రాజకీయ చరిత్రలో అరుదైన ఘనతను సాధించారని తెలిపారు. కిలో రూ 2 బియ్యం, నిరుపేదలకు ఇంటి నిర్మాణాలు, అతి చౌకగా జనతా వస్త్రాలు, పింఛన్లు, పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో నిరుపేద వర్గాలు ప్రజలకు మంచి లబ్ధిని చేకూర్చారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళలు అభివృద్ధి చెందాలని మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయాలు, విద్య, ఉపాధి, ఉద్యోగ, స్థానిక సంస్థలు, చట్టసభలల్లో సముచిత స్థానాలు కల్పించారని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించి మహిళలు విద్యకు పెద్దపీట వేశారని అన్నారు. మహిళలకు ఆస్తిలో 50 శాతం వాటా ఇవ్వాలని చట్టం చేసి పగడ్బందీగా అమలు చేశారని అన్నారు. ఎన్టీఆర్ రైతు కుటుంబంలో జన్మించి అంచెల అంచెలుగా ఎదిగిన వ్యక్తి అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలుగు ప్రజలు హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచి పోయారని తెలిపారు. ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు. మహా నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలని దేశానికి, రాష్ట్రానికి, పుట్టిన గ్రామానికి సేవలు అందించుటకు మంచి స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. సామాన్యుడి స్వరం రాజకీయాల్లో వినిపించాలనే సంకల్పంతో 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ కేవలం తొమ్మిది నెలల్లోనే ప్రజల ఆశీస్సులతో అధికారాన్ని చేపట్టి భారత రాజకీయ చరిత్రలో అరుదైన ఘనతను సాధించారని తెలిపారు. తెలుగు ప్రజలు ఆత్మగౌరవం, స్వాభిమానం, స్వయంకృషి అనే మూల సూత్రాలతో రాజకీయాల్లోకి వచ్చి వ్యవస్థలో మార్పుకు నాంది పలికారని అన్నారు. ఆయన అసాధారణ జీవితం దూరదృష్టితో కూడిన ఆయన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్ పై తిరుగులేని చెరగనిముద్ర వేశారన్నారు. అన్ని వర్గాలు ప్రజలకు ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని, ఈ రోజు అందరూ యన్టీఆర్‌ను స్మరించు కుంటారన్నారు. అధికార వికేంద్రీకరణ, గ్రామీణాభివృద్ధి, మహిళా సంక్షేమం, పేదలు సంక్షేమమే లక్ష్యంగా అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేశారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజలు విశ్వాసాన్ని కోల్పోకుండా ప్రజలు మధ్యేనిలిచి ప్రజాస్వామ్య విలువలు పరిరక్షణ కోసం పోరాడిన ధీరనాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం నేటి తరానికి, రాబోయే తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, యన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, గిరిజన నాయకులు, తండా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖలోనూ అవేర్ సేవలు

● హిస్టారికల్ డేటా ఆధారంగా వ్యాధుల తీవ్రత ప్రాంతాల గుర్తింపు ● ఆర్టీజిఎస్‌తో అనుసంధానం
● త్వరగా ముందస్తు చర్యలు తీసుకునేందుకు అవకాశం● సీఎం ఆదేశాలతో ప్రత్యేక చర్యలు ● వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో సీజినల్ డిసీజెస్ను రియల్ టైమ్లో పర్యవేక్షించి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవడానికి రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) లోని అవేర్ విభాగం సేవలను వినియోగించుకోనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల ప్రకారం రాష్ట్రంలో వ్యాధులు ప్రబలకుండా సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకునే దిశగా వైద్య, ఆరోగ్యశాఖ అడుగులు వేస్తోందని చెప్పారు. ఇందుకోసం ఆర్టీజీఎస్లోని అవేర్ (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైజరీ ఫర్ రిసిలియెంట్ ఎకోసిస్టమ్) ద్వారా రాష్ట్రంలో వ్యాధుల తీవ్రత, వ్యాప్తికి ఉన్నఅవకాశాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వాటిని సత్వరం నివారించే దిశగా త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు.

**ఐదారు సంవత్సరాల డేటా ఆధారంగా :** గత ఐదారు సంవత్సరాల్లో (హిస్టారికల్ డేటా) గ్రామాలు, సచివాయాలయాల వారీగా అంటువ్యాధులు (డెంగీ, మలేరియా,టైఫాయిడ్, ఇతర) కేసెస్ డేటా ఆధారంగా విశ్లేషిస్తారు. అలాగే వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యాప్తి చెందే సీజనల్ డిసీజెస్ కు సంబంధించి ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలకు ఆర్టీజీఎస్లోని సాంకేతిక సదుపాయాలను వినియోగించుకోనున్నారు. ఆర్టీజీఎస్ సేవలను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్, డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులకు అవగాహన కలిపించారు.

**లిముందస్తు అంచనా :** ఆర్టీజీఎస్ లోని అవేర్ విభాగం ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను పసిగట్టి ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేస్తుంటుందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఇప్పుడు మారుతున్న వాతావరణాన్ని బట్టి ఆయా ప్రాంతాల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలగలవో డేటా విశ్లేషణతో అవేర్ విభాగం ద్వారా ముందస్తుగానే పసిగట్టి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందన్నారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్, ఇతర కేసులను సచివాలయాలు వారిగా గుర్తిస్తామని చెప్పారు. ఇందుకు ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు (జియో ఇన్ఫర్మేషన్ సిస్టమ్) కూడా పరిగణలోనికి తీసుకుంటామని తెలిపారు. గత ఐదారు సంవత్సరాల్లో నమోదైన కేసులు వివరాలను కూడా అనుసంధానం చేస్తామని తెలిపారు తద్వారా ప్రాంతాల్లోని పరిస్థితులపై పూర్తి అవగాహన వస్తుందని పేర్కొన్నారు.




టీకాల గురించి.. మాతాశిశు ఆరోగ్యం, సీజేరియన్లు, టీకాలు వేయించుకునే శిశువులు తదితర వివరాలను గ్రామ, సచివాలయాల వారీగా వివరాలు సిద్ధం చేస్తున్నారు. సైక్లోన్ సమయంలో సదరు ప్రాంతాల్లోని హైరిస్క్ గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవేర్ బాగా ఉపయోగపడుతుందని మంత్రి శ్రీ సత్యకుమార్ వివరించారు. ఇతర శాఖలతో అనుసంధానం ఆర్టీజీఎస్ ఆధ్వర్యంలో నడిచే అవేర్ ప్లాటుఫాం వేదికగా వ్యవసాయ, మత్స్య శాఖలు, పర్యావరణం కాలుష్యం, వాటర్ అండ్ రిజర్వాయర్ మేనేజుమెంటు, శాటిలైటు డేటా బేస్డ్ మానిటరింగ్, ఇతర శాఖలతో అనుసంధానం చేశారు.

# తెలుగు జాతి కోసం పుట్టిన వ్యక్తి ఎన్టీఆర్

● సమాజంలో విప్లవాత్మక మార్పులకు ఎన్టీఆర్ నాంది ● గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తూ అభివృద్ధివైపు అడుగులు
● కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టీడీపీ ● ఉమ్మివేస్తే కొట్టుకుపోయే పార్టీ వైసీపీ



పోతినవారిపాలెం ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ లో మంత్రి గొట్టిపాటి ఎమ్మెల్యే ఏలూరి

అమరావతిః తెలుగు జాతి కోసం పుట్టి, తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ చూపిన అభివృద్ధి, సంక్షేమ బాటలు నేటికీ కొనసాగుతున్నాయని, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలను ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కొనసాగించాల్సిన పరిస్థితి రావడం ఆయన పాలనా దృష్టికి నిదర్శనమని అన్నారు. ఆదివారం కారంచేడు మండలం పోతినవారిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మలు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎదురేగి ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్త ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం నూతన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, పోతినవారిపాలెం గ్రామంలో నూతన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఘనంగా స్వాగతించిన గ్రామస్తులకు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. 40 ఏళ్లుగా చెక్కుచెదరకుండా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. దేశంలో కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక రాజకీయ పార్టీ టీడీపీయేనని స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఒంగోలులో మహానాడు సభను ఐదు లక్షల మందితో నిర్వహించి ఘనవిజయం సాధించిన ఘట్టాన్ని గుర్తు చేశారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం కార్యకర్తల అంకితభావానికి నిదర్శనమన్నారు. ఉమ్మివేస్తే కొట్టుకుపోయే పార్టీగా వైసీపీని విమర్శిస్తూ, 11 స్థానాలకు పరిమితమైన ఆ పార్టీకి ఇంకా బుద్ధి రాలేదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కోసం పర్చూరు నియోజకవర్గానికి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా నిలిచిన పోతినవారిపాలెం గ్రామానికి రావడం ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు కోసం గ్రామం మొత్తం సమిష్టిగా కృషి చేయడం అభినందనీయమని పేర్కొంటూ గ్రామ పెద్దలు, యువకులను పేరుపేరునా అభినందించారు. నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ మన కుటుంబాల్లో భాగమైందని, ఎన్టీఆర్పై ప్రజల్లో ఉన్న చెక్కుచెదరని అభిమానమే ఆయన చేసిన సేవలకు నిదర్శనమన్నారు. పేదవాడికి గూడు, రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సగభాగం హక్కు వంటి విప్లవాత్మక సంస్కరణలను ఎన్టీఆర్ అమలు చేశారని గుర్తు చేశారు. 2019--24 మధ్య జరిగిన అరాచక పాలనకు భిన్నంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణయుగం దిశగా అడుగులు వేస్తోందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్యుత్ శాఖను సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రక్షాళన చేస్తూ, ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మన కుటుంబాలకు చెందిన ఆస్తిలాంటిదని, భవిష్యత్ తరాలకు కూడా ఈ పార్టీని వారసత్వంగా అందించాల్సిన బాధ్యత మనందరిదని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఉత్సాహంగా జరుగుతున్న ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అన్న ఎన్టీఆర్ సిద్ధాంతాలను గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్--2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధి రెండింట్లో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ఎన్టీఆర్ కోహినూర్ వజ్రంలాంటి మహానాయకుడని పేర్కొంటూ, 2029లోనూ తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాళులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం పర్చూరు నియోజకవర్గంలో ఎన్టీఆర్కు ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ మన కుటుంబాలకు చెందిన ఆస్తిలాంటిదని, భవిష్యత్ తరాలకు కూడా ఈ పార్టీని వారసత్వంగా అందించాల్సిన బాధ్యత మనందరిదని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఉత్సాహంగా జరుగుతున్న ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అన్న ఎన్టీఆర్ సిద్ధాంతాలను గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్--2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధి రెండింట్లో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎదురేగి ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్త ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం నూతన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. క్యాంపు కార్యాలయంలోని వ్యాయామశాలను పరిశీలించిన ఎమ్మెల్యే, అనంతరం 10టీవీ, హెచ్.ఎం టీవీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. 40 ఏళ్లుగా చెక్కుచెదరకుండా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. దేశంలో కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక రాజకీయ పార్టీ టీడీపీయేనని స్పష్టం చేశారు. ఈ మీడియా సంస్థలు ప్రజాక్షేత్రంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం మార్టూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ను పరిశీలించారు. మార్టూరు టౌన్, ఇంకొల్లు పట్టణాల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాల్లో పార్టీ కార్యకర్తల సమక్షంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మధ్యాహ్నం దగ్గుబాడు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4 సోమవారం 19 జనవరి 2026
suryaeditpage@gmail.com

## ఒక్క ఘడియ

ఒక్క ఘడియ కనబడు చాలు
ఆ కన్నుల మెరుపుని ఒడిసి పట్టి
వెన్నెల మిడిసిపాటు ని నిలదీస్తాను
వన్నె తరగని వెలుగుని చూపిస్తాను
చిరు నగవును అనుగ్రహించు
ఆ మధురిమ ను సంగ్రహించి
పూల మకరందాలకు పాఠం చెప్తాను
తియ్యందనాలకు అర్థం చెప్తాను
భుజం తట్టి పలకరించు
యుగాల దాకా ఆ స్పర్శ ను మోస్తూ
నిశీధి వీధుల్ని అధిగమిస్తాను
విషాదమెరుగక విహరిస్తాను

కరుణించి కాసేపు ఊసులాడితే,
నిలువెల్లా ఆ తలపులు నింపుకుని
వెయ్యేళ్ళ ఉత్సవమౌతాను
ప్రియా,వేవేల కాంతులు వెదజల్లి పోతాను

– డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931.

## పాట రూపం మార్చుకుంది

పాట రూపం మార్చుకుంది
ప్రజల పక్షాన ఉండాల్సిన పాట
పాలకుల పక్షన చేరింది
పేదవాడి జోలి అయిన పాట
పెద్దోడి జోలపాట అయింది!
గరీబోడి బతుకు పాట
ముస్తాబై గడీలలో తిరుగుతుంది!
అన్నార్తుల ఆర్తనాదమైన పాట
అధికార దాహానికి బానిస అయింది!
ఖన ఖన మంటూ
నిప్పు కణమై మండే పాట
కాసుల గల గలకు
విలువల వలువలు వొదిలేసింది!

విప్లవ శంఖమై రణధ్వని
వినిపించాల్సిన పాట
గతం మరిచి విగతమై
ఆశల పెట్టెలో సమాధి అయింది!
స్వేచ్ఛా విహంగమై ఎగిరే పాట
పంజరం లోని చిలుకయింది
కడుపులో కత్తులు ఉన్న వాడి
కౌగిలింతల మత్తులో ఉంది!
పాట పార్టీలు మారుతూ
వేదిక వేదికకు వేరు వేరు
రూపాలు దాల్చుతుంది
అధికారానికి అర్రులు చాచుతుంది!
ప్రజల గుండెచప్పుడుగా
ఉండాల్సిన పాట
చప్పట్ల కొడుతూ పాలకులకు
భజన చేస్తుంది!
పాట రూపం మార్చుకుంది!
ప్రజలు కోపం అపుకుంటున్నారు!!

జగ్గయ్య.జి – 9849525802

## నూతన వత్సరం

అనంతమైన కాల పుస్తకంలో..
ప్రతి పేజీ నూతన ఆహ్వానమే
క్యాలెండర్‌లో ప్రతి రోజు ప్రత్యేకమే
అనుక్షణం ఏక దిశలో కాల గమనమే !
ప్రతి నిమిషం నదీ ప్రవాహ గమనమే..
జారిన బిందువులా తిరిగిరావెపుడూ..
2025 నిన్నటి చరిత్రలో కలిసి పోతూ..
నూతన ఏడాది 2026 వర్ధన్నా పలుకు !
ప్రతి క్షణము, నిమిషం, గంట నూతనమే..
కొత్త సంవత్సర వేళ అపరిమిత వేడుకలే..
ఆర్భాటం లేని ఆనంద ఆహ్వాన వేడుకలే..

నూతన ఏడాది లక్ష్యాల లెక్కలు కనబడు !
వేలం వెర్రి పాశ్చాత్య విపరీత పోకడలు..
పబ్బులు, గబ్బులు, రిసార్టులు, పార్టీలు..
బాణాసంచా గోలలు, రోడ్లెంట తిరనాళ్లు..
భారతీయ సంప్రదాయాలకే ఆదరణ కరువు !
2025 నిన్నటిలో లోసుగుల్ని తప్ప తీసి..
2026 రేపటి సమతల్లో తొంగి చూసి..
క్షణ క్షణం దాల్చు దాటుతూ సాగితేనే..
వాంఛనీయ ఉన్నత తీరాలను చేరేది !

మధుపాలీ
9949700037

## తెలుగు సాహితీవనం ఆధ్వర్యంలో
## చుండూరు శేషారత్నం కవితా పురస్కారం - 2026



మాతృమూర్తి జ్ఞాపకార్థం అరుణానాయుడు తోట గారు నగదు పురస్కారం అందజేయాలని సంకల్పించారు. కవులు 2023, 2024, 2025 సంవత్సరాల్లో వారు ప్రచురించిన కవితా సంపుటాలు రెండు కాపీలను క్రింది చిరునామాకు 15.02.2026 లోగా పంపించవలసినదిగా కోరుతున్నాము. విజేతకు జూలైలో హైదరాబాద్ నందు జరిగే తెలుగు సాహితీవనం వార్షికోత్సవంలో రూ 5,000 నగదుతో పురస్కార ప్రదానం ఉంటుంది. విజేతలు తప్పనిసరిగా సభకు వచ్చి పురస్కారం అందుకోవాలి. ఈ పురస్కారం నిమిత్తం పరిశీలనకు పంపిన పుస్తకాలను తిప్పి పంపడం వీలుకాదు.
చిరునామా : అరుణానాయుడు తోట, ఎన్ సి ఎల్ ఎల్ బి గోదావరి, సి బ్లాక్ ఎ-502, పైప్ లైన్ రోడ్, జీడిమెట్ల, హైదరాబాద్ – 67 మొబైల్: 6301930055
నిర్వహణ: శాంతికృష్ణ ఉ టీం తెలుగు సాహితీ వనం

# ప్రద్యుమ్న కుమార, సత్రాజిత్తు, శ్యమంతకమణి వృత్తాంతం

## శ్రీ మహాభాగవత కథ-69





వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం॥ చదివెదిని భాగవతమిది,
చదివించను కృష్ణ, దమ్మతురుని పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నముగ 'జ్వాలా' మతినై

విష్ణుమూర్తి అంశతో జన్మించిన మన్మథుడు పరమశివుడి కంటి మంటలకు ఆహుతై, శరీరాన్ని కోల్పోయి, ఆయన్నే మళ్లీ ప్రార్థించి, ఆయన కృపాకటాక్షంతో రుక్మిణీ శ్రీకృష్ణులకు కుమారుడిగా జన్మించాడు. ప్రద్యుమ్నుడు అనే పేరుతో అతిలోక సుందరుడిగా ఎదిగాడు. అతడు బాలుడిగా పురిటి గదిలో వున్నప్పుడే, శంబరుడనే రాక్షసుడు శిశువుని అపహరించి సముద్రంలో పారవేయగా ఆ శిశువును ఒక పెద్ద చేప మింగింది. ఆ చేపను జాలరులు పట్టుకున్నారు. దాన్ని తెచ్చి రాక్షసరాజైన శంబరాసురుడికి కానుకగా ఇచ్చారు. చేపను వండమని వంటశాలకు పంపాడు రాజు. వంటవాళ్లు దాన్ని కోసినప్పుడు దానిలో ఆ శిశువు (ప్రద్యుమ్నుడు) కనపడింది. వారా విషయాన్ని రతీదేవి (మన్మథుడి భార్య) కి చెప్పారు. ఆమెకేమీ అర్థం కాలేదు. అదే సమయంలో నారదుడు వచ్చి అసలు విషయం ఆమెకు చెప్పాడు. మాయావతి అనే పేరుతో రతీదేవి, ఆ శిశువును (తన భర్తను) పెంచి పెద్ద చేయడానికి శంబరాసురుడి అనుమతి తీసుకుంది.
రతీదేవి పెంచుతున్న ప్రద్యుమ్నుడు శీఘ్రకాలంలోనే పెరిగి పెద్దవాడయ్యాడు. మన్మథుడి లాగా, వర్ణనాతీతమైన సౌందర్యంతో ప్రద్యుమ్నుడు ప్రకాశించాడు. మాయావతి పేరుతో మెలగుతున్న రతీదేవి ప్రద్యుమ్నుడిని మోహించి, తన కోరికను చూపులతో ప్రకటించింది. ఆమెను మోహ దృష్టి నుండి మరల్చడానికి ప్రద్యుమ్నుడు ప్రయత్నించాడు. తాను ఆమెకు కొడుకునని, తనను మోహించడం ధర్మం కాదని అన్నాడు. రతీదేవి జరిగిన విషయమంతా చెప్పింది. పూర్వం కామదేవరం భార్యాభర్తలమని అప్పటి వరకు జరిగినదంతా వివరించింది. మాయావినైన శంబరాసురుడిని వధించమంటుంది. శత్రువుల మాయలు నశింపజేసే 'మహామాయ విద్య'ను ఉపదేశించింది ప్రద్యుమ్నుడికి. ఆయన వెంటనే శంబరాసురుడి మీదికి యుద్ధానికి పోయాడు. యుద్ధంలో ప్రద్యుమ్నుడు శంబరాసురుడిని సంహరించాడు.
శంబరాసురుడిని చంపిన తన భర్త ప్రద్యుమ్నుడితో రతీదేవి ఆకాశమార్గంలో ద్వారకానగరం పైభాగం వద్దకు వచ్చింది. అక్కడి నుండి అంతఃపురానికి వచ్చారు. అక్కడున్న అంతఃపుర కాంతలు అందగాడైన ప్రద్యుమ్నుడిని చూసి అతడు శ్రీకృష్ణుడే అనుకున్నారు. చివరకు అతడు కృష్ణుడి లాగానే వున్నాడు కాని కృష్ణుడు కాదని నిర్ణయించారు. ఈ విషయం రుక్మిణీదేవికి తెలిసింది. ఆమె కూడా ప్రద్యుమ్నుడిని చూడడానికి వెళ్లింది. చూసి, ఒక్క నిమిషం పుత్ర వాత్సల్యంతో తొట్రుపడి, తన మనోభావాన్ని చెలికత్తెకు చెప్పింది. తనకు ఎక్కడలేని సంతోషం కలుగుతున్నదని అన్నది. పాలిండ్ల నుండి పాలు ప్రవిస్తున్నాయని చెప్పింది. అతడు తన కుమారుడేమో అని తర్కించడం మొదలుపెట్టింది. ఏం చేయాల్నో తోచలేదు.
శ్రీకృష్ణుడికి సమస్తం తెలిసినా ఏమీ అనలేదు ఊరుకున్నాడు. తల్లిదండ్రులైన దేవకీవసుదేవులను వెంటబెట్టుకుని ప్రద్యుమ్నుడున్న ప్రదేశానికి వచ్చాడు. ఆ సమయంలో నారదుడు అక్కడికి వచ్చి, శంబరుడు శిశువును ఎత్తుకు పోయిన దగ్గర నుండి సమస్త విషయాలు తెలియచేశాడు అందరికీ. రుక్మిణీదేవి కుమారుడిని కౌగిలించుకుని పరమానందం పొందింది. ఆనందాశ్రువులు రాల్చింది.
ఇదిలా వుండగా, సత్రాజిత్తు అనే వాడు సూర్యభగవానుడి వరప్రసాదం వల్ల శ్యమంతకమణిని పొందాడు. దాన్ని మెడలో ధరించి, ప్రకాశిస్తూ, ద్వారకానగరానికి వచ్చిన అతడిని చూసి ద్వారకావాసులంతా సూర్యుడని భ్రమించి, ఆ అభిప్రాయాన్ని కృష్ణుడికి చెప్పారు. అతడు సూర్యుడు కాదని,మణి ధరించి వున్న సత్రాజిత్తని, చెప్పాడు వారికి కృష్ణుడు. అనర్ఘమైన శ్యమంతకమణి ప్రతి దినం ఎనిమిది బారువుల బంగారం ఇస్తుంది. ఆ మణిని యాదవ ప్రభువుకు ఇమ్మని అడిగాడు కృష్ణుడు. సత్రాజిత్తు దానికి అంగీకరించలేదు.
ఒకనాడు సత్రాజిత్తు తమ్ముడైన ప్రసేనుడు మణిని ధరించి వేటకు పోయాడు. అతడిని అడవిలో ఒక సింహం చంపి, మణిని తీసుకుని వెళుతుండగా, భల్లూక రాజైన జాంబవంతుడు సింహాన్ని వధించి మణిని తీసుకునిపోయి ఆయన వుంటున్న కొండ గుహలో తన కూతురు ఆడుకోవడానికి ఇచ్చాడు.
ప్రసేనుడు తిరిగి రాకపోవడంతో కృష్ణుడే మణిని అపహరించాడని నింద మోపాడు సత్రాజిత్తు.తన మీద వచ్చిన నిందను తుడిచేసుకోవడానికి శ్రీకృష్ణుడు ప్రసేనుడిని వెతుక్కుంటూ పోయాడు. అడవిలో ప్రసేనుడి శవాన్ని, అతడిని చంపిన సింహాన్ని చూసి, ఆ తరువాత గుహలోకి పోయిన ఎలుగుబంటి నివాసాన్ని చూశాడు. గుహలోకి ఒక్కడే ప్రవేశించాడు. అందులో ఒక బాలిక ఆట వస్తువుగా వేలాడుతున్న శ్యమంతకమణిని చూసి, దాన్ని తీసుకుపోవడానికి ప్రయత్నించాడు. కృష్ణుడిని చూసిన ఆ బాలిక అరిచింది. అది విని జాంబవంతుడు అక్కడికి వచ్చి కృష్ణుడిని చూశాడు.
కృష్ణుడు త్రేతాయుగంలో తన ప్రభువైన శ్రీరామచంద్రమూర్తేనని గ్రహించలేక యుద్ధానికి తలపడ్డాడు. ఘోరాతిఘోరంగా ఇరువురు 28 రోజులపాటు యుద్ధం చేశారు. శరీరం అంతా పిండి పిండై పోయి, పూర్తిగా అలసిపోయిన జాంబవంతుడు, కృష్ణుడే శ్రీరాముడు అన్న నిర్ణయానికి వచ్చాడు. వెంటనే స్తోత్రం చేయసాగాడు. ఆయన్ను గుర్తించలేక అపరాధం చేశానని క్షమించమని వేడుకున్నాడు. ప్రసన్నుడైన కృష్ణుడు జాంబవంతుడి శరీరాన్ని తుడిచి, గాయాలను మాన్పి, తనపై వచ్చిన నిందను గురించి చెప్పాడు. శ్యమంతకమణిని, దానితో పాటు తన కుమార్తె జాంబవతిని కృష్ణుడికి కానుకగా ఇచ్చాడు జాంబవంతుడు. శ్యమంతకమణిని, కన్యామణిని తీసుకుని శ్రీకృష్ణుడు ద్వారకా నగరానికి చేరుకున్నాడు.
కృష్ణుడు జాంబవతీ దేవిని పత్నిగా స్వీకరించాడు. తరువాత సత్రాజిత్తును రాజసభకు పిలిపించి జరిగిన వృత్తాంతాన్ని చెప్పి మణిని ఇచ్చాడు. సత్రాజిత్తు తాన్నన్న మాటలకు పశ్చాత్తాప పడ్డాడు. తాను చేసిన తప్పును గురించి పదేపదే విధాలుగా ఆలోచించిన సత్రాజిత్తు దానికి పరిహారంగా, శ్యమంతకమణితో పాటు తన కూతురు సత్యభామను శ్రీకృష్ణుడికి సమర్పించాడు. సత్యభామను శ్రీకృష్ణుడు వివాహమాడాడు. కృష్ణుడు మణిని తిరిగి సత్రాజిత్తుకు ఇచ్చివేశాడు.
ఇది జరుగుతున్న సమయంలోనే పాండవులు తల్లితో సహా లక్క ఇంట్లో దగ్ధమైపోయారన్న వార్త కృష్ణుడికి తెలిసింది. శ్రీకృష్ణుడు బలరాముడితో కలిసి హస్తినాపురానికి వెళ్లాడు. ఆయన లేని సమయంలో అక్రూరుడు, కృతవర్మ మొదలైన కొందరు యాదవ ప్రముఖుల శతధన్వుడి దగ్గరికి వెళ్లి, సత్రాజిత్తు దగ్గర వున్న మణిని సంగ్రహించమని ప్రేరేపించారు. అతడు ఒకనాడు సత్రాజిత్తును క్రూరంగా చంపి, శ్యమంతకమణిని తీసుకుని పారిపోయాడు. తండ్రిని చంపిన విషయాన్ని కృష్ణుడికి చెప్పడానికి సత్యభామ హస్తినకు వెళ్లింది. సవిస్తరంగా విన్న కృష్ణుడు, ద్వారకకు పోయి శతధన్వుడిని చంపుతానన్నాడు. శతధన్వుడు భయపడి కృతవర్మ, అక్రూరుల సహాయం కోరాడు. వారు తమ నిస్సహాయతను వ్యక్తపరిచారు. మణిని అక్రూరుడి దగ్గర దాచిపెట్టి, పారిపోయాడు శతధన్వుడు. పారిపోతున్న వాడిని తన సుదర్శన చక్రంతో సంహరించాడు కృష్ణుడు. వాడి దగ్గర కృష్ణుడికి మణి కనిపించలేదు. వెతకమని చెప్పి బలరాముడు, విదేహదేశానికి చూడడానికి మిథిలానగరం పోయాడు.
కొన్ని సంవత్సరాలపాటు అక్కడే వుండిపోయాడు బలరాముడు. అప్పుడే దుర్యోధనుడు అతడి శిష్యరికంలో గదా విద్యను నేర్చుకున్నాడు.
ద్వారకకు చేరుకున్న కృష్ణుడు సత్యభామకు అన్ని విషయాలు చెప్పాడు. సత్రాజిత్తుకు పరలోక క్రియలు చేయించాడు. ఈ లోగా అక్రూరుడు, కృతవర్మ కృష్ణుడికి భయపడి పారిపోయారు. అక్రూరుడు లేని ద్వారకలో వర్షాలు పడకపోవడంతో ఆయన్ను క్షేమంగా పిలిపించమని కృష్ణుడిని కోరారు వృద్ధజనులు. కృష్ణుడు దూతలను పంపించి అక్రూరుడిని పిలిపించాడు. అక్రూరుడు తన దగ్గర దాచి వుంచిన శ్యమంతకమణిని కృష్ణుడి చేతిలో పెట్టాడు. కృష్ణుడు దాన్ని బంధువులందరికీ చూపించాడు. తిరిగి దాన్ని అక్రూరుడికి ఇచ్చివేశాడు.
(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)

## పుస్తకాల తోటలో (74) డా: అమ్మిన @ 77298 83223



ఇటీవల వెలువడిన ఆధునిక బాల సాహిత్య కథా సంపుటాలలో విభిన్నంగా ఉన్న అత్యాధునిక కథా సంపుటి నెల్లూరుకు చెందిన డి.వి.వెంకట రామకృష్ణ గా సుపరిచితులైన "అలుపూరు వెంకట రామకృష్ణ" ప్రాసిన పిల్లల బొమ్మల కథా సంపుటి "బహుమతుల ఊరి" దీనిలోని కథలు నేటితరం పిల్లలను అమితంగా ఆకర్షించి ఆసాంతం చదివిస్తాయి, ఈ కథలు కొన్ని కాల్పనికమైనవి, మరికొన్ని నేటి వైజ్ఞానిక కాలానికి అనుగుణంగా ప్రాసినవి.
ఇక కాల్పనిక కథలుప్రాస్తూ వైజ్ఞానిక సామాజికదృష్టి కోణంతో ప్రాయటం ఒక అధునాతన లోకంలో విహరింపజేస్తూ... విజ్ఞాన అనుభూతిని అందిస్తాయి, జీవకారుణ్యం గురించి పిల్లలకు పసితనం నుంచి నేర్పడం వల్ల కలిగే లాభాలేంటి, దాని ఆవసరం గురించి చక్కగా వివరిస్తూ సాగిన మంచి కథ "బహుమతుల ఊరి" మొదలు మరో దశాబ్ద కాలం తర్వాత మన సమాజం ఎలా ఉండబోతుందో ముందుగానే ఊహిస్తూ... ఆ నూతన తరం కోసం నేటి తరం పిల్లలను సంసిద్ధం చేస్తూ సాగిన మరో మంచికథ "కృత్రిమ మేధ"వరకు ఇతివృత్తాలు 15 కథల హారం ఇది, ఈ పుస్తకంకు అందించిన బొమ్మలు సైతం కథావస్తువుల వలే విభిన్నంగా ఉండటం మరో విశేషం!!
దుర్గాబాయి దేశ్ ముఖ్, బాల్య వివాహంతో ఎన్నో తెలి యని విషయాలు జరిగిన "దుర్గాబాయి", మహా భారత ఇతిహాసంలోని "క్షీరసాగర మథనం" కథలు మన పొయ్యిలోనే మిగిలిన కథలు అన్ని నేటి బాలల జీవితాలకు అర్థం పడతాయి,
కాల్పనిక తీరులో ప్రాసిన విలువైన వైజ్ఞానిక భౌగోళిక విషయాలు విశేషాలను సరళతరంగా అందించిన అద్భుత కథ "ఆకాశంలో పక్షులు, జంతువులు" దీనిలో ధాత్రి అనే చిన్నారి వాళ్ళ తాతయ్య చెప్పిన ఖగోళ విశేషాల సాయంతో రెక్కల గుర్రంపై నక్షత్ర లోకంలో విహరించడం, అక్కడి విశేషాలను ప్రత్యక్షంగా చూసిఆనందించే కాదు తన ఫ్రెండ్ నరేశ్‌బాబు వాళ్ళతాతయ్య ఇచ్చిన బహుమతి సాయంతో రోజు తనకు ఇష్టమైన నక్షత్ర లోకాన్ని చూసే అవకాశం రావడం ఈకథలోని విశేషం, ఇంతకీ ధాత్రికి వాళ్ళ తాతయ్య ఇచ్చిన కానుక ఏమిటో! తెలియాలి అంటే ఆలస్యం చేయకుండా ఈ కథ చదవాల్సిందే మరి..!! విద్యార్థులు అంటే కేవలం పుస్తకాలు చదివే పరీక్షల రాసే మార్కులు తెచ్చుకునే మర బొమ్మలు కాదని, వారికంటూ సొంత ఇష్టాలు ఆలోచనలు ఆసక్తులు వాటి సాయంగా నేర్చుకున్న చదువు ద్వారానే భావి జీవి తంలో తమకు ఇష్టమైన రంగంలో స్థిరపడి అభివృద్ధి సాధించగలరనే జీవిత సత్యం చెబుతూ.. ఈ దిశగా అటు తల్లిదండ్రులుఇటు గురువులు కృషిచేసే పిల్లలను తీర్చిదిద్దాలనే చక్కని సందేశం అందిస్తుంది "బుట్ట కేక్" కథ,
విలువైన మన ఆచారాలు సంస్కృతి సంప్రదాయాలు కళ్లకు కడుతూ... ఎంజాయ్ అంటే ఏమిటో!? అర్థవంతమైన అర్థం అందించిన విజ్ఞానదాయకమైన... పిల్లలు ఎంతగానో ఇష్టపడే కథ "మధురికి పుట్టినరోజు" దీనిలో మధురికి అనే అమ్మాయి తన పుట్టినరోజును తనకు ఇష్టమైన రీతిలో ఎలా ఎంజాయ్ చేసిందో తెలుసుకోవాలి అంటే ఈ కథ ఆసాంతం చదవాల్సిందే, చిన్నపిల్లలు ఆలోచనల తీరు మనస్తత్వం కళ్లకు కట్టినట్లు చెబుతూ అందరిని వారి బాల్య దశల్లోకి తీసుకువెళ్లి హాయిని అందించే వారి బాల్య దశల్లోకి తీసుకువెళ్లి కథ "చందమామ", అన్ని పూల వెంట్రుకల పూల పూయకపోవడానికి గల వైజ్ఞానిక హేతువు సంబంధం గల ఉత్తర భరితమైన కథ "విరబూసిన జంతి చెట్టు", న్యూటన్ మాదిరిగా గమన సూత్రం ఆధారంగా పనిచేసే గాలిపటం తయారీలోని విశేషాలు వివరిస్తూ...
క్రమశిక్షణ, ముందు చూపు, విజయానికి ఎలా కారణం అవుతాయో వివరించిన ఎంచక్కని కథ "గాలిపటం",
పక్షుల భాష నేర్చుకోవాలనే కోరిక నెరవేర్చుకున్న అభయ్ చివరికి పక్షులతో స్నేహం చేసి వాటికి సహాయపడుతూ ఒకే వాతావరణ విషయాలు ముందస్తుగా పసిగట్టే గుణం సాయంతో, రాబోయే ఉపద్రవం గురించి ముందుగానే తెలుసుకొని తాను జాగ్రత్తపడటమే కాక, తన గ్రామస్తులను జాగృతం చేసిన ఇతివృత్తంతో సాగిన "అభయ్ ఆలోచన" కథ, ఇందులో మనం చదువుకోవచ్చు,
అలాగే పట్నంలో ఉండే పలస ప్రయాణం గురించి, కాలుష్యం వల్ల కలిగే అనర్థాల గురించి, పిల్లలు సాహసిద్ధంగా ఆలించే మార్పు గురించి, ఈ పుస్తకంలో కథల రూపంలో చదవవచ్చు. కథలు నిడివి రీత్యా భారీగా ఉన్నా..అవి నిక వ్యవహారిక భాష చదివించే ఈజీ రీడబుల్ ఎ సాయంగా ఇందులోని కథల్ని చకచకా చదివేయగలం, బాల సాహితీ అభిమాన పాఠకులు విధిగా దాచు"కొని" చదవాల్సిన పుస్తకం ఇది.
బహుమతుల కాకి (కథాసంపుటి) పేజీలు: 100, వెల: 120/- రూ, ప్రతులకు: జి. మాల్యాద్రి, విజ్ఞాన ప్రచురణలు, నెల్లూరు, సెల్:94405 03061.

# ధైర్యసాహసాల యువరాణి - లాస్య



బాల సాహిత్యం అనగానే మనకు గుర్తుకు వచ్చేది బాలల కథలు, గేయాలు మాత్రమే. కానీ బాలల ఊహాశక్తిని పెంచడానికి, వినోదాన్ని అందించడానికి, మానసిక, నైతిక, సామాజిక వికాసానికి, భాషా నైపుణ్యం సాధించడానికి బాలల నవల ప్రధాన భూమిక పోషిస్తుంది.
సచిత్ర నవలలో కల్పనలు,ఊహలు, రాజకుమారులు, మాంత్రికులు, మంత్ర తంత్రాలు, అంతఃపురాలు కనిపిస్తాయి. అన్నిటికంటే ఎక్కువగా సాహస ప్రవృత్తి కనిపిస్తుంది. మానవాతీత శక్తుల పాత్రలు ప్రధానంగా కనిపిస్తాయి.
డాక్టర్ ఎం. హరి కిషన్ గారి యువరాణి లాస్య అనేది పిల్లల బొమ్మల పౌరాణిక జానపద నవల. ఇందులో పైన చెప్పుకున్న అన్ని అంశాలు స్పృశించబడ్డాయి. చదవడం మొదలు పెడితే ఒక్క ఉదుటున చదివింపజేస్తుంది. భాష సరళంగా ఉండి పిల్లలకు ఏమాత్రం కష్టం లేకుండా ఆకర్షణీయంగా సాగిపోతుంది. పిల్లల ఊహాలకు అందని సంఘటనలతో, సన్నివేశాల్లో కలిగించే అసాధారణ ఆనందాన్ని పొందుతారు. యువరాణి లాస్యకు మనసులో పద్ధతను కలిగించడానికి, లాస్యకు ఏమీ కాకూడదంటూ చదివింపజేస్తుంది.
రచయిత ఎం.హరి కిషన్ గారు తాను నివసించే పరిసర ప్రాంతాల పేర్లను ఉపయోగిస్తూ, సహజత్వానికి దగ్గరగా ఉండడం కోసం ప్రాంతీయ యాసను ఉపయోగిస్తూ నవలలో పెద్దమల్లె బొమ్మలతో పిల్లలను అలరింప చేస్తారు. కందనవోలు, జోలాపురం, నల్లమల అడవి, బురద మట్టి, దుంకింది, ఇంగో సారి చేసినావంటే, పెరుక్కొని తింటా లాంటి ప్రాంతీయ పదాలు అలవోకగా పలికిస్తారు. "వీరులు ఎవరైనా సరే స్నేహితులు ఆపదలో ఉన్నప్పుడు వాళ్లని ఒంటరిగా వదిలివేసి తమ దారి తాము చూసుకోరు". "ప్రతి సమస్యకు ఒక పరిష్కారం తప్పక ఉంటుంది. మార్గాలు తొందరపడకూడదు. తెలివైన వాళ్లు మంచి చెడు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటారు." మొదలగు మంచి వాక్యాలు మనకు కనిపిస్తాయి.
ఇక కథనం లోకి వెళ్తే కందనవోలు రాజ్యానికి హరి భూపాలుడు చక్రవర్తి. మంచి పరిపాలనా దక్షుడు. ఆయన భార్య పేరు చంద్రమౌళీదేవి. వారి ముద్దుల ఏకైక సంతానం లాస్య. మగ పిల్లలతో సమానంగా పెరిగింది. అన్ని విద్యలు నేర్చుకుంది. తండ్రి తర్వాత రాజ్యానికి రాజుగా అర్హతలున్నాయి. అందరూ కూడా లాస్య రాజుగా అనుకున్నారు. కానీ రాజు గారి తమ్ముడు కొడుకు మహీపాలుడికి ఆ రాజ్యంపై కన్ను పడింది. రాజు పెద్దల్లి వారిని పడి మంచానికి పరిమితమైతే అల్లకల్లోలమౌతున్న రాజ్యాన్ని చక్కదిద్దడం కోసం అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంటుంది లాస్య. రాజ్యంలో నవ్వు మారిన నల్లమల దొంగల ముఠా ఆట కట్టించడానికి వెళ్లేకూతురు వేషం వేసి ముఠాను అంతం చేస్తుంది. దొంగల నల్లమలలో దాచిన ధనాన్ని తేవడం కోసం కొద్దిమంది సైన్యంతో వెళుతుంది. ఇలాంటి అవకాశం కోసం కాచుక్కూర్చున్న మహీపాలుడు తనకు అనుకూలురైన సైనికులను పట్టే మార్గమధ్యంలో లాస్యను హతమార్చమని పంపుతాడు. వారికి దొరకకుండా నది ప్రవాహం వెంట లోయలోకి దూకుతుంది లాస్య.
లోయ క్రింది మైదానం మొత్తం కుందేళ్ళ రాజ్యం. అక్కడ కుందేళ్ళ మనుషుల్లో వెలాడతాయి. వాటి నుండి ధైర్య సాహసాలతో తప్పించుకుంటుంది. గద్ద నుండి కుందేళ్ళను కాపాడుతుంది.వాటికి వచ్చినకష్టాలను ఏ లోయలో నుండి బయటపడే మార్గాన్ని చెప్పాయి కుందేళ్లు. అక్కడఈ పుస్తుమ రోజు రాత్రి రెక్కల గుర్రం స్నానం ఆచరించడానికి వస్తుందని, దాని మీద వెళ్ళమని చెప్పాయి కుందేళ్లు.
నల్లమల లోని భైరవకోన రాజు ప్రపంచాన్ని జయించాలంటే రెక్కల గుర్రాన్ని కాళికాదేవికి బలివ్వాలని తెలుసుకుంటాడు. దాన్ని పట్టుకోవడం కోసం వలపన్నుతాడు. రెక్కల గుర్రం, లాస్య బంధీలవుతారు. లాస్యకు ఒంటరిన్ని రాక్షసుడిని కాపలాగా ఉంచి రెక్కల గుర్రాన్ని కాళికాదేవికి బలివ్వడానికి తీసుకువెళతారు. లాస్య అక్కడి నుంచి తప్పించుకొని రెక్కల గుర్రాన్ని కాపాడి మహీపాలుని చేతుల్లో తమ రాజ్యం చిన్నాభిన్నం కాకుండా రక్షించుకుంటుంది. ధైర్యంతో సాహసాలు చేసి ఒంటరిగా రాక్షసుడి నుండి ఎలా బయటపడిందో, రెక్కల గుర్రాన్ని ఎలా రక్షించిందో తెలుసుకోవాలంటే 72 పేజీల నవల చదవాల్సిందే. రచన : డాక్టర్ ఎం.హరికిషన్ ప్రతులకు : కృష్ణవేణి పబ్లికేషన్స్, 27-20-46, మ్యూజియం రోడ్, గవర్నర్ పేట, విజయవాడ -02. 9849065280

సమీక్షలు:..అవుల చక్రపాణి లయాదవ్- 9963350973

# జాను ఈ కాలానికి తగ్గ ఆడపిల్ల
## (జాను అనే నేను, నా స్నేహితురాళ్ళు పుస్తక సమీక్ష)



'తానా-మంచి పుస్తకం' బాలల నవలల పోటీ-2025 లో ఎంపికైన ఐదు ఉత్తమ నవలలలో 'పేట యుగంధర్ రాసిన "జాను అనే నేను.. నా స్నేహితురాళ్ళు" స్థానం సంపాదించింది. (ఈ నవలిక 88 పేజీలు. వెల 60 రూపాయలు. ప్రతులకు 9490746614) ఈ నవలికను రచయిత పాఠకుడి చేత మొదటి పేజీ నుండి చివరి పేజీ వరకు హాపారాగా చదివిస్తాడు. ఇందులో సందర్భోచితంగా చెప్పిన సుద్దులు, ఇప్పటి తరం వారి జీవితంలో ఆచరణలో పెట్టదగినవి. బాలల సాహిత్యమే అయినా రోజుల్లో కథనానికి పరిపక్వత పెంచేందుకు, జానును ఒక బాల డిటెక్టివ్ గా మలచిన తీరు హృద్యంగా ఉంది. ఆ విధంగా దీనికి ఒక విలక్షణ ఏర్పడింది.
పేట యుగంధర్ కంప్యూటర్ అప్లికేషన్స్ లో మాస్టర్స్ చేసి కెమిస్ట్రీ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. వారు ఇప్పటికే సుమారు 100 కు పైగా కథలు రచించారు. సామాజిక, హాస్య, క్రైమ్ ఇలా వారు అన్ని రకాల కథలు రాస్తున్నప్పటికీ బాలసాహిత్యం పట్ల ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తూ రచనలు చేస్తున్నందువల్ల, వీరి రచనలలో అధిక భాగం బాలల కథలే కావడం విశేషం.
నవలలోని కథ గురించి మూడు ముక్కల్లో చెప్పుకోవాలంటే, పదవ తరగతికి వచ్చిన జానుకి అందరి విద్యార్థుల లాగానే ఎన్నో కలలు. అన్నయ్య కిషోర్ టెంత్ దాకా చదివినా, ఇంటి పనుల్లో సహాయం చేసినా, ఏనాడూ జాను నాన్నమ్మ మెచ్చుకోదు. వారి ఊరి తోటలో ఏదో అనుమానాస్పద పనులు జరుగుతున్నట్టు గమనించిన జాను, ఆమె స్నేహితురాళ్ళు అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవాలని ప్రయత్నిస్తారు. ఆ క్రమంలో, ఆ బృందం సాధించింది తెలుసుకోవాలంటే ఏ పుస్తకంలో పూర్తయిందో లేదో నవల చదవాలని మనకు తెలుస్తుంది.
సాధారణంగా ఇంట్లో పెద్దవాళ్లు ఆడపిల్లను మగ పిల్లవాడి కంటే తక్కువగా చూస్తారు. అన్ని విషయాలలోనూ వారికి ద్వితీయ ప్రాధాన్యతను ఇస్తారు. ఇది పరోక్షంగా వారిలో ఆత్మ న్యూనతా భావనలను పెంచేటట్లు చేసినట్లు ఉంటుంది. చదువు విషయంలో గానీ, పోష్టిక ఆహారవిషయంలో గానీ, ఇంటా బయటా నడుచుకునే తీరు, ధరించే దుస్తులు, మాట్లాడే పద్ధతిపై అనేక రకాలుగా ఆంక్షలు విధిస్తారు. అలాకాకుండా, తల్లిదండ్రులు ఆధునిక భావాలతో ఆడ, మగ పిల్లలను సమానంగా చూస్తూ పెంపకం సాగిస్తే తప్పకుండా ఈ తరం ఆడపిల్లలు, మగ పిల్లల కంటే అన్ని రంగాలలోనూ ముందంజ వేస్తారు. అందుకోసం చేయాల్సింది, వాళ్ళ చుట్టూ అందుకు అనువైన వాతావరణం కల్పించడం, కుటుంబ సభ్యులు జంధు మిత్ర వర్గం వాళ్ళ వెలివేతలను గౌరవిస్తూ, వాళ్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపు చేయడమే. ఇందుకు విరుద్ధమైన వాతావరణం లో పెరిగిన పిల్లలు, ఆడైనా మగైనా సాటి వారిలో తమను తాము పోల్చుకుని కించపడి వెనుకంజ వేస్తుంటారు. రచయిత కథనాన్ని ఎంచుకున్న మార్గంలో మనకు ప్రస్ఫుటంగా ఆ తారతమ్యాలు కనిపించి పరోక్షంగా మనల్ని ఎడ్యుకేట్ చేస్తారు.
జాను వాళ్ళ నాన్నమ్మ జాను పై ఇలాంటి ఆంక్షలు, పరీక్షలు, పరిమితులు పెట్టడానికి ప్రయత్నించినా, తల్లిదండ్రుల పరోక్ష సహకారంతో ఆ విషయాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకుండానే చదువు, తత్సంబంధ విషయాలలో తన ప్రతిభను మసకబారి పోనివ్వకుండా కాపాడుకుంటుంది జాను. నాన్నమ్మ, జాను ఇద్దరూ టామ్ అండ్ జెర్రీ లాగ తమను పోల్చుకొని ఒకరినొకరు ఆటపట్టించుకుంటూ,ఉడుక్కుంటూ సాగడం పాఠకులకు వినోదాన్ని కలిగిస్తుంది.
ఇది ఇలా ఉంటే, జాను వాళ్ళ ఊరి పరిసర గ్రామాల్లో బాల్యవివాహాలు, బాలల అపహరణ వంటి వార్తలు జాను చెవిన పడుతాయి. చక్కగా చదివి, పదవ తరగతిలో మంచి మార్కులతో పాసైన శ్రావణికి ఆమె తల్లిదండ్రులు బాల్యవివాహం చేయబోతున్నారని మిత్ర బృందం ద్వారా తెలుసుకుంటుంది జాను. స్నేహితుల సహాయంతో, తనకున్న ఇంటర్నెట్ పరిజ్ఞానంతో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు ఫిర్యాదు చేసి, ఆ బాల్యవివాహాన్ని ఆపు చేయించి, మొదటి విజయం సాధిస్తుంది జాను. జీవితం కాలంలో వ్యవసాయం లాభసాటిగా లేదని, పంట తోటలపై సక్సెల్ వస్తున్నాయని రైతులు భావిస్తుండగా,పట్టణాల్లో ఉండే అధిక ఆదాయ వర్గాల వాళ్ళు పల్లెల్లోని భూముల్ని,తోటలని కొనుగోలు చేస్తూ,భూమిపై పెట్టుబడి వల్ల ఎన్నటికి నష్టం రాదని భావించి కొనుగోలు చేస్తుండడం, వాటి పనులు, కాపలా నిమిత్తం పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన యువకుల్ని కాపలాకు నియమిస్తుండడం అనేది ఈ మధ్య కాలంలో పరిపాటయింది. అలా జాను స్నేహితురాళ్ళు స్కూలుకు వెళ్లే మార్గంలో ఉన్న ఆ తోట, అక్కడ జరిగిపోయే సంఘటనలు కథాగమనానికి కేంద్ర బిందువు అవుతుంది.
కొత్తగా వచ్చిన ఏడుగురు సీడర్ ఆ స్కూల్లో మగ పిల్లలు మాత్రమే చెల్లిస్తున్నారని, ఆ నవమూలంలో ఆడపిల్లల కుట్టు, అల్లికలు నేర్చుకుంటున్నారని తెలిసి ఆ పద్ధతిలో మార్పు తెస్తుంది. జాతర హడావిడిలో తప్పిపోయిన అవ్వ కోసం వెతుకులాట మొదలవడం, కానిస్టేబుల్ కనకరాజు తోటలోని పని వాళ్లతో తరచూ మాట్లాడుతూ ఉండడం, ఒక అంబులెన్స్ ఆ తోట లోపలికి వెళ్లి వస్తుండడం.. జానుకి అదో అనుమానాస్పద విషయంగా తోస్తుంది. ఏదో నేరం జరుగుతున్నదని వానన పసిగడుతుంది. అక్కడి నుంచే కథలో వేగం పుంజుకుంటుంది. తన స్నేహితురాళ్ళను తోడు తీసుకుని ఆ తోటలో ఏం జరుగుతుందో వెతకడానికి వెళ్తుంది. ఆ తోటలోకి రహస్య ద్వారం కొరకు నిశ్శబ్దంగా గోడదూకి లోపలికి ప్రవేశిస్తుంది జాను.
ఆమె అనుమానించినట్టే అక్కడివాళ్లు అంబులెన్స్ లో అపహరించి గుర్తెని అమ్ముతూ తరలించడానికి ప్లాన్ వేస్తున్నట్లు గ్రహించి ఆ విషయాన్ని తన స్నేహితురాళ్లకు మెసేజ్ ద్వారా తెలియపరుస్తుంది. ఏపరికి అనుమానం రాకుండా అంబులెన్స్ పై భాగంలో దాక్కుంటుంది జాను. తను టీచర్ కి ఆ విషయాలు మెసేజ్ ద్వారా పంపి, ఎస్పీ గారికి సహాయం పొందడం కోసం తన మొబైల్ నుండి లోకేషన్ షేర్ చేస్తుంది. తల్లిదండ్రులు తను కనపడకపోవడం వల్ల ఆందోళన చెందుతుంటారని చెప్పింది. ధైర్యం చెప్పి, ఎస్పీ గారితో మాట్లాడించమని చెబుతుంది. మొత్తానికి నేరాళ్లు 10 మంది, అపహరణకు గురైన పిల్లలను ఎస్పీ బృందం పట్టుకునే వరకు అత్యంత ఉత్కంఠతతో సాగే సన్నివేశాలు.. పాఠకులు చదివే వేగాన్ని పెంచుతాయి.
నవలలోని చివరి భాగం.. ఎస్పీ గారు ప్రెస్ మీట్ లో జాను సమక్షంలో విలేకరులకు ఆమె ధైర్యసాహసాలతో ముందైన కేంద్రంగా నడుస్తున్న కిడ్నాపర్ల ముఠా ఆచూకీ తెలియడం, మరో 50 మంది పిల్లలను వారి చెర నుండి విడిపించడం మొదలైన వివరాలు చెప్పి, డిజిపి జానుకు రెండు లక్షలు, ఆమె స్నేహితురాళ్ళు అయిదు ఇంగా ఉన్న అఖిల, కీర్తి, హారికలకు తలో 50వేల రూపాయలు బహుమతిగా ఇస్తున్నట్టు తెలియజేస్తూ.. జాను పేరును సాహస బాలల అవార్డుకు సిఫారసు చేస్తారని కూడా చెబుతారు.
"తోటలోకి ఒంటరిగా ప్రవేశించిన్నప్పుడు, అంబులెన్స్ పైభాగంలో ప్రయాణించిన్నప్పుడు నీకు భయం వేయలేదా?" అని పత్రికా విలేకరులు జానును ప్రశ్నిస్తారు. "భయపడ్డాను, కానీ సాధించాలన్న పట్టుదలతో భయాన్ని అధిగమించాను" అని చెబుతుంది జాను. "ఆడపిల్లలు కూడా మగ పిల్లలకు సమానమేనని, ధైర్య సాహసాలలో స్త్రీలు కూడా పురుషులకు తీసిపోరని నేను ఈ సమాజం మొత్తానికి చెప్పాలనుకుంటున్నాను" అని జాను అనడంతో హాల్ మొత్తం చప్పట్లతో మారు మోగిపోతుంది. విలేకరులు కోరిన మీదట జాను తల్లిదండ్రులు, వారితో పాటు వాళ్ళ నాన్నమ్మ వేదిక మీదకు వచ్చి "ఈరోజు నుండి నేను జానుకు నాన్నమ్మని గర్వంగా చెప్పుకుంటాను. మీ ఇంట్లో కూడా ఆడపిల్లలు ఉంటారు కదా! వారిని మగ పిల్లలతో పాటు సమానంగా పెంచండి." అని చెప్పడం- నవల కంతటికి హైలైట్. చివరగా జాను "ఇది నా ఒక్కరి విజయం కాదు, జాను అనే నేను, నా స్నేహితురాళ్ళు సాధించిన విజయం" అని ప్రకటిస్తుంది. కొసమెరుపుగా జాను ఆమె స్నేహితురాళ్ళు పదవ తరగతిలో స్కూల్ ఫస్ట్ మార్కులు, జిల్లాలో రెండవ అత్యధిక మార్కులు సాధించి నట్టు వాళ్ళ హెడ్ మిస్ట్రెస్ ప్రకటించడం, ట్రిబుల్ ఐటీలో ఆ మిత్ర బృందం సీటు సంపాదించడంతో నవల ఎంతో ఫలప్రదమైనట్టు ప్రకటిస్తుంది.
ఈ మొత్తం కథనాన్ని రచయిత పేట యుగంధర్ చాకచక్యంగా నడిపిన తీరు.. బాలసాహిత్యంపై ఎవరికి ఎటువంటి అనుమానాలు ఉన్నా అవి పటాపంచలు చేస్తుంది. స్త్రీసాధికారత సాధికారత మూలం– బాలికా విద్య. వివక్ష లేకుండా ఆడపిల్లల్ని పెంచితే, వాళ్ళు ఆత్మవిశ్వాసంతో తమ భవిష్యత్తును తామే తీర్చిదిద్దుకునే విధంగా, స్వావలంబనపరులు కాగలరన్న సందేశంతో నవల ముగుస్తుంది.

మద్దెళ్ళరావు ఆకుల7981872655

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## భారత మూలధన మార్కెట్లకు కొత్త దిశ సమ్మేళనం




ముంబయిలో జరిగిన పెట్టుబడి బ్యాంకర్ల జాతీయం సమ్మేళనంలో భారత సెక్యూరిటీలు వారండ్ నియంత్రణ సంస్థ అధిపతి తుహిన్ కాంత పాండే పాల్గొని, జారీదారుల కోసం మార్గదర్శక పుస్తకం మరియు వాణిజ్య బ్యాంకింగ్ అనుసరణ సూచికను ఆవిష్కరించారు. ఈ సమావేశం భారత ప్రాథమిక మూలధన మార్కెట్లను బలోపేతం చేయడం, ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడం, స్థిరమైన ఆర్థిక వృద్ధికి దోహదపడడం లక్ష్యంగా సాగింది. జాతీయ స్టాక్ మారకం, బాంబే స్టాక్ మారకం నాయకులు, నియంత్రణ సంస్థలు, పెట్టుబడిదారులు మరియు రంగ నిపుణులు పాల్గొని, ప్రాథమిక వాటా జారీ సులభీకరణ, పారదర్శకత పెంపు, పెట్టుబడిదారుల అవగాహన వంటి అంశాలపై చర్చించారు. పెట్టుబడిదారుల హక్కులు, మార్కెట్ విశ్వసనీయత, అంతర్జాతీయ సహకారం, మరియు దీర్ఘకాలిక ఆర్థిక దృష్టితో భారత మూలధన మార్కెట్లను ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పాన్ని ఈ సమ్మేళనం పునరుద్ఘాటించింది.

## జేఎస్‌డబ్ల్యూ మౌలిక వసతుల బలమైన త్రైమాసిక ఫలితాలు

జేఎస్‌డబ్ల్యూ సమూహానికి చెందిన జేఎస్‌డబ్ల్యూ మౌలిక వసతుల సంస్థ డిసెంబరు ముగిసిన త్రైమాసికంలో బలమైన ఆర్థిక ప్రదర్శనను నమోదు చేసింది. సరుకు నిర్వహణ పరిమాణం 8 శాతం పెరిగి 31.7 మిలియన్ టన్నులకు చేరగా, కార్యకలాపాల ఆదాయం 1,350 కోట్ల రూపాయలకు పెరిగింది. లాభదాయకత కూడా మెరుగుపడి కార్యకలాపాల లాభం 644 కోట్ల రూపాయలు, పన్నుల తర్వాత లాభం 365 కోట్ల రూపాయలుగా నమోదైంది. దక్షిణ పశ్చిమ మరియు ధర్మతర్ నౌకాశ్రయాల మంచి ప్రదర్శనతో పాటు నౌకాశ్రయ లాజిస్టిక్స్ వ్యాపారంలో వృద్ధి కంపెనీ ఫలితాలకు తోడ్పడింది. ఒమాన్‌లో కొత్త నౌకాశ్రయ అభివృద్ధి, రైలు లాజిస్టిక్స్ వ్యాపార స్వాధీనం మరియు మహారాష్ట్రలో బహుళ రవాణా సరుకు కేంద్రానికి అనుమతి లభించడం ద్వారా భవిష్యత్తు వృద్ధికి సంస్థ బలమైన పునాదిని వేసిందని సంస్థ తెలిపింది.

## బంగారం ధర నిశ్చయత నమ్మకాన్ని పరిరక్షించాలి



మలబార్ గ్రూప్ చైర్మన్ ఎమ్. పీ. అహమ్మద్ భారత బంగారం ధర నిర్ణయంలో ఉద్దీపన విధానాల ప్రభావం గురించి హెచ్చరించారు. ఆయన తెలిపారు, బంగారం ధరలు అంతర్జాతీయ ధరలు, రూపాయి–డాలర్ మారకం విలువ, దిగుమతి షుల్కప్పుల ఆధారంగా నిర్ణయించబడతాయి. సంప్రదాయంగా ధరలు పరిపార్శ్వతతో, ఉదయం 9:30కి ప్రాథమికంగా ప్రకటించబడతాయి, మరియు ప్రత్యేక మార్కెట్ వోలాటిలిటీ మాములుగా మార్చబడతాయి. అయితే, కొంత భాగం వ్యాపారులు అవివేకంగా ధరలను పెంచి, వినియోగదారులకు తగిన వివరణ ఇవ్వకపోవడం ద్వారా, విభాగ నమ్మకాన్ని హననం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆయన పారదర్శకత, సమానత్వంతో 'ఒక దేశం ఒక బంగారం ధర' కార్యక్రమం ద్వారా రాష్ట్రాల మధ్య ధర భేదాలను తొలగించడంలో మాలబార్ సూత్రబద్ధతను చూపినట్లు చెప్పారు.

## భారత ఔషధ రంగానికి బడ్జెట్ ఆశలు

గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి ప్రియాంక చిగురుపాటి భారత మాన్యుఫ్యాక్చరింగ్, ఇన్నోవేషన్, మరియు ఎగుమతుల వృద్ధికి కేంద్ర బడ్జెట్ కీలకంగా ఉండాలి అని అభిప్రాయపడ్డారు. ప్రపంచ ఔషధ సరఫరా సంకేతాలలో భారత పాత్ర పెరుగుతున్నప్పుడు, సరైన విధానాల మద్దతు ద్వారా దేశాన్ని దీర్ఘకాలిక, నమ్మదగిన, తక్కువ ఖర్చు ఉన్న ఔషధాల సరఫరాదారుగా నిలిపివేయవచ్చని తెలిపారు.

## పంటపండుగలలో చల్లని, ఆరోగ్యపూరిత పానీయాలు




భారతదేశంలోని పంటపండుగలు, ఉదాహరణకు పొంగల్, బిహూ, లోహరి వంటి వేడుకలు, కుటుంబ సమావేశాలు, బాహ్యక్రీడలు, పైకప్పు లేదా ఆవిష్కరణలతో నిండినవే. ఈ సందర్భాల్లో పానీయాలు, ముఖ్యంగా చల్లని కాఫీ, కంబుచా, ఫలజ్యూస్ వంటి సౌమ్యమైన, ఆరోగ్యపూరిత పానీయాలు, వేడుకల మధ్య విరామాల్లో శీతలీకరణ మరియు తగిన సమయానికి శక్తి పునరుద్ధరణలో సహాయపడతాయి. ఇవి ప్రధాన ఆకర్షణ కాకపోయినా, వేడుకల రీతిని అనుసరించి, కుటుంబ సభ్యుల మరియు మిత్రులతో సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తాయి, పండుగలను మరింత ఆనందదాయకంగా మారుస్తాయి.

## ట్రక్ డ్రైవర్ల కుమార్తెలకు విద్యా అవార్డులు




మహీంద్రా సంస్థ 2014 నుండి ప్రారంభించిన సార్థి అభియాన్ కార్యక్రమంలో 12వ వర్షంలో 1000 ట్రక్ డ్రైవర్ల కుమార్తెలకు 10,000 రూపాయల విలువ కలిగిన విద్యా అవార్డులను అందించనున్నది. ఈ కార్యక్రమం ట్రక్ డ్రైవర్ల కృషిని స్మరించడమే కాక, యువతకు విద్యలో ముందడుగు వేసే అవకాశాలను సృష్టిస్తుంది. ఇప్పటివరకు 11,029 కుమార్తెలు లబ్ధిదారులు అయ్యారు, మరియు ఈ అవార్డులు సంప్రదాయ ప్రక్రియ ద్వారా, దేశవ్యాప్తంగా 75కి పైగా రవాణా కేంద్రాల్లో ఎంపిక చేయబడతారు. ఈ కార్యక్రమం యువ మహిళలను శక్తివంతం చేయడం, సమాన అవకాశాలను కల్పించడం మరియు సమాజాన్ని ముందుకు తీసుకెళ్ళడం లక్ష్యంగా ఉంది.

# సగర్ ద్వీపానికి కొత్త జాతీయ రవాణా వంతెన

లార్సెన్ & టౌబ్రో రవాణా మౌలిక సదుపాయ విభాగం మురి గంగా నది పై కొత్త ఎక్స్ట్రాడోస్డ్ కేబుల్–స్టే వంతెన నిర్మాణం కోసం ముఖ్య ఆర్డర్ సాధించింది. ఈ వంతెన 2ం2 రోడ్లతో 3.2 కిలోమీటర్ల పొడవు కలిగి ఉంటుంది. కాక్‌ద్వీప్ వైపు 0.9 కిలోమీటర్లు, సగర్ ద్వీపం వైపు 0.65 కిలోమీటర్ల అనుసంధాన రోడ్లను కూడా నిర్మించడం ఇందులో భాగం.

వంతెనకు ఆధునిక రవాణా నిర్వహణ వ్యవస్థలు, వంతెన ఆరోగ్య పర్యవేక్షణ, శిల్పకళా లైటింగ్ మరియు హైబ్రిడ్ వీధి దీపాలు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయి. ప్రతి రోడ్డు అవసరాలకు తగిన ఫర్నిచర్ కూడా అందించబడుతుంది. ఈ వంతెన నిర్మాణం ద్వీపం ప్రజలకు ఎల్లప్పుడూ సురక్షిత రవాణా అవకాశాన్ని ఇస్తుంది.

ప్రస్తుతం ఫెర్రీ సేవలపై ఆధారపడుతున్న సగర్ ద్వీపం ప్రజల జీవన సౌకర్యాన్ని ఈ వంతెన విస్తృతంగా మెరుగుపరుస్తుంది. వంతెన వల్ల సుమారు రెండు లక్షల మంది నివాసితులకు ఆరోగ్య, వాణిజ్య మరియు సామాజిక రంగాల్లో ప్రయోజనాలు లభిస్తాయి. అదనంగా, ప్రతి సంవత్సరం గంగా సగర్ మేళా పండుగకు వచ్చిన లక్షల భక్తులకు సౌకర్యవంతమైన రవాణా సాధ్యమవుతుంది.

ఈ వంతెన ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రగతి తేవడం ఆశాజనకంగా ఉంటుంది. వాణిజ్యం, పర్యటన మరియు స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా ద్వీపం యొక్క సామాజిక–ఆర్థిక పరిస్థితులు మారుతాయి. ఈ నిర్మాణం స్థానిక ప్రజలకు మాత్రమే కాక, సంపూర్ణ ప్రాంతానికి విస్తృత ప్రయోజనాలను అందిస్తుంది.

# తూటుక్కుళ్లలో జింజర్ హొటల్ ప్రారంభం




భారతీయ హొటల్స్ కంపెనీ లిమిటెడ్ (ఐహ్సిఎల్) తమిళనాడు తూటుక్కుళ్లలో జింజర్ బ్రాండ్ హొటల్ ద్వారా కొత్తగా ప్రవేశించింది. ఇది కొత్త నిర్మాణ ప్రాజెక్ట్ మరియు 100 గదుల సామర్థ్యంతో ఉండనుంది. హొటల్ నగర పరిశ్రమ, వాణిజ్య కేంద్రాలకు సౌకర్యవంతమైన అప్రోచాన్నీ కల్పిస్తుంది.

హొటల్‌లో క్యూమిన్ రెస్టారెంట్ ద్వారా ప్రత్యేక వంటక అనుభవాలు అందిస్తారు, అలాగే సోషల్ సమావేశాల కోసం లైవ్ బార్ ఉంటుంది. వ్యాపార అవసరాలకు అనుగుణంగా బహుముఖ సమావేశ ప్రాంతాలు కూడా ఉంటాయి. ఆరోగ్యపరంగా శ్రద్ధ కలిగిన అతిథుల కోసం ఆధునిక ఫిట్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయబడింది.

తూటుక్కుళ్ల, కోరమండేల్ తీరంలో ఉన్న ప్రముఖ పోర్టునగరంగా ప్రసిద్ధి చెందింది. ఈ నగరం సముద్ర వ్యాపారం, ఉప్పు ఉత్పత్తి, చేపల వాణిజ్యం మరియు పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. కొత్త హొటల్ ఈ నగర వ్యాపార మరియు పారిశ్రామిక వృద్ధిని మద్దతిస్తుంది.

ఈ జింజర్ హొటల్ ప్రారంభంతో, ఐహ్సిఎల్ తమిళనాడులో 28 హొటళ్లు కలిగి ఉంటుంది, అందులో 10 హొటళ్లు అభివృద్ధిలో ఉన్నాయి.

ఈ ప్రాజెక్ట్ ఐహ్సిఎల్ యొక్క వ్యాపార మరియు వాణిజ్య హొటల్ విభాగాల విస్తరణలో ముఖ్యమైన అడుగు.

# టెక్ మహీంద్రా లాభం 14 % వృద్ధి

### మూడో త్రైమాసికంలో రూ.1.122 కోట్ల లాభాన్ని ఆర్జించిన సంస్థ



ప్రముఖ సాఫ్ట్ వేర్ హొసంస్థ టెక్ మహీంద్రా 2025--26 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం వార్షికంగా 14 శాతం పెరిగి రూ. 1,122 కోట్ల లాభాన్ని ఆర్జించింది. గత సంవత్సరం ఇదే సమయంలో ఆర్జించిన రూ 983.2 హొకోట్లతో పొల్చితే లాభం14.11% పెరిగింది. ఇదే కాలంలో ఆదాయం రూ 13.286హొకోట్లకు 14,393హొపెరిగింది. డిసెంబర్ 31 నాటికి కంపెనీలో 1.49,616హొమంది పని చేస్తున్నారని, ఏడాది కాలంలో ఉద్యోగుల సంఖ్య 872హొతగ్గిందని ఉద్యోగుల వలస రేటు12.3%హొఉన్నదని తెలిపింది. కొత్త చట్టాల అమలు కోసం త్రైమాసికంలో 30 మిలియన్ డాలర్లు కేటాయించినట్లు టెక్ మహీంద్రా విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.2025 డిసెంబర్ త్రైమాసికంలో నికర లాభం రూ. 1,122 కోట్లుగా నమోదైంది. ఇది గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ. 983 కోట్లతో పోలిస్తే 14 శాతం వృద్ధిని సూచిస్తుంది. అయితే, అంతకుముందు త్రైమాసికం తో పోలిస్తే మాత్రం లాభం స్వల్పంగా తగ్గింది.

ఆదాయం : కార్యకలాపాల ద్వారా మొత్తం ఆదాయం రూ. 14,393 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరంాు3లో రూ. 13,286 కోట్లుగా ఉన్న ఆదాయంతో పోలిస్తే 8.3 శాతం వృద్ధి కనిపించింది. సమీక్షా త్రైమాసికంలో సంస్థ 1.096 బిలియన్ డాలర్ల విలువైన కొత్త ఆర్డర్‌లను దక్కించుకుంది. షేరు ధరపై ప్రభావం: ఫలితాల ప్రకటన నేపథ్యంలో టెక్ మహీంద్రా షేరు ధర 5 శాతానికి పైగా పెరిగి రూ. 1,671 వద్ద ముగిసింది. కొత్త కార్మిక చట్టాల అమలుకు అనుగుణంగా, మూడో త్రైమాసికంలో అదనంగా 30 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 270 కోట్లు) కేటాయించినట్లు టెక్ మహీంద్రా తెలిపింది.

# ఈవీ వృద్ధికి కేంద్ర బడ్జెట్ కీలకం అవుతుంది



దేశంలో విద్యుత్ వాహన (ఈవీ) రంగం కొన్ని సంవత్సరాలుగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. అయితే, 2030 నాటికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలంటే ప్రస్తుత విధానాల్లో సమూల మార్పులు అవసరం. డెలాయిట్ ఇండియా విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2026–27 బడ్జెట్‌లో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు (పీఎల్ఐ), జీఎస్టీ రేట్లు, ఫేమ్ సబ్సిడీ వంటి అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు అవసరం. పెట్రోలు, డీజిల్ వాహనాలతో సమానంగా ఈవీలు నిలబడాలంటే ప్రభుత్వ ప్రోత్సాహం కీలకం.

ప్రస్తుతం పీఎల్ఐ పథకం పెద్ద పెట్టుబడిని పెట్టగల పెద్ద కంపెనీలకే లాభకరంగా ఉంది. ఓఈఎం కంపెనీలు అయిదేళ్లలో కనీసం రూ.2,000 కోట్ల పెట్టుబడిని పెట్టాలి. దీని కారణంగా, కొత్త ఆలోచనలు, సాంకేతిక ప్రయోగాలు చేసే చిన్న–మధ్యతరహా స్టార్టప్‌లు ఈ ప్రోత్సాహకాలకు అర్హత పొందడం కష్టం అవుతోంది. ఈ పరిమితిని తగ్గించకపోతే, కొంతమంది పెద్ద ప్లేయర్లు మార్కెట్‌లో గుత్తాధిపత్యం పొందే అవకాశం ఉంది.

విద్యుత్ ద్విచక్ర వాహన రంగంలో కొత్త స్టార్టప్‌లు, బ్యాటరీ మరియు మోటార్ సాంకేతికతలో వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు. అయితే, పీఎల్ఐలో 50% దేశీయ తయారీ నిబంధన, దేశంలో గిగా ఫ్యాక్టరీలు ఇంకా పూర్తి స్థాయిలో లభించకపోవడం, విభాగాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల చిన్న కంపెనీలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. డెలాయిట్ సూచన ప్రకారం, దేశీయ సరఫరా వ్యవస్థ బలపడేవరకు ఈ నిబంధనను తగ్గించాలి. ఇక జీఎస్టీ, ఐటీసీ సమస్యలు కూడా ఈవీ రంగానికి సవాళ్లుగా నిలిచాయి. ప్రస్తుతానికి వాహనాలపై 5% జీఎస్టీ ఉంటే, బ్యాటరీలపై 18%, విడిభాగాలపై 18--28% వర్తిస్తోంది. ఫలితంగా, తయారీదారులు పన్ను బకాయిలతో ఎదుర్కొంటున్నారు. ఫేమ్–2 పథకం ముగియడం, సబ్సిడీలు తగ్గడం వలన కంపెనీలు కొత్త మోడళ్ళను విడుదల చేయడంలో ఆలస్యం చేస్తున్నారు. కొత్త పథకాల ద్వారా ఈవీ ధరలను సౌకర్యకరంగా ఉంచి, పెట్రోల్, డీజిల్ వాహనాలతో సమాన స్థాయికి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

విద్యుత్ వాహనాల విస్తరణ కోసం కేంద్రం మరింత ఆర్థిక ప్రోత్సాహాలను అందించాల్సిన అవసరం ఉంది. కొత్త సాంకేతికత, రీసెర్చ్ ఉ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులలో పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా, దేశీయ పరిశ్రమను ప్రబలంగా చేయవచ్చు. చిన్న మరియు మధ్యతరహా కంపెనీలకు సులభమైన ప్రోత్సాహాలు లభిస్తే, కొత్త స్టార్టప్‌లు కూడా విప్లవాత్మక ఆవిష్కరణలు చేయగలుగుతాయి.

విద్యుత్ వాహనాలకు అవసరమైన మౌలిక సదు–పాయాలను సృష్టించడం కూడా ముఖ్యమైనది. పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంచడం, బ్యాటరీ రీసైక్లింగ్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయడం, వినియోగదారులకు సౌకర్యం కల్పించడంతో ఈవీల ఉపయోగం ఎక్కువవుతుంది. ఈవీ రివార్డ్స్, రాయితీలు వంటి విధానాలు కొనసాగిస్తే, వినియోగదారుల దృష్టిలో ఈవీలు మరింత ఆకర్షణీయంగా మారతాయి.

# తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరల తాజా సమాచారం




తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో–హైదరాబాద్, విజయవాడ, విశాఖలో బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఆభరణాల కొరకు పసిడి మరియు వెండి వినియోగం మా సంస్కృతి లోతైన భాగంగా ఉంది. అదనంగా, పెట్టుబడిగా కూడా పసిడి మంచి ఎంపిక. అందుకే ఈ లోహాల ధరలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.

బంగారం స్వచ్ఛతను క్యారట్లలో కొలుస్తారు. 24 క్యార్ట్ బంగారం అంటే 99.9 శాతం స్వచ్ఛమైన బంగారం. కాయిన్స్, బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే లభిస్తుంది. నగల తయారీకి సాధారణంగా 22 క్యార్ట్ (916 స్వచ్ఛత) బంగారాన్ని ఉపయోగిస్తారు, దీనిలో ఇతర లోహాలు కలుస్తాయి. 22 క్యార్టు బంగారం ధర తెలుసుకోవడానికి మేలిమి 24 క్యార్ట్ ధరను 91.6 శాతంతో గుణించాలి.

బంగారం, వెండి ధరలు అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలను అనుసరిస్తాయి. అంతర్జాతీయంగా ధరలు పెరగితే, దేశీయంగా కూడా పెరుగుతాయి. తగ్గితే తగ్గుతాయి. మన దేశం బంగారం దిగుమతులపై ఆధారపడినందున, డాలర్ మారకపు విలువ కూడా స్థానిక ధరలకు ప్రభావం చూపిస్తుంది. కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో పన్నులు/సుంకాలు కలిపే ముందు ధరలను ప్రకటిస్తాయి, కాబట్టి మొదట కనిపించే ధర ప్రతి చోటా ఒకే విధంగా ఉండదు.

కొంతమంది వ్యాపారులు బిల్లు లేకుండా బంగారం అమ్ముతారని చెబుతుంటారు. కానీ అప్పుడు నాణ్యత, మరమ్మత్తులు, భవిష్యత్తు నష్టాల బాధ్యత తీసుకోవడం కష్టమవుతుంది. కాబట్టి, బంగారం కొనేటప్పుడు బిల్లు కలిగి ఉండటం అత్యంత ముఖ్యం. ఆభరణం తయారీ, తరుగు ఛార్జీలలో తేడాలు దుకాణాలవారీగా ఉంటాయి, కాబట్టి ధరలను సరియైన రీతిలో పరిశీలించడం అవసరం.

వారం, నెలకు బంగారం ధరలు మారుతూ ఉంటాయి, కాబట్టి పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ముందు ఎప్పటికప్పుడు పరిశీలించాలి.వెండి కూడా ఆభరణాల, పెట్టుబడుల కోసం వినియోగంలో ఉంది, కానీ పసిడితో పోలిస్తే డిమాండ్ తక్కువ.బంగారం కొనుగోలు సమయంలో సరైన గమ్యం, కాయిన్స్/బార్స్/నగల స్వచ్ఛతను గుర్తించటం చాలా ముఖ్యం.

# రాబోయే ఐపీఓల వివరాలు మరియు పెట్టుబడి అవకాశాలు




రాబోయే వారంలో స్టాక్ మార్కెట్‌లో మూడు కొత్త ఐపీఓలు ప్రారంభం కానున్నాయి. వీటిలో ఒకటి ప్రధాన బోర్డ్‌లో షాడోఫాక్స్ టెక్నాలజీస్ ఐపీఓ మరియు రెండు ఎస్ఎంఈ ప్లాట్‌ఫారమ్‌లలో కెఆర్ఎం ఆయుర్వేద మరియు డిజిలాజిక్ సిస్టమ్స్ ఐపీఓలు ఉన్నాయి.షాడోఫాక్స్ టెక్నాలజీస్ ఐపీఓ జనవరి 20 నుండి ప్రారంభమవుతుంది. కంపెనీ ప్రతి షేర్ ధరను ₹118 నుండి ₹124 మధ్యలో నిర్ణయించింది. ప్రాథమిక పెట్టుబడిదారుల కోసం బిడ్డింగ్ జనవరి 19న జరుగుతుంది మరియు ఐపీఓ జనవరి 22న ముగుస్తుంది. మొత్తం ఐపీఓ ద్వారా ₹1,907.27 కోట్ల సమీకృత ధనం సేకరించబడి, ఇందులో ₹1,000 కోట్లు కొత్త షేర్ల ఇష్యూ ద్వారా మరియు ₹907.27 కోట్లు వృద్ధి పద్ధతిలో అమ్మకం ద్వారా వస్తాయి.

రాష్ట్రషాడోఫాక్స్ టెక్నాలజీస్ ఐపీఓ ద్వారా సేకరించిన నిధులను కంపెనీ తన నెట్‌వర్క్ కవర్, కొత్త మొదటి–మైల్ సెంటర్ల లీజ్, లాస్ట్–మైల్ సెంటర్ల ఏర్పాట్లు, బ్రాండింగ్, మార్కెటింగ్, కమ్యూనికేషన్ ఖర్చులు మరియు సాధారణ సంస్థ అవసరాల కోసం వినియోగించనుంది. ఐపీఓలో ఒక లాట్‌లో 120 షేర్లు ఉంటాయి. ఇందులో 75% పెట్టుబడులు ప్రామాణిక సంస్థ పెట్టుబడిదారులకు, 15% గుణాత్మకంగా వ్యక్తిగత పెట్టుబడిదారులకు, 10% రీటైల్ పెట్టుబడిదారులకు కేటాయించబడింది. పైగా, ఐపీఓలో పైధర సరిహద్దులో ఒక లాట్ ధర ₹14,880 గా నిర్ణయించబడింది.

కెఆర్ఎం ఆయుర్వేద ఎన్ఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫారమ్‌లో జనవరి 21 నుండి 23 వరకు ఐపీఓ ప్రారంభం అవుతుంది. కంపెనీ ₹77 కోట్ల ధనం సేకరించాలనుకుంటోంది. ప్రతి షేర్ ధర ₹128 నుండి ₹135 మధ్యలో ఉంది. రీటైల్ పెట్టుబడిదారులు కనీసం రెండు లాట్లకు బిడ్ చేయగలరు, అంటే 2,000 షేర్ల కోసం. పైధర సరిహద్దులో రెండు లాట్ల ధర ₹2,70,000 గా ఉంది. కెఆర్ఎం ఆయుర్వేద భారతదేశంలో మరియు విదేశాల్లో తన హాస్పిటల్స్ మరియు క్లినిక్‌ల ద్వారా వైద్య సేవలు అందిస్తోంది. కంపెనీ ఆయుర్వేద ఉత్పత్తులు, సప్లిమెంట్స్ మరియు బోటానికల్ రీమెడీస్ తయారీ చేస్తుంది. ప్రస్తుతం ఆరు హాస్పిటల్స్ మరియు ఐదు క్లినిక్స్‌ను భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో నడుపుతోంది.

డిజిలాజిక్ సిస్టమ్స్ ఐపీఓ బిఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫారమ్‌లో జనవరి 20 నుండి 22 వరకు జరుగుతుంది. కంపెనీ ₹81 కోట్లను సేకరించనుంది, ఇందులో కొత్త షేర్ల ఇష్యూ మరియు షేర్ అమ్మకం ఉన్నాయి.ఐపీఓలో ప్రతి షేర్ ధర ₹98 నుండి ₹104 మధ్య ఉంది. రీటైల్ పెట్టుబడిదారులు కనీసం రెండు లాట్లకు బిడ్ చేయగలరు, అంటే 1,200 షేర్ల కోసం. పైధర సరిహద్దులో రెండు లాట్ల ధర ₹2,49,600 గా ఉంది. ఐపీఓలో 50% షేర్లు ప్రామాణిక సంస్థా పెట్టుబడిదారులకు, 35% రీటైల్ పెట్టుబడిదారులకు, 15% వ్యక్తిగత పెట్టుబడిదారులకు కేటాయించబడ్డాయి. డిజిలాజిక్ సిస్టమ్స్ రక్షణ మరియు ఎయిర్‌స్పేస్ రంగంలో ఆటోమేటెడ్ టెస్ట్ సిస్టమ్‌లు, రాడార్ మరియు ఎలక్ట్రానిక్ వార్ఫేర్ సిమ్యులేటర్లు, సిగ్నల్ ప్రాసెసింగ్ పరిష్కారాలను డిజైన్, అభివృద్ధి, తయారీ చేస్తుంది.

## ఎయిర్ ఇండియా కొత్త బి787-9 ఫ్రాంక్‌ఫర్ట్ రూట్‌లో




ఎయిర్ ఇండియా ఫిబ్రవరి 1, 2026 నుంచి ముంబై–ఫ్రాంక్‌ఫర్ట్ రూట్‌లో తన కొత్త బి787–9 విమానాన్ని ప్రారంభిస్తోంది. ఈ విమానం ప్రత్యేకంగా ఎయిర్ ఇండియా కోసం రూపొందించబడింది మరియు ఆధునిక క్యాబిన్ ఇంటీరియర్‌లతో సుసజ్జితం. దీని ద్వారా జర్మనీకి వెళ్ళే అన్ని ఎయిర్ ఇండియా రూట్లలో కొత్త లేదా అప్‌గ్రేడ్ చేయబడిన విమానాలు ప్రయాణీకులకు అందుబాటులో ఉంటాయి. లుఫ్తాన్సా కోడ్‌షేర్ ద్వారా ఫ్రాంక్‌ఫర్ట్ నుండి యూరోప్, ఉత్తర మరియు దక్షిణ అమెరికా చేరువలకి సులభమైన కనెక్షన్లు లభిస్తాయి. ఈ మార్పులు ఎయిర్ ఇండియా యొక్క ఫ్లీట్ ఆధునీకరణ కార్యక్రమంలో భాగంగా, భారతీయ ఉపఖండం, దక్షిణ–తూర్పు ఆసియా మరియు ఆస్ట్రేలియాకు ఒక–స్టాప్ కనెక్షన్లను సౌకర్యవంతంగా అందిస్తున్నాయి.

## హెచ్‌డిఎఫ్‌సి బాంక్ పరివర్తన్ కర్కటకీ అవగాహన కోసం పరుగులు

హెచ్‌డిఎఫ్‌సి బాంక్ తన సిఎస్ఆర్ కార్యక్రమం పరివర్తన్ ద్వారా 2026 టాటా ముంబై మ్యారథాన్‌లో సుమారు 1,500 ఉద్యోగులను భాగస్వామ్యం చేస్తుంది, కర్కటకీ (క్యాన్సర్) అవగాహన మరియు ముందస్తు గుర్తింపు కోసం రనింగ్ చేస్తారు. ఈ కార్యక్రమంలో భారత క్యాన్సర్ సొసైటీతో భాగస్వామ్యం ఉంది, ఇది కర్కటకీ చికిత్సలో అగ్రగామి సంస్థ. పరివర్తన్ "హెల్త్‌కేర్ ఉ హైజిను పిలర్‌లో ప్రజల ఆరోగ్యానికి మద్దతు, స్క్రీనింగ్, మొదటి దశల వైద్య పరిష్కారాల ద్వారా ముందస్తు గుర్తింపును ప్రోత్సహిస్తోంది. క్యాన్సర్ బాధితులు మరియు ఐసిఎస్ ఉద్యోగులు కూడా ఈ మ్యారథాన్‌లో పాల్గొని, స్ఫూర్తిదాయక సందేశాన్ని అందిస్తున్నారు. హెచ్‌డిఎఫ్‌సి బాంక్ ఉద్యోగుల పెద్ద సంఖ్యలో పాల్గొనడం, కర్కటకీ అవగాహన విస్తరణలో పెద్ద సహకారాన్ని సూచిస్తుంది.

## బోబీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీత ఖాతా ప్రారంభం

ఇండియాలో ప్రముఖ పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా డిఎఫ్ఎస్ కార్యక్రమం పరిధిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక జీత ఖాతా ప్యాకేజ్‌ను ప్రారంభించింది. ఈ బాబ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతం ఖాతా ఉద్యోగులకు ఒకే విండో ద్వారా సేవలు, సమగ్ర బీమా కవరేజ్, ప్రీమియం కార్డ్ లాభాలు మరియు తక్షణలో ఎక్కువ సమర్థత కలిగిన ఓవర్‌డ్రాఫ్ట్‌లను అందిస్తుంది. ఖాతా లబ్దాలు, ₹3 లక్షల వరకు ఓవర్‌డ్రాఫ్ట్, జీవిత బీమా ₹15 లక్షల వరకు, వ్యక్తిగత ప్రమాద బీమా ₹1.5 కోట్లు, రిటైల్ లోన్ ఫీజు మినహాయింపు, సర్వీసులపై నిరంతర రాయితీలు మరియు లాకర్ ఛార్జీలపై 60% రాయితీ వంటి ఆఫర్లను కలిగి ఉన్నాయి, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక సౌలభ్యం మరియు భద్రత పెరుగుతుంది.

## మెర్సిడెస్-బెంజ్ భారత్‌లో ఉత్కృష్ట వృద్ధి




మెర్సిడెస్–బెంజ్ ఇండియా 2025లో అత్యుత్తమ విక్రయాలను సాధించింది, ముఖ్యంగా అగ్రస్థాయి వాహనాలు, ఏఎంజి మరియు బిఇవి మోడల్స్ ద్వారా. టాప్–ఎండ్ వాహనాల విక్రయాలు 11% వృద్ధి, బిఇవి మోడల్స్ 20% వాటాను సాధించాయి. కంపెనీ స్థానిక ఉత్పత్తి ప్రారంభం, ఎంబి.ఛార్జ్ పబ్లిక్ చార్జింగ్ నెట్‌వర్క్, మరియు '1 కస్టమర్ యూనిట్ల వంటి సేవలతో కస్టమర్ అనుభవాన్ని మరింత సులభతరం చేసింది. 2026లో 12 కొత్త ఉత్పత్తులు, కొత్త బిఇవిలు, మరియు మైబాక్ జిఎల్ఎస్ స్థానిక ఉత్పత్తి ద్వారా భారత మార్కెట్‌లో అధిక విలువైన కస్టమర్లకు మరింత సౌలభ్యం మరియు ప్రీమియం అనుభవం అందించనుంది.

## లేయర్స్ ప్రివే: జుబ్లీ హిల్స్‌లో 20వ క్లినిక్




హైదరాబాద్‌లోని జుబ్లీ హిల్స్‌లో లేయర్స్ క్లినిక్స్ తన 20వ మైలురాయి క్లినిక్ 'లేయర్స్ ప్రివే'ని ప్రారంభించింది. ప్రముఖ క్రికెటర్ మితాలి రాజ్ ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, క్లినిక్‌ను ప్రారంభించారు. 2020లో స్థాపించబడిన లేయర్స్ క్లినిక్స్ అధునాతన చర్మ, జుట్టు మరియు అందత శ్రేయస్సు సేవల కోసం గుర్తింపు పొందింది. జాతీయ మరియు అంతర్జాతీయ ప్రమాణాలతో నిపుణుల ఆధ్వర్యంలో, వ్యాధి నిర్ధారణ, యథార్థ ఫలితాలు, వ్యక్తిగతతపై కేంద్రీకరణ వంటి సేవలను అందిస్తుంది. లేయర్స్ ప్రివే, ప్రత్యేక, ఆత్మీయ మరియు అత్యాధునిక టెక్నాలజీతో కూడిన క్లినిక్‌గా, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## స్మగ్లింగ్ పొరుగు వ్యాపారాలకు ముప్పు: రిటైల్ బాధలు



భారతదేశంలో సిగరెట్ పన్నులు పెరగనున్న నేపథ్యంలో చిన్న రిటైల్ దుకాణదారులు విక్రయాలు తగ్గిపోవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘానికి చెందిన స్వదేశీ జాగ్రణ మఞ్ ఈ సమస్యను మద్దతిచ్చింది. అధిక పన్నులు చెల్లించే సరుకులను కొనలేని వినియోగదారులు అక్రమ సిగరెట్ల వైపు చేరతారని, ఫలితంగా స్థానిక వ్యాపారులు, ధర్మపూర్వక రిటైల్ వ్యవస్థకు నష్టం కలిగుతుందని సూచించారు. వాణిజ్య సంఘాలు, డిస్ట్రిబ్యూటర్లు, మద్దతు ఇస్తూ, సమతుల్య పన్ను విధానం, దాడులు, వాడి సవరణల ద్వారా మాత్రమే అక్రమ వ్యాపారాన్ని నివారించగలమని హెచ్చరించారు.

## టాటా ఎలక్సీ క్యూ3 వార్షిక వృద్ధి

టాటా ఎలక్సీ 2025–26 ఆర్థిక సంవత్సరంలో మూడవ త్రైమాసికంలో ఆరోగ్యకరమైన వృద్ధిని సాధించింది. ఆపరేటింగ్ ఆదాయం రూ. 953.5 కోట్లకు చేరగా, ఇబిఐటిడిఎ మార్జిన్ 23.3% కు పెరిగింది. లాభం పన్ను ముందు 12.7% మరియు లాభం పన్ను తర్వాత 15.7% పెరుగుతూ, ముఖ్యంగా రవాణా వ్యాపారం, యూరోప్ మరియు అమెరికా మార్కెట్లలో విజయవంతమైన ప్రాజెక్టుల కారణంగా వృద్ధి సాధించబడింది. కంపెనీ జెన్ ఏఐ ఆధారిత ఆరోగ్య, టెలికాం మరియు డ్రగ్ డెలివరీ పరిష్కారాల్లో పెట్టుబడులు పెంచి, వినూత్నత మరియు డిజైన్–కేంద్రిత ఇంజనీరింగ్ ద్వారా పెద్ద ఒప్పందాలను సాధించింది.

## ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ లైఫ్ లాభం వృద్ధి

ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 9ఎం–ఎఫ్వై2026లో లాభం పన్ను తర్వాత 23.5% పెరుగుతూ రూ. 992 కోట్లకు చేరింది. కొత్త వ్యాపార విలువ రూ. 1,664 కోట్లు, మార్జిన్ 24.4%గా ఉంది. రిటైల్ ప్రొటెక్షన్, కొత్త బీమా సంఅబశ్రీశ్రీషూర్ మరియు విధానాల సంఖ్యలో ఘన వృద్ధి నమోదయింది, క్రమంగా 40.8%, 51.6% మరియు 11.7% పెరుగుదల. ఖర్చు నిష్పత్తులు తగ్గించడం, సాంకేతిక పరిష్కారాల ద్వారా సామర్థ్యం పెంపు, 99.3% క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేటు, 214.8% సాల్వెన్సీ నిష్పత్తి వంటి విజయాలతో,ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ భారత మార్కెట్లో విశ్వసనీయ, వినూత్న జీవిత బీమా సంస్థగా నిలిచింది.




# ఓట్ల కోసం చొరబాటుదార్లకు అనుమతులు

■ అసోం భూమిని కాంగ్రెస్ అప్పగించిందంటూ: ప్రధాని ఆరోపణలు ■ సంక్షేమ ప్రాజెక్టులు బీజేపీ అభివృద్ధి మంత్రాన్ని బలోపేతం చేస్తున్నాయ్ ■ - బీజేపీ ప్రజల విశ్వాసం చూరగొని అధికారంలోకివస్తోంది. ■ ఇటీవల బిహార్ ఎన్నికలలో రికార్డు ఓట్లు, సీట్లు సాధించింది ■ అసోం కలియాబోర్ బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని మోడీ



కలియాబోర్ : కాంగ్రెస్ పాలనలో అసోం భూములు చొరబాటుదారుల చేతుల్లోకి వెళ్లాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపణలు చేశారు. ఓట్ల రాజకీయాల కోసమే అప్పట్లో అక్రమ వలసదారులను ప్రోత్సహించారని విమర్శించారు. అసోంలోని కలియాబోర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో అసోంలో చొరబాట్లు పెరిగాయని, అడవులు, వన్యప్రాణుల మార్గాలు, సంప్రదాయ సంస్థలపై అక్రమ ఆక్రమణలు జరిగాయని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం అసోం సంస్కృతి, గుర్తింపును కాపాడేందుకు చర్యలు తీసుకుంటోందని ప్రధాని పేర్కొన్నారు. అక్రమంగా భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అసోం గుర్తింపును రక్షించడమే తమ లక్ష్యమని, భూముల్ని కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.



కాంగ్రెస్ నెగెటివ్ రాజకీయాలకు ప్రజలు ఇక మద్దతు ఇవ్వడం లేదని ప్రధాని స్పష్టం చేశారు. అభివృద్ధికి స్పష్టమైన అజెండా లేకపోవడంతో కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ ప్రజల తొలి ఎంపికగా మారిందని, మంచి పాలన, అభివృద్ధి కోసం ప్రజలు బీజేపీపై నమ్మకం పెట్టుకుంటున్నారని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలను ఉదహరిస్తూ, బీజేపీపై ప్రజల విశ్వాసం మరింత బలపడిందని మోదీ పేర్కొన్నారు. బిహార్‌లో 20 ఏళ్ల తర్వాత కూడా రికార్డు ఓట్లు, సీట్లు బీజేపీకే వచ్చాయని గుర్తుచేశారు. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లోనూ బీజేపీకి ప్రజలు రికార్డు మద్దతు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ జన్మస్థలమైన ముంబైలోనే ఆ పార్టీ నాలుగో, ఐదో స్థానాలకు పరిమితమైందని వ్యాఖ్యానించారు. కేరళలో తొలిసారిగా బీజేపీ మేయర్ ఎన్నికయ్యారని, రాజధాని తిరువనంతపురంలో బీజేపీ పాలనలో ఉందని చెప్పారు. దేశం అంతటా ప్రజలు అభివృద్ధి, పాలనతో పాటు వారసత్వానికి గౌరవం కోరుకుంటున్నారని అన్నారు.

ఆ తర్వాత అసోంలో అభివృద్ధి ప్రాజెక్టులపై కూడా ప్రధాని వివరించారు. రూ. 6,957 కోట్లతో కాజీరంగా ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కారిడార్ వల్ల వరదల సమయంలో వన్యప్రాణులకు సురక్షిత మార్గం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. 2025లో కాజీరంగా జాతీయ ఉద్యానవనంలో ఒక్క రైనో కూడా వేటకు బలికాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పర్యావరణం, ఆర్థిక అభివృద్ధి రెండూ కలిసి సాగవచ్చని భారత్ ప్రపంచానికి చూపించిందని అన్నారు.

అసోం అభివృద్ధి వల్ల మొత్తం ఈశాన్య భారతానికి అవకాశాలు పెరుగుతున్నాయని, యాక్ట్ ఈస్ట్ పాలసీతో ఈ ప్రాంతం కొత్త ఎత్తులకు చేరుకుంటుందని ప్రధాని చెప్పారు. గువాహటిలో లోకప్రియ గోపీనాథ్ బోర్దోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ, నామ్రూప్‌లో అమోనియా-యూరియా కాంప్లెక్స్ వంటి ప్రాజెక్టులు బీజేపీ వికాస్ భీ, విరాసత్ భీ మంత్రాన్ని బలోపేతం చేస్తున్నాయని అన్నారు.

అసోం సంస్కృతిపై ప్రశంసలు కురిపించిన మోదీ, గువాహటిలో జరిగిన బాగురుంబ ద్వౌ నృత్య కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. 10 వేల మందికి పైగా కళాకారులు పాల్గొన్న ఈ కార్యక్రమం అద్భుతంగా సాగిందన్నారు. బోడో సమాజపు కళాకారుల కృషిని ప్రశంసిస్తూ, సోషల్ మీడియాలో ఈ నృత్యం ట్రెండ్ కావడం అసోం సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తోందని తెలిపారు. సభలో ప్రధాని తన చిత్రాలు, స్కెచ్‌లు పట్టుకున్న అభిమానులను గమనించి, వాటిని సేకరించమని తన బృందాన్ని ఆదేశించారు. చిరునామాలు ఉంటే వారికి వ్యక్తిగతంగా లేఖలు పంపిస్తానని హామీ ఇచ్చారు. అదే సమయంలో మోదీ నాగావ్ జిల్లాలో రూ. 6,957 కోట్ల కాజీరంగా ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేసి, రెండు అమృత్ భారత్ రైళ్లను వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మోదీ, కాజీరంగా ప్రాజెక్టుకు 'భూమి పూజ' చేశారు. ఆ కారిడార్ కాజీరంగా జాతీయ ఉద్యానవనం, టైగర్ రిజర్వ్ మీదుగా వన్యప్రాణుల సురక్షిత కదలికను నిర్ధారించడం, జాతీయ రహదారి-715పై రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహించడం, స్థానిక ఉపాధి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.

అదే సమయంలో డిబ్రూగఢ్- గోమతి నగర్ (లఖ్‌నవూ) , కామాఖ్య-రోహతక్‌ల మధ్య నడిచే రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు మోదీ. ఆ రైళ్లు అసోం, బంగాల్, బిహార్, ఉత్తర్ ప్రదేశ్, దిల్లీ, హరియాణా సహా పలు రాష్ట్రాల మధ్య సుదూర రైలు అనుసంధానాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయి. ప్రయాణ సమయాన్ని తగ్గిస్తాయి, ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలను అందిస్తాయి.



# అల్ట్రా సెక్యూరిటీ ఈవిఎం ఆవిష్కరణ

■ ఒకసారి ఒక వ్యక్తి ఒకే ఓటు వేసే అవకాశం ■ - రిగ్గింగ్ ఆరోపణలకు చెక్ పెట్టే అద్భుతం
-■ ప్రిసైడింగ్ అధికారుల ఆవేదనలకు ఫలితం ■ సరికొత్త ఈవిఎం సృష్టించిన కోల్ కతా విద్యార్థినులు

న్యూఢిల్లీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)లపై వాడివేడి రాజకీయ చర్చ జరుగుతున్న వేళ ఇద్దరు ఇంటర్ విద్యార్థినులు ఓ ఆవిష్కరణతో ముందుకొచ్చారు. అల్ట్రా సెక్యూరిటీ ఓటింగ్ మెషీన్‌ను మాహెరా ఫర్హాద్, ధ్రుతి దాస్ రూపొందించారు. ప్రత్యేకత ఏమిటంటే, ఈ మెషీన్‌లో ఒక వ్యక్తి ఒకటికి మించి ఓట్లను వేయలేడు. ఫలితంగా పోలింగ్ బూత్‌లో ఎవ్వరూ రిగ్గింగ్ చేసే ఛాన్సే ఉండదు. ఒకరి ఓటు ఒకసారే నమోదవుతుంది. ఈ ఆవిష్కరణ వెనుక ఒక ఎమోషన్ ఉంది. కొందరు దుండగులు ఈవీఎంలో రిగ్గింగ్ చేస్తుంటే కళ్లారా చూసిన ప్రిసైడింగ్ అధికారుల ఆవేదన ఉంది. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులుగా పనిచేసిన తమ క్లాస్‌మేట్ల తల్లిదండ్రులు ఎదుర్కొన్న సవాళ్లు మాహెరా, ధ్రుతిని ఆలోచింపజేశాయి. ఈ ఆలోచన నుంచి పుట్టుకొచ్చిందే అల్ట్రా సెక్యూరిటీ ఓటింగ్ మెషీన్.

**రిగ్గింగ్ ఘటనలు- ఆలోచనకు బీజాలు :** బంగాల్ రాజధాని కోల్‌కతాఅబశ్రీ-శ్రీలోని జోకా ఏరియాలో ఉన్న ఓ ప్రైవేటు విద్యాసంస్థలో మాహెరా ఫర్హాద్, ధృతి దాస్ చదువుతున్నారు. ప్రస్తుతం వారు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉన్నారు. వారిద్దరి కథనం ప్రకారం, మాహెరా ఫర్హాద్, ధృతి దాస్‌లకు చెందిన కొందరు క్లాస్‌మేట్ల తల్లిదండ్రులు పలు ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులుగా పనిచేశారు. అంటే పోలింగ్ కేంద్రాలకు ఇంఛార్జిఅబశ్రీశ్రీలుగా వ్యవహరించారు. వీరిలో పలువురు ప్రిసైడింగ్ అధికారుల కళ్లెదుటే, దుండగులు పోలింగ్ బూత్‌లో ఈవీఎంలతో ఓట్ల రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. దుండగులు హింసాత్మకంగా వ్యవహరిస్తుండటంతో వారు ఏమీ మాట్లాడలేకపోయారు. ఆ ఎన్నికలు ముగిసిన తర్వాత అన్ని న్యూస్ ఛానళ్లు, న్యూస్ పేపర్లలో ఈ తరహా ఓట్ల రిగ్గింగ్ ఘటనలపై పెద్దసంఖ్యలో వార్తలు ప్రచురితం అయ్యాయి. ఇవన్నీ చూసి, విని ఆ ప్రిసైడింగ్ అధికారులు ఆవేదనకు గురయ్యారు. దీని గురించి తమ పిల్లలతో వారు చర్చించారు. చివరకు దీని గురించి తమ క్లాస్‌మేట్ల ద్వారా మాహెరా ఫర్హాద్, ధృతి దాస్ విన్నారు. ఓట్ల రిగ్గింగ్ జరగకుండా అడ్డుకునే ప్రత్యేక మెషీన్‌ను తయారు చేయాలని వారు సంకల్పించుకున్నారు. ప్రయోగాలను మొదలుపెట్టారు. : రి

**అల్ట్రా సెక్యూరిటీ ఓటింగ్ మెషీన్ ఇలా పనిచేస్తుంది ?**మాహెరా ఫర్హాద్, ధ్రుతి దాస్ కసరత్తు ఫలించింది. వారి ప్రయ్త్నోగాలు ఫలితాన్ని ఇచ్చాయి. అల్ట్రా సెక్యూరిటీ ఓటింగ్ మెషీన్‌ను వారు తయారు చేశారు. దీన్ని అన్‌లాక్ చేయాలంటే (తెరవాలంటే), తప్పకుండా పోలింగ్ కేంద్రంలోని ప్రిసైడింగ్ అధికారి వేలిముద్ర (ఫింగర్ ప్రింట్) అవసరం. ఎవరైనా సరే ఓటు వేసే ముందు ఈ మెషీన్‌కు తొలుత తమ వేలిముద్రను సమర్పించాలి. అనంతరం కెమెరాలో ముఖాన్ని చూపించి వ్యక్తిగత గుర్తింపును నిర్ధారించుకోవాలి. ఆ తర్వాతే ఈ ఓటింగ్ మెషీన్ అన్‌లాక్ అవుతుంది. ఓటరు ఓటు వేసిన వెంటనే, ఈ మెషీన్ లాక్ అయిపోతుంది. ఒక్కసారి ఇందులో ఓటు వేసిన వ్యక్తి, మరెన్ని సార్లు ఓట్లు వేసే ప్రయత్నం చేసినా ఫలితం ఉండదు. అతడి ఓటు ఒకసారికి మించి నమోదు కానే కాదు.

**ఎన్నికల సంఘం మా మెషీన్‌ను పరిశీలించాలి :** "మా ఇద్దరికీ ఇంకా ఓటు హక్కు రాలేదు. కానీ కొన్నేళ్లలోనే మేం కూడా అందరిలా ఓటు వేయ-ంబోతున్నాం. అందుకోసమే మాకు ఈవీఎంలపై అంతటి ఆసక్తి కలిగింది. మేం వేయబోయే ఓటు చాలా సేఫ్‌గా ఉండాలని కోరుకుంటున్నాం. ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఇక్కట్లు దూరం కావాలని మేం ఆశిస్తున్నాం. ఎవరూ ఓట్ల రిగ్గింగ్‌కు పాల్పడలేనంత సేఫ్‌గా, సెక్యూర్‌గా ఈవీఎంలు మారాలి. అందుకోసమే మా వంతుగా అల్ట్రా సెక్యూరిటీ ఓటింగ్ మెషీన్‌ను తయారు చేశాం. దీన్ని కేంద్ర ఎన్నికల సంఘం, బంగాల్ రాష్ట్ర ఎన్నికల సంఘం పరిశీలించాలని మేం కోరుకుంటున్నాం. ఈ మెషీన్‌ను మరింత మె-రుగుపర్చడానికి ఎన్నికల సంఘం అధికారులు, సాంకేతిక నిపుణులు ఏవైనా సలహాలను ఇచ్చినా తీసుకోవడానికి మేం రెడీగా ఉన్నాం" అని మాహెరా ఫర్హాద్, ధ్రుతి దాస్ ఈటీవీ భారత్‌కు చెప్పారు.

**ఎన్నో సైన్స్ ఫెయిర్‌లలో ప్రదర్శన :** కోల్‌కతా నగరంలో జరిగిన వివిధ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెయిర్‌లలో అల్ట్రా సెక్యూరిటీ ఓటింగ్ మెషీన్‌ను మాహెరా ఫర్హాద్, ధృతి దాస్ ప్రదర్శించారు. ఇటీవలే భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖకు చెందిన నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్, కోల్‌కతాలోని బిర్లా ఆర్ట్ అండ్ టెక్నాలజీ మ్యూజియం సంయుక్తంగా నిర్వహించిన తూర్పు ఇండియా సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెయిర్‌లోనూ వారు పాల్గొన్నారు. అల్ట్రా సెక్యూరిటీ ఓటింగ్ మెషీన్'అబశ్రీశ్రీ గురించి సందర్శకులకు చక్కగా వివరించారు.




**ఈవీఎంలను సురక్షితంగా మార్చాలనేదే సంకల్పం :** "కొంతమంది మా స్నేహితుల తల్లిదండ్రులు పలు ఎన్నికల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా పనిచేశారు. ఆ సమయంలో వారు పోలింగ్ బూత్‌లలో చాలా సమస్యలను, సవాళ్లను ఎదుర్కొన్నారు. వాటన్నింటి గురించి విన్నాక, మన ఈవీఎంలను మరింత సురక్షితంగా మార్చాలనే సంకల్పాన్ని తీసుకున్నాం. రిగ్గింగ్‌కు పాల్పడలేని విధంగా ఓటింగ్ యంత్రాలలో సాంకేతిక మార్పులు చేయాలనే ఆలోచన వచ్చింది. భావి ఓటర్లుగా ఈవీఎంలను మెరుగుపర్చాల్సిన బాధ్యత మాపై ఉంది. మా వంతుగా ప్రయోగాలు చేసి అల్ట్రా సెక్యూరిటీ ఓటింగ్ మెషీన్‌ను తయారు చేశాం. అవకాశం లభిస్తే, దీనిపై ఎన్నికల కమిషన్‌తోనూ మాట్లాడాలని మేం కోరుకుంటున్నాం" అని విద్యార్థిని ధృతి దాస్ తెలిపారు.

**ప్రిసైడింగ్ అధికారులపై ఒత్తిడి తగ్గుతుంది :** "అల్ట్రా సెక్యూరిటీ ఓటింగ్ మెషీన్ వల్ల ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులపై ఒత్తిడి తగ్గుతుంది. దుండగులు ఏం చేసినా ఈ మెషీన్‌లో ఎక్కువ ఓట్లను వేయలేరు. ఒక వ్యక్తి ఒకటికి మించి ఓట్లను వేయడం కుదరనే కుదరదు. మా మెషీన్ ఇంకా అభివృద్ధి దశలోనే ఉంది. రాబోయే రోజుల్లో దీన్ని ఇంకా మెరుగుపరుస్తాం. ఈ యంత్రంలో నమోదయ్యే ఓట్ల సమాచారాన్ని ఎవరూ దొంగిలించకుండా సాంకేతిక భద్రతా ఏర్పాట్లు చేస్తాం. పోలింగ్ స్టేషన్లను సీసీటీవీ కెమెరాలతో సులభంగా కవర్ చేసేలా ఒక వ్యవస్థను కూడా మేం తయారు చేశాం" అని విద్యార్థిని మాహెరా ఫర్హాద్ చెప్పారు.

# ఇకపై చార్‌ధామ్ ఆలయాల్లోకి మొబైల్స్ బ్యాన్

■ ఈ ఏడాది నుంచి మొబైల్స్, కెమెరాలు పూర్తిగా నిషేధం ■ ఉత్తరాఖండ్ సర్కార్ కీలక నిర్ణయం!

చార్‌ధామ్ : 2026లో జరిగే చార్‌ధామ్ యాత్రను దృష్టిలో పెట్టుకొని ఉత్తరాఖండ్ సర్కార్ ఇప్పటి నుంచే ఏర్పాట్లను వేగవంతం చేసింది. అందులో భాగంగా చార్‌ధామ్ ఆలయాల్లోకి మొబైల్ ఫోన్స్, కెమెరాలు తీసుకెళ్లడంపై పూర్తిగా నిషేధం విధించనున్నారు. జనవరి 17న జరిగిన రిషికేశ్ ట్రాన్సిట్ క్యాంప్ ప్రాంగణంలో చార్‌ధామ్ యాత్ర నిర్వహణ, నియంత్రణ సంస్థ నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. గతేడాది ఆలయ ప్రాంగణంలోకి మొబైల్ ఫోన్స్, కెమెరాలు తీసుకెళ్లడం వల్ల దర్శన నిర్వహణలో అనేక సమస్యలు తలెత్తడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

గఢ్‌వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షత ఈ సమావేశం జరిగింది. చార్‌ధామ్ యాత్రకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. యాత్ర నిర్వహణలో ఎటువంటి లోపాలు జరగకుండా చూడాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా బద్రీనాథ్--కేదార్‌నాథ్‌లో మొబైల్, కెమెరాలపై పూర్తిగా నిషేధం విధించాలని తెలిపారు. బద్రీనాథ్ ధామ్‌లో సింగ్ ద్వారం దాటిన తర్వాత మొబైల్ ఫోన్లు, కెమెరాలను అనుమతించబోమని కమిషనర్ ప్రకటించారు. అలాగే, కేదార్‌నాథ్‌లో కూడా చబూతర ప్రాంతంలో కెమెరాలు ఉపయోగించడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. దీనికోసం బద్రీనాథ్, కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ క్లాక్ రూమ్ సదుపాయం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. యాత్రికులు తమ ఫోన్లు, కెమెరాలను అక్కడ డిపాజిట్ చేసి, దర్శనం చేసుకుని తిరిగి వెళ్లేటప్పుడు వాటిని తీసుకోవచ్చని అన్నారు. ఈ నిషేధం మాత్రం కఠినంగా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశ: ం.

**గత అనుభవాలే కారణం** అయితే గతేడాది చార్‌ధాయ్ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఫోటోలు తీయడంపై పలు వివాదాలు జరిగాయి. ఇది భక్తుల మధ్య ఘర్షణలకు కూడా దారి తీసిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలోనే బద్రీనాథ్, కేదార్‌నాథ్ మందిర ప్రాంగణాల్లో మొబైల్ ఫోన్లు, కెమెరాలను పూర్తిగా నిషేధించాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని అధికారులు తెలిపారు. చార్‌ధామ్ యాత్ర ఉత్తరాఖండ్‌కు అత్యంత ప్రాధాన్యమైన యాత్ర అని, ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు దర్శనార్థం వస్తారని కమిషనర్ వినయ్ శంకర్ పాండే గుర్తు చేశారు. భక్తుల సౌకర్యమే మొదటి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. యాత్రలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రతి అధికారి నిజాయితీగా తన బాధ్యతలు నిర్వర్తించాలని ఆదేశించారు. చార్‌ధామ్ యాత్రకు సంబంధించి ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని వినయ్ శంకర్ పాండే ఆదేశించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిర్వహణ తాగునీటి సరఫరా, శౌచాలయాలు, పార్కింగ్ సదుపాయాలు, రోడ్ల మరమ్మతులు, భద్రతా ఏర్పాట్లు, వైద్య సేవలు, రవాణా సౌకర్యాలు, భక్తుల బసకు మెరుగైన నిర్వహణ వంటి వాటిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని చెప్పారు.



యాత్ర తొలి దశ అయిన రిషికేశ్ ట్రాన్సిట్ క్యాంప్‌లో రిజిస్ట్రేషన్ సహా అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చూడాలని వినయ్ శంకర్ పాండే సూచించారు. అలాగే, తమ తమ ప్రాంతాల్లో సామాజిక సంస్థలతో సమన్వయం పెంచుకోవాలని అధికారులకు ఆదేశించారు. వర్షాకాలంలో బీఆర్‌ఓ ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని కూడా పేర్కొన్నారు. ఇక చార్‌ధామ్‌ల ప్రారంభ తేదీలు ఇంకా ప్రకటించనప్పటికీ, ఏప్రిల్‌లో యాత్ర ప్రారంభయ్యే అవకాశం ఉందని వినయ్ శంకర్ పాండే తెలిపారు. గతేడాది చార్‌ధామ్ యాత్రలో 50 లక్షలకు పైగా భక్తులు పాల్గొన్నారని తెలిపారు. ఈ చార్‌ధామ్ యాత్ర 2025 నవంబర్ 25న ముగిసింది. గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రాల తలుపులు అక్టోబర్ 23న మూసివేయగా, బద్రీనాథ్ ఆలయాన్ని నవంబర్ 25న మూసివేశారు.

# అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లకు కొత్త రూల్స్




న్యూఢిల్లీ : సామాన్య, మధ్యతరగతి ప్రజలకు సౌకర్యవంతమైన రైలు ప్రయాణం అందించేందుకు రైల్వేశాఖ కృషి చేస్తోంది. అందులో భాగంగా ఈ నెలలో అమృత్ భారత్ 2 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ రైళ్లలో టికెట్ ఛార్జీలు, బుకింగ్ నియమాలు, క్యాన్సిలేషన్, ఆర్‌ఏసీ కోటా, టికెట్ రీఫండ్, రిజర్వేషన్ల కోటాకు సంబంధించి కొత్త నిబంధనలు అమలు చేయనుంది. వీటికి సంబంధించిన వివరాలను తాజాగా రైల్వేశాఖ విడుదల చేసింది. ఇప్పటికే నడుస్తున్న అమృత్ భారత్ రైళ్లల్లో కంటే ఈ నెలలో పట్టాలెక్కనున్న వీటిల్లో నిబంధనలు కాస్త భిన్నంగా ఉన్నాయి.

**కనీస ఛార్జీ వివరాలు :** కొత్తగా రానున్న అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో ప్రాథమిక ఛార్జీ వివరాలు మారలేదు. కానీ కనీస దూరానికి వసూలు చేసే ఛార్జీలలో మార్పులు చోటుచేసుకున్నాయి. స్లీపర్ క్లాసుల్లో 200 కిలోమీటర్ల ప్రయాణానికి కనీస ఛార్జీ రూ. 149 చెల్లించాలి. ఇక సెకండ్ క్లాసుల్లో కనీస ఛార్జీ 50 కిలోమీటర్ల దూరానికి రూ. 36గా రైల్వేశాఖ నిర్ణయించింది. దీంతో అంతకంటే తక్కువ దూరం ప్రయాణం చేసినప్పటికీ కనీస ఛార్జీ తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది. ప్రయాణికులకు ఇది భారమే అని చెప్పవచ్చు.

**=ూజ టికెట్లు బంద్ :** ఇక ఈ రైళ్లల్లో స్లీపర్ క్లాసులకు ఆర్‌ఏసీ టికెట్ల విధానాన్ని పూర్తిగా రద్దు చేశారు. దీంతో ఆర్‌ఏసీ టికెట్లు అందుబాటులో ఉండవు. కేవలం కాన్ఫార్మ్‌డ్ టికెట్లు ఉన్నవారు మాత్రమే ప్రయాణించడానికి వీలవుతుంది. అయితే సెకండ్ క్లాసుకు మాత్ర పాత నియమాలు అమల్లోకి ఉంటాయి. : **మారిన రిజర్వేషన్ కోటా**

ఈ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ 2 రైళ్లల్లో రిజర్వేషన్ల కోటాలో మార్పులు జరిగాయి. స్లీపర్ క్లాసులో మూడు కేటగిరీల కోటా మాత్రమే అందుబాటులో ఉంటుంది. మహిళలు, వికలాంగులు, సీనియర్ సిటిజన్లకు మాత్రమే ప్రత్యేక కోటా వర్తిస్తుంది. ఇక 60 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లకు, 40 సంవత్సరాలు నిండిన మహిళలకు లోయర్ బర్త్‌లు కేటాయించే కోటా అమల్లో ఉంటుంది. ఇక మీతో పాటు పిల్లలు ప్రయాణిస్తుంటే సిస్టమ్ ఆటోమేటిక్‌గా ప్రాధాన్యతనుబట్టి లోయర్ బర్త్ కేటాయిస్తుంది.

**టికెట్ క్యాన్సిల్ చేస్తే..**ఇక టికెట్ క్యాన్సిలేషన్ రూల్స్‌లో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి. ట్రైన్ ప్రయాణించడానికి 24 గంటల ముందు టికెట్ రద్దు చేసినవారికి రీఫండ్‌కు సంబంధించి త్వరలో కొత్త విధానం ఏర్పాటు చేయనున్నారు. డిజిటల్ పద్ధతిలోనే రీఫండ్ చెల్లిస్తారు. ఇక కౌంటర్లలో టికెట్లు కొనుగోలు చేసేటప్పుడు కూడా డిజిటల్ పేమెంట్స్‌ను స్వీకరిస్తారు. ఒకవేళ డిజిటల్ పేమెంట్ సౌకర్యం అందుబాటులోకి లేకపోతే నగదు రూపంలో

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

### అత్యవసర ల్యాండింగ్




లఖ్‌నవూ: దిల్లీ నుంచి బెంగాల్‌లోని బాగ్‌డోగరా బయల్దేరిన ఇండిగో విమానానికి (×అఎఱ+శ టశ్రీఅస్త్రష్ట్) బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టించింది. దీంతో వెంటనే విమానాన్ని లఖ్‌నవూలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం 238 మంది ప్రయాణికులతో ఎయిరిండియా విమానం దిల్లీ నుంచి బాగ్‌డోగరాకు బయల్దేరింది. విమానం గాల్లో ఉన్న సమయంలో టాయిలెట్‌లోని ఓ టిష్యూ పేపర్‌పై విమానంలో బాంబు పెట్టినట్లు రాసి ఉన్న బెదిరింపు నోట్‌ని సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన పైలట్లు లఖ్‌నవూ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కి సమాచారం అందించి అత్యవసర ల్యాండింగ్ కోసం అభ్యర్థించారు. దీంతో లఖ్‌నవూ విమానాశ్రయ అధికారులు ఫైర్ టెండర్లు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. విమానం ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించేశారు. అనంతరం విమానంలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. విమానాన్ని టెర్మినల్ ప్రాంతంలో ఉంచినట్లుగా అధికారులు తెలిపారు. ప్రయాణికులు తమ గమ్యస్థానాలను చేరడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

## భారత్‌లో ఏఐ సేవలకు అమెరికన్లు చెల్లింనులెందుకు?

### ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో



వాషింగ్టన్ : భారత్ వంటి ఇతర దేశాల్లో కృత్రిమ మేధ సేవల కోసం అమెరికన్ వనరులను ఉపయోగించడాన్ని ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో విమర్శించారు. చాట్‌జీపీటీ వంటి ప్లాట్‌ఫామ్‌లు అమెరికా భూభాగంపై ఇక్కడి విద్యుత్తును ఉపయోగించి పనిచేస్తున్నాయని.. కానీ, భారత్ వంటి దేశాల్లో పెద్ద సంఖ్యలో వినియోగదారులకు సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. ఓ అమెరికన్ ఛానల్‌లో వైట్ హౌస్ మాజీ ప్రధాన వ్యూహకర్త స్టీవ్ బానన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో నవారో ఈమేరకు వ్యాఖ్యలు చేశారు. "భారత్‌లో ఏఐ సేవల కోసం అమెరికన్లు ఎందుకు డబ్బులు చెల్లిస్తున్నారు? చాట్‌జీపీటీ అమెరికా గడ్డపై పనిచేస్తోంది. ఇక్కడి విద్యుత్తును ఉపయోగిస్తోంది. కానీ, భారత్, చైనా ఇలా ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో పెద్దఎత్తున వినియోగదారులకు సేవలు అందిస్తోంది" అని నవారో వ్యాఖ్యానించారు. అదే విధంగా అమెరికాలో వ్యవసాయ భూముల కొనుగోళ్లపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ సంస్థలు స్థానిక వ్యవసాయ భూములను వాస్తవ ధర కంటే పది రెట్లు ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నాయని ఆరోపించారు. ఇటువంటి ధోరణులు అమెరికాలో ఆహార ధరల పెంపునకు కారణం కావొచ్చన్నారు. అమెరికా (ఖుూా)తో వాణిజ్యం, రష్యాతో కొనసాగిస్తున్న విధానాలపై భారత్‌ను లక్ష్యంగా చేసుకుని నవారో గతంలోనూ పలు సందర్భాల్లో విమర్శలు గుప్పించారు. భారత్ అత్యధిక సుంకాలు విధించడం వల్ల అమెరికా ఉద్యోగాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. లాభం కోసమే ఆ దేశం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందని, ఉక్రెయిన్‌తో మాస్కో చేస్తున్న యుద్ధాన్ని పోషిస్తోందని నోరు పారేసుకున్నారు. భారత్ ఈ వ్యాఖ్యలను కొట్టిపారేసింది. రష్యా నుంచి తాము చమురు కొనుగోలు చేస్తోంది కేవలం ఇంధన భద్రత కోసమేనని పేర్కొంది.

## ట్రంప్ మమల్ని నట్టేట ముంచేశారు

### ఇరాన్‌లో జనాగ్రహం



ఇరాన్ : ఇరాన్ పాలకులకు వ్యతిరేకంగా గళమెత్తిన వేల మంది ఇరాన్ ప్రజలు ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో కూరుకుపోయారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమను మోసం చేశారంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌అబశ్రీశ్రీలో ప్రభుత్వ మార్పుపై గంపెడాశ పెట్టుకున్న వారు ట్రంప్ తాజా ప్రకటనతో తాము నిస్సహాయులుగా మిగిలిపోయామని ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు తమను అణచివేస్తున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి వ్యతిరేకంగా ఇరానియన్లు కొంతకాలంగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విషయం తెలిసిందే. వీరందరికీ తాను మద్దతుగా ఉంటానని ట్రంప్ ఇటీవల ప్రకటించారు. వారిపై ఈగ వాలితే తాను రంగంలోకి దిగుతానని ఇరాన్ పాలకులను హెచ్చరించారు. దీంతో, ఉద్యమకారులు రెట్టించిన ఉత్సాహంతో తమ నిరసనలను కొనసాగించారు. త్వరలో సాయం అందుతుందన్న ట్రంప్ ప్రకటనతో ప్రాణాలకు తెగించి మరీ ప్రభుత్వ దళాలకు ఎదురు నిలిచారు. కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. అయినా కూడా, ఏదోక రోజు అమెరికా సైన్యం రంగంలోకి దిగి ఖమేనీ నుంచి తమకు విముక్తి కలిగిస్తుందన్న ఆశతో ఉద్యమాన్ని కొనసాగించారు. మరోవైపు, ఇరాన్ ప్రభుత్వం మాత్రం నిరసనలపై ఉక్కుపాదం మోపింది. ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. భారీ స్థాయిలో భద్రతా దళాలను మోహరించి నిరసనలను కర్కశంగా అణచివేసింది. ఈ క్రమంలో స్నైపర్లు, మెషీన్ గన్స్‌తో కూడా ప్రభుత్వ దళాలు దాడులు జరిపాయన్న వార్తలు కలకలం రేపాయి. నిరసనకారులు మాత్రం వెనక్కి తగ్గలేదు. ప్రాణాలకు తెగించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కారు. ఇంతలో ట్రంప్ నుంచి ఊహించని ప్రకటన రావడంతో వారంతా హతాశులైపోయారు. నిరసనకారులపై ప్రతీకారం తీర్చుకోబోమని తనకు ఇరాన్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇరాన్ ప్రజలు కోరుకుంటున్నట్టు అమెరికా సైన్యం రంగంలోకి దిగదని పరోక్ష సంకేతాన్ని ఇచ్చారు. ఈ ప్రకటన ఇరాన్ జనాలకు శరాఘాతంగా మారింది. అమెరికాను నమ్ముకుని ప్రాణాలకు తెగించి చివరకు దిక్కుతోచని స్థితిలో కూరుకుపోయామని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'ఈ ఘర్షణల్లో 15 వేల మంది సమిధలయ్యారు. ఇందుకు ట్రంప్‌యే బాధ్యుడు. తాము సిద్ధంగా ఉన్నామన్న ట్రంప్ ప్రకటన చూసి వేల మంది నిరసన బాటపట్టారు. అమెరికా ప్రభుత్వం ఇరాన్ పాలకులతో ఏదో ఒప్పందం చేసుకున్నాకే మమ్మల్ని ఇలా మోసం చేసింది. ట్రంప్ ప్రకటన మమ్మల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. తమను పిచ్చోళ్లను చేసి, వాడుకుని వదిలేశారని అనేక మంది భావిస్తున్నారు. దారుణంగా మోసపోయామని ఆవేదన చెందుతున్నారు' అని టెహ్రాన్‌కు చెందిన ఓ వ్యాపారి పేర్కొన్నారు. కొందరు మాత్రం ట్రంప్ చర్యలను సమర్థించారు. ఇరాన్ ప్రభుత్వంపై పైచేయి సాధించేందుకే అమెరికా ఇలా వ్యూహాత్మకంగా వెనకడుగు వేసిందని అంటున్నారు. అయితే, ప్రస్తుతానికి మాత్రం నిరసనలకు అనుకోని బ్రేక్ పడిందని, మునుపటి ఊపు భవిష్యత్తులో మళ్లీ చూస్తామో లేదో తెలియదని నిర్వేదం వ్యక్తం చేశారు.

## అమెరికా అధ్యక్షుడి తీరుపై ఐరోపా దేశాలు విమర్శలు

వాషింగ్టన్ ః గ్రీన్‌లాండ్ విషయంలో తమ విధానాన్ని వ్యతిరేకిస్తున్న ఐరోపా దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. మొత్తం ఎనిమిది ఐరోపా దేశాలపై 10 శాతం అదనపు సుంకాలను విధించిన విషయం తెలిసిందే. తాజాగా, ట్రంప్ నిర్ణయాన్ని ఆ దేశాలు ఖండించాయి. దీనిని తప్పుడు చర్యగా యూకే ప్రధాని కీర్ స్టార్మర్ ఆరోపించారు. అలాగే, ట్రంప్ తీరు ఆమోదయోగ్యం కాదని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ వ్యాఖ్యానించారు. అంతేకాదు, దీని వల్ల చైనా, రష్యాలు ప్రయోజనం పొందుతున్నాయని ఐరోపా సమాఖ్య పేర్కొంది. ఇదిలా ఉండగా.. అమెరికా వైఖరిని వ్యతిరేకిస్తూ గ్రీన్‌లాండ్, డెన్మార్క్‌లలో భారీ ఆందోళనలు చేపట్టారు. "గ్రీన్‌లాండ్ భద్రత కోసం నాటో భాగస్వామి దేశాలుగా చర్యలు తీసుకుంటే.. టారీఫ్‌లు విధిస్తామని బెదిరింపులకు దిగడం సరికాదు.. ఈ విషయాన్ని నేరుగా అమెరికా యంత్రాంగంతో తేల్చుకుంటాం" అని బ్రిటన్ ప్రధాని స్టార్మర్ అన్నారు. "టారీఫ్‌లే కాదు ఎలాంటి బెదిరింపులకు లొంగేది లేదు" అని మెక్రాన్ "ట్రంప్ తీరుతో చైనా రష్యాలు హ్యాపీగా ఉన్నాయి.. మిత్రదేశాల మధ్య విభేదాలతో ఆదేశాలే ప్రయోజనంపొందుతాయి..సుంకాలు ఐరోపా, అమెరికాలను పేదలుగా మార్చే ప్రమాదం ఉంది.. మన ఉమ్మడి శ్రేయస్సును దెబ్బతీస్తుంది. గ్రీన్‌లాండ్ భద్రత ప్రమాదంలో ఉంటే, మేము దీనిని నాటో లోపల పరిష్కరించవచ్చు" అని ఐరోపా సమాఖ్య విదేశాంగ విధానం చీఫ్ కాజా కల్లాస్ అన్నారు. స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ సైతం తమను బ్లాక్‌మెయిల్ చేయలేరని స్పష్టం చేశారు. అంతర్జాతీయ చట్టం పరిరక్షణ విషయంలో ఈయూ ఎల్లప్పుడూ దృఢంగా ఉంటుందని కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా చెప్పారు. ట్రంప్ ప్రకటన ఆశ్చర్యానికి గురిచేసిందని డెన్మార్క్ విదేశీ వ్యవహారాల మంత్రి లార్స్ లోకే రాస్ముస్సేన్ దుయ్యబట్టారు. ఇటీవల వెనుజులాపై సైనిక చర్య చేపట్టిన అమెరికా.. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను బందీలుగా చేసుకుంది. లాటిన్ అమెరికా దేశాలతో పాటు డెన్మార్క్ అధీనంలోని ఉన్న స్వయంపాలిత దీవి గ్రీన్‌లాండ్‌అబశ్రీశ్రీను స్వాధీనం చేసుకుంటామని ట్రంప్ బెదిరింపులకు దిగుతున్నారు.

## నేటి నుంచి శబరిమల ఆలయం మూసివేత

తిరువనంతపురం: కేరళలోని శబరిమలలో సోమవారంతో ఆలయంలోకి దర్శనా)లు ముగుస్తున్నాయి. మకరవిళక్కు ఉత్సవం ముగింపు దశకు చేరడంతో నేటి రాత్రి 10 గంటల తర్వాత భక్తులను ఆలయంలోకి అనుమతించరు. రాత్రి సారంకుతికి ఊరేగింపు ఉంటుంది. ఈ సంవత్సరం మకరవిళక్కు యాత్ర సాయంత్రం పూజ తర్వాత గురుతితో ముగుస్తుంది. శబరిమల శ్రీ ధర్మశాస్తా సన్నిధానం సోమవారం వరకు భక్తుల దర్శనం కోసం తెరిచి ఉంటుంది. రాత్రి 10 గంటలకు జరగనున్న అథాళ పూజ వరకు యాత్రికులకు ప్రార్థనలు చేయడానికి అనుమతి ఉంటుంది. సాయంత్రం 6 గంటలలోపు పంబ చేరుకున్న యాత్రికులను దర్శనం కోసం సన్నిధానం వద్దకు వెళ్లడానికి అనుమతిస్తామని పోలీసులు తెలిపారు. ఆలయాన్ని పవిత్ర ఆభరణాలతో (తిరువాభరణం) అలంకరించిన తర్వాత ప్రత్యేక దర్శనం నిన్న పూర్తయింది.



పందలం కుటుంబ ప్రతినిధి పునర్థం నల్ నారాయణన్ వర్మ హాజరైన ఉచ్చ పూజ సందర్భంగా తిరువాభరణాన్ని అలంకరించారు. సాయంత్రం దీపారాధన కూడా తిరువాభరణంతో జరిగింది. ఈ పుణ్యకాలం నాటి నెయ్యాభిషేక ఆచారం ఈరోజుతో ముగుస్తుంది. నెయ్యాభిషేకం ఉదయం 10 గంటల వరకు మాత్రమే జరుగుతుంది. ఆ తర్వాత, పండళం కుటుంబ ప్రతినిధి సమక్షంలో జరిగే కలభాభిషేకానికి సన్నాహకంగా గర్భగుడి మరియు ఆలయ ప్రాంగణాన్ని కడిగి శుభ్రం చేస్తారు. తంత్రి కందరారు మహేష్ మోహనరు నేతృత్వంలో కలభ పూజ, తరువాత కలభాభిషేకం జరుగుతుంది.




# విగ్రహం బదులు వైద్య కళాశాలలు పూర్తిచేయండి



● ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించండి ● రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాజధాని ప్రాంతంలో నీరుకొండ వద్ద 3,500 టన్నుల కాంశ్య విగ్రహాన్ని 600 అడుగులతో ప్రపంచంలో కెల్లా ఎత్తైన స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహ నిర్మాణం కోసం 1750 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వినియోగించే బదులు అదే డబ్బుతో ప్రజలకు ఉపయోగపడే 7 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను స్వర్గీయ ఎన్.టి.ఆర్ పేరుతో నిర్మించి, ప్రజల అవసరాలను తీర్చి, వాళ్ల హృదయాలల్లో శాశ్వతంగా నిలిచేలా కృషి చేయాలని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, కో – కన్వీనర్లు కె.ఎస్ లక్ష్మణరావు, వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, కొరివి వినయ్ కుమార్ లు ప్రసంగించారు. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ నాడు ఋషికొండపై 500 కోట్ల రూపాయలతో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అతిపెద్ద ప్యాలెస్ నిర్మించాడని, ఆ నిధులతో 2 మెడికల్ కళాశాలలను నిర్మించవచ్చని ఎద్దేవా చేసిన చంద్రబాబు నాయుడు నేడు 1750 కోట్లతో ప్రపంచంలోకెల్లా అతి ఎత్తైన స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహ నిర్మాణానికి పూనుకున్నారని, ఈ ప్రభుత్వ నిధులతో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 7 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పూర్తి చేసి స్వర్గీయ ఎన్టీ రామారావు కు ఘనమైన నివాళులు అర్పించాలన్నారు. తమిళనాడులో ప్రభుత్వ నిధులతో ఎం.జి. ఆర్ విగ్రహాన్ని నిర్మించాలని ప్రయత్నిస్తే మద్రాసు హైకోర్టు మరియు సుప్రీంకోర్టు సైతం ఎం.జి.ఆర్ విగ్రహ నిర్మాణాన్ని తిరస్కరించాయని గుర్తు చేశారు. శాసనమండలి మాజీ సభ్యులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ నేటి కూటమి ప్రభుత్వం గత 18 నెలల్లో 3 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి ప్రతి నెలా 7వేల కోట్లకు పైగా వడ్డీలు చెల్లిస్తున్న నేపథ్యంలో ప్రజాధనాన్ని ప్రజల కనీస అవసరాలైన విద్య, వైద్య రంగాలపై వెచ్చించాలని హితవు పలికారు. 1750 కోట్ల రూపాయలతో రాష్ట్రంలోని వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్ లు, రక్షిత త్రాగునీరు, మరుగుదొడ్లు లాంటి సౌకర్యాలు కల్పించవచ్చని, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లో వసతులను మెరుగు పరచ వచ్చునని వివరించారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ నాడు స్వర్గీయ ఎన్టీ రామారావు 2 రూపాయలకే కిలో బియ్యాన్ని అందించి, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, నేడు 1750 కోట్ల రూపాయలతో పేద వర్గాల అభ్యున్నతికి తోడ్పడే విద్య, వైద్యం, ధరల స్థిరీకరణ నిధికి కేటాయించి రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తే ఎన్టీఆర్ కు ఘనమైన నివాళులు అర్పించినట్లు అవుతుందన్నారు. అక్షరాస్యతలో దేశంలోనే 36వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో స్వర్గీయ ఎన్టీఆర్ పేరుతో ప్రజా ఉద్యమంగా నిర్వహిస్తే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ ప్రసంగిస్తూ ఎన్టీఆర్ పేరు మీద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను వెనుకబడిన ప్రాంతాలలో నిర్మిస్తే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. అతి పేదరికంలో ఉన్న లక్షలాది కుటుంబాల ప్రజల జీవన ప్రమాణాలు మార్పు చేసేందుకు దోహదపడే నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన లాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు.

రైతుల ఉత్పత్తులకు తగిన కోల్డ్ స్టోరేజ్ లు, ప్రాసెసింగ్ యూనిట్లు నిర్మిస్తే రైతుల ఆదాయాలు మెరుగవుతాయని వివరించారు. మీడియా సమావేశంలో జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి ధనుంజయ రెడ్డి, స్టూడెంట్స్ యూనియన్ ఫర్ నేషన్ నేత కె. యశ్వంత్ పాల్గొని ప్రసంగించారు.

# ఎన్టీఆర్ వర్ధంతిని

## ‘తెలుగు సంస్మరణ దినం’గా పాటించాలి

**ప్రభుత్వాలకు టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ విజ్ఞప్తి**



తెలంగాణ బ్యూరో్రపతినిధి: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, సమైక్య రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ ఫ్రంట్ మాజీ చైర్మన్ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నివాళు లర్పించారు. హైదరాబాద్ నగరంలోని కూకట్పల్లి, శేరిలింగంపల్లి, కాప్రా తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జె.దశరథ్ మాట్లాడుతూఆనాటి కాంగ్రెస్ పార్టీ పాలనలో తెలుగు రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలుగు ముఖ్యమంత్రులకు గౌరవం లేకుండా వ్యవహరించారని తీవ్రంగా విమర్శించారు. బేగంపేట ఎయిర్పోర్టులో జరిగిన సంఘటనను గుర్తు చేస్తూ, అప్పటి ముఖ్యమంత్రి దళిత బిడ్డ డాక్టర్ టి.అంజయ్య ని అవమానకరంగా ప్రవర్తించిన తీరాన్ని చూసి ఎన్టీఆర్ తీవ్రంగా కలచివేశారని తెలిపారు. అదే ఎయిర్పోర్టులో సినిమా షూటింగ్ కోసం ఉన్న ఎన్టీఆర్, ఆ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన వెంటనే షూటింగ్ను రద్దు చేసి, హైదరాబాద్ రామకృష్ణ స్టూడియోలో అభిమాన సంఘాలతో అత్యవసర సమావేశం నిర్వహించారని వివరించారు. అనంతరం మార్చి 29, 1982న పాత ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద “ఇదేనా తెలుగు వారికి ఇచ్చే గౌరవం?” అంటూ తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. తదుపరి ఎన్టీఆర్ చేపట్టిన చైతన్య రథం యాత్ర ద్వారా తొమ్మిది నెలల పాటు విశ్రాంతి లేకుండా రాష్ట్రం అంతటా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాలు, తెలుగు ప్రజలపై సవతి తల్లి ప్రేమను ప్రజల ముందుకు తీసుకెళ్లారని చెప్పారు. ఫలితంగా కాంగ్రెస్ ఉద్దండులను ఓడించి చరిత్ర సృష్టించిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ నాన్–కాంగ్రెస్ పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చి, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల ఆధిపత్యానికి గట్టి సవాల్ విసిరారని తెలిపారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన ఎన్టీఆర్, ప్రధాని పదవిని కూడా తెలుగు ప్రజల అభివృద్ధి కోసమే తిరస్కరించిన మహనీయుడని గుర్తు చేశారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు, సంస్కరణలు అమలు చేసి ప్రభుత్వాన్ని నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లిన ప్రజానాయకుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు. ఎన్టీఆర్ వర్ధంతిని తెలుగు ప్రజల సంస్మరణ దినంగా అధికారికంగా పాటించాలంటూ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులకు జె.దశరథ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ముస్సిపోల్స్‌కురెడీ: అసదుద్దీన్




తెలంగాణ బ్యూరో్రపతినిధి: రాష్ట్రంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి తమ పార్టీ సిద్ధమని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెప్పారు. ఆయా ప్రాంతాల్లో పోటీ చేయడానికి ఆసక్తి గల నేతలు ఈనెల 20లోగా సంబంధిత జిల్లా బాధ్యులకు దరఖాస్తులివ్వాలని చెప్పారు. దారుల్సలాం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆయా దరఖాస్తులను పరిశీలన కోసం వెంటనే హైదరాబాద్కు పంపాలని చెప్పారు. బీజేపీతో గానీ, ఎన్డీఏతో గానీ మజ్లిస్ పొత్తు పెట్టుకోలేదన్నారు. తాము ఏ పార్టీకి బీ టీం కాదని, అకోట్ ప్రాంతంలో బీజేపీతో పొత్తు పెట్టుకున్నట్లు వచ్చిన వార్తలతో అక్కడి స్థాని క నేతలను సస్పెండ్ చేశామన్నారు. తమ పార్టీలో కార్పొరేటర్ స్థాయినేతలు విధాన నిర్ణయం తీసుకోరని తెలిపారు.

## దుబాయ్‌లో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దుబాయ్లోని ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సభ్యులు, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ చేసిన సేవలు తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని తెలిపారు. రాజకీయాలతో పాటు కళారంగంలోనూ అపూర్వమైన ఖ్యాతిని సాధించిన ఎన్టీఆర్, తెలుగు ప్రజల్లో ఆత్మగౌరవ భావనను రగిలించిన మహానేత అని కొనియాడారు.అలాగే పేదల సంక్షేమం, మహిళల అభ్యున్నతి, గ్రామీణాభివృద్ధి కోసం ఎన్టీఆర్ అమలు చేసిన పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉందని ఈ సందర్భంగా సభ్యులు సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దుబాయ్లో నివసిస్తున్న పలువురు ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, ఎన్టీఆర్కు ఘనంగా నివాళులు అర్పించారు.

# వైభవంగా చండీ హెూమం

● అధిక సంఖ్యలో భక్తులు

● ఆధ్యాత్మిక శోభతో అలరారిన అమ్మవారి దేవాలయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆదివారం, అమావాస్య పుణ్యదినం సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో చండీ హెూమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.మొత్తం 233 మంది భక్తులు నేరుగా యాగశాలలో పాల్గొని చండీ హెూమ పూజలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకున్న 91 మంది భక్తుల పేర్ల మీద అర్చకులు పరోక్షంగా ఈ చండీ హెూమ పూజలను జరిపించారు.చండీ హెూమం విశిష్టత: శత్రు బాధలు తొలగి, ఆయురారోగ్య ఐశ్వర్యాలు సిద్ధించాలని, లోకకల్యాణం కోసం అమ్మవారికి ఈ హెూమం నిర్వహించబడుతుంది. సమయం: ప్రతిరోజూ ఉదయం 8:00 గంటలకు ప్రారంభమయ్యే ఈ హెూమం, అమావాస్య వంటి పర్వదినాల్లో భక్తుల రద్దీని బట్టి ప్రత్యేకంగా నిర్వహించబడుతుంది.

# విస్తరణ పనులు పూర్తయ్యేదెన్నడో

● ముందుకు సాగని చర్లపల్లి రహదారి పనులు ● రోజూ 30 వేల మంది ప్రయాణికులతో రూ.70 లక్షల ఆదాయం

● ఎన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ పూర్తవని విస్తరణ పనులతో ప్రజల ఇక్కట్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఒకప్పుడు చర్లపల్లి స్టేషన్ చుట్టుపక్కల నివాస గృహాలు, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు తప్ప మరేవీ కనిపించేవి కావు. టెర్మినల్గా మార్చిన ఏడాది కాలంలో ఆ ప్రాంతం అనూహ్య వృద్ధిని సాధించింది. నివాస గృహాలు, రెస్టారెంట్లు, వసతి గృహాలుగా మారిపోయాయి. వందలాది మంది ఆటోవాలాలు, క్యాబ్లకు ఉపాధినిస్తోంది. ప్రయాణికులు పెరగడంతో అటు ఆర్టీసీకి, ఇటు దక్షిణ మధ్య రైల్వేకు ఆదాయం పెరుగుతోంది. అంతా బాగానే ఉన్నా టెర్మినల్కు రాకపోకలు సాగించేలా రహదారుల విస్తరణ అంశం కొలిక్కి రావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని పనులు చేపడితేనే సికింద్రాబాద్ తరహాలో ఈ స్టేషన్ అభివృద్ధి చెందే అవకాశాలు కన్పిస్తున్నాయి.

ఏటా రూ.256 కోట్ల ఆదాయం : ఎంఎంటీఎస్, ప్యాసింజర్, ఎక్స్ప్రెస్, సూపర్ఫాస్ట్ రైళ్లన్నీ కలిపి 76 ఆగుతుండగా, 26 రైళ్లు ఇక్కడి నుంచే ప్రారంభమవుతున్నాయి. ఏటా రూ.256 కోట్ల ఆదాయం వస్తోందని అధికారులు తెలిపారు. రోజూ 30 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండగా దక్షిణ మధ్య రైల్వేకి రూ.70 లక్షలు (రోజూ) ఆదాయం వస్తోంది. గూడ్స్ రైళ్ల ద్వారా రూ.48–50 కోట్లు, స్టేషన్లో ఏర్పాటు చేసిన స్లీపింగ్ పాడ్ల ద్వారా ఏటా రూ.5లక్షలు వస్తోంది.

ప్రతిపాదనలివీ :40 కిలోమీటర్ల పరిధిలో ప్రయాణికులు చర్లపల్లి స్టేషన్కు చేరుకునేలా రెండు మార్గాలున్నాయి. మహాలక్ష్మినగర్ నుంచి ఉన్న 40 అడుగుల పాతరోడ్డును 80 అడుగుల మేర, చర్లపల్లి టెర్మినల్ ముఖ ద్వారం నుంచి ఐవోసీఎల్ రోడ్డు కలుపుతూ 100 అడుగుల మరో రోడ్డు విస్తరించాలని ప్రతిపాదించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ అధికారులు సర్వేలు చేశారు. మహాలక్ష్మినగర్ రోడ్డు విస్తరణకు రూ.15కోట్ల విలువైన ఆస్తులను తొలగించాలని గుర్తించారు. ఈ మేరకు మార్కింగ్ చేశారు.

100 అడుగుల రోడ్డు విస్తరణలో 80% భూములను అటవీశాఖ నుంచి, 20% చర్లపల్లి పారిశ్రామికవాడ నుంచి సేకరించాల్సి ఉంది. ఇదే అంశంపై కేంద్ర మంత్రి కిషన్రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో స్పందించింది. రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు రూ.35 కోట్లు ఖర్చవుతాయని జీహెచ్ఎంసీ అంచనా వేసింది. స్టేషన్ ముందుభాగంలోని భూమిని సేకరించి ప్రధాన ద్వారాలు నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పార్కింగ్ కేంద్రాలు, బస్టాండు, ఆటోస్టాండ్ల నిర్మాణం చేపట్టాలని సంకల్పించింది. స్టేషన్ వెనక వైపు కొన్ని ఇళ్లను తొలగించి 80అడుగుల రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించారు.

ప్రస్తుతం ఇలా :మహాలక్ష్మినగర్ నుంచి ఉన్న 40 అడుగుల పాత రోడులో ఇళ్లు, షెడ్లు, నిర్మాణాల తొలగింపునకు కాలనీవాసులు సుముఖంగా లేరు. టెర్మినల్ ముఖద్వారం దక్షిణం వైపు రహదారి విస్తరణ కోసం ఐవోసీఎల్, బీపీసీఎల్ మధ్య ఉన్న అటవీ భూములను స్వాధీనం చేసుకోవడంతో పాటు 14 పరిశ్రమలను అక్కడి నుంచి తరలించాలని నిర్ణయించారు. భూమి అప్పగించాలని అటవీశాఖను టీజీఐఐసీ కోరగా అంగీకరించింది. గతేడాది జనవరి 4న 8.23 ఎకరాల భూమిని అటవీశాఖ అప్పగించిందని ఐలా అధికారులు తెలిపారు.

ఈ టెర్మినల్లో అన్ని సౌకర్యాలు ఉన్నా : ఈ చర్లపల్లి టెర్మనల్ భవనంలో ప్రయాణికలకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఆరు ఎస్కలేటర్లు, ఏడు లిఫ్టు, ఆరు బుకింగ్ కౌంటర్లు, పురుషులు, మహిళలకు వేర్వేరు వెయిటింగ్ హాళ్లు, హైక్లాస్ వెయిటింగ్ ఏరియా, గ్రౌండ్ ఫ్లోర్లో ఎగ్జిక్యూటివ్ లాంజ్లాంటివి ఎయిర్ పోర్టలలో ఎలాగైతే ఉంటాయో అలా వసతులను నిర్మించారు. మొదటి అంతస్తులో కెఫెటేరియా, రెస్టారెంట్, శౌచాలయాల వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

అందుకే ప్రజలు కూడా ఈ స్టేషన్కు రావడానికే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. దాంతో రహదారి పనులు పూర్తవకపోవడంతో, ఈ టెర్మినల్కు రాకపోకలు సాగించేలంటే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



# మేధావులంతా బీజేపీలో చేరుతున్నారు

● ఉన్నత విద్యావంతులు, డాక్టర్లు సైతం బీజే పీలో చేరిక ● త్వరలో జరగబోయే కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుంది

● తెలంగాణ రాష్ట్రంలో సైతం బీజేపీ రోజురోజుకు పుంజుకుంటుంది ● మెరుగైన సమాజం కోసం కేంద్రం కృషి చేస్తుంది

● భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ రూపురేఖలే మార్పు ●బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవల కొన్ని విశ్వవిద్యాలయాల్లో అఫ్జల్ గురును హీరోగా చిత్రీకరించడం, దేశ న్యాయవ్యవస్థను అవమానించడం సరైన విధానం కాదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. జేఎన్యూ వంటి సంస్థల్లో కొంతమంది ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అవహేళనకర వ్యాఖ్యలు చేయడం, ఆర్ఎస్ఎస్పై ద్వేషపూరితంగా మాట్లాడటం, దేశవిరోధ నినాదాలు వినిపించడం వంటి పరిణామాలను దేశం చూసింది. ఈ సంఘటనలు దేశభక్తులందరినీ తీవ్రంగా కలచివేసే విధంగా ఉన్నాయనీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. ఆదివారం వైద్యులు డాక్టర్ సాయి చంద్ర నాయకత్వంలో వివిధ రంగాలకు చెందిన డాక్టర్లు, ఫిజియోథెరపిస్టులు, పారామెడికల్ నిపుణులు, ఫార్మాస్యూటికల్ రంగంలో పనిచేస్తున్న అనేక మంది ప్రముఖులు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు సమక్షంలో ప్రముఖ డాక్టర్ సాయి చంద్ భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బిజెపి రంగా రెడ్డి(పట్టణ) జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి, మేడ్చల్(పట్టణ) జిల్లా కన్వీనర్ డాక్టర్ మల్లారెడ్డి, మాధవరం కాంతారావు, డా. రాజశేఖర్ రెడ్డి, శాసనసభ్యులు గువ్వల బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ భారత రాజకీయాల్లో చదువుకున్నవారు, మేధావులు, విద్యావంతులు ముందుకు రావాల్సిన అవసరం ఎంతో ఉంది. గతంలో రాజకీయాలు అంటే కేవలం డబ్బు ఉన్నవారో, అంగబలం లేదా క్రిమినల్ బ్యాక్గ్రౌండ్ ఉన్నవారో మాత్రమే వస్తారని భావించేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోందన్నారు. ప్రత్యేకంగా నేటి యువత -- నెక్స్ట్ జనరేషన్, జన్జీ -- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వానికి, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులవుతున్నారన్నారు. దేశాన్ని కాపాడగల నాయకుడు ఎవరు? దేశ సమస్యలను పరిష్కరించగల పార్టీ ఏది? దేశద్రోహ శక్తులు ఎందుకు పెరుగుతున్నాయి? వాటిని ఎలా ఎదుర్కోవాలి? ఈ ప్రశ్నలపై యువతలో స్పష్టమైన ఆలోచన పెరిగిందన్నారు.ఈ విధమైన దేశవిరోధి శక్తులను ఎదుర్కోవాలంటే దేశాన్ని ప్రేమించే, సమాజం పట్ల బాధ్యత కలిగిన చదువుకున్నవారు కూడా ఒక సంఘటిత శక్తిగా మారాల్సిన అవసరం ఉంది. అందుకే నేడు మేధావులు, విద్యావంతులు రాజకీయాల్లోకి రావడం ఒక సానుకూలమైన, ఆశాజనకమైన పరిణామంగా దేశం చూస్తోందన్నారు.ఇటీవలి కాలంలో యువ నాయకులు, విద్యావంతులు, రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా భారతీయ జనతా పార్టీలో చేరుతూ దేశసేవలో భాగస్వాములు అవుతున్నారు. బీహార్లో అతి తక్కువ వయసులో ఎమ్మెల్యేగా గెలిచిన యువ నాయకులు కూడా బీజేపీలో చేరడరౌరాజకీయాల్లోకి వస్తున్న నూతన తరానికి స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రోజే స్పష్టంగా పిలుపునిచ్చాను.... మహిళలు, యువత, మేధావులు పెద్ద సంఖ్యలో భారతీయ జనతా పార్టీలో చేరాలి. తెలంగాణలో ఒక కొత్త రాజకీయ సంస్కృతిని తీసుకురావాలి. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలి అనే సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన పార్టీలు ప్రజలకు విధానాలు చూపించలేక, బూతుల రాజకీయాలతోనే కాలం గడుపుతున్నాయి. ఒకరు “ప్యాంట్ విప్పుతా” అంటారు, మరొకరు “తోలు తీస్తా” అంటారు. ఈ రకమైన భాష, ఈ రకమైన రాజకీయాలు రాబోయే తరానికి తీవ్రంగా ప్రమాదకరమైనవన్నారు.రాజకీయాలు అంటే వ్యక్తిగత దూషణలు కాదు, కొట్టుకోవడాలు కాదు. రాజకీయాలకు ఒక గౌరవం ఉండాలి, ఒక విలువ ఉండాలి. ప్రజల సమస్యలపై మాట్లాడే పరిపక్వత ఉండాలి. ఆ మార్పు రావాలంటే మేధావులు, చదువుకున్నవారు రాజకీయాల్లోకి రావాల్సిందేనన్నారు. రాజకీయాల్లోకి రావడం అంటే అందరికీ టికెట్లు ఇవ్వడమే కాదు. దేశం పట్ల, సమాజం పట్ల బాధ్యత, సామాజిక స్పృహ, రాజకీయ అవగాహన ఉంటే అటువంటి వారి భాగస్వామ్యం దేశ నిర్మాణానికి తప్పకుండా ఉపయోగపడుతుందన్నారు. దేశాన్ని శక్తివంతంగా చేయాలంటే, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే, భారత్ను ఒక జాతీయ శక్తిగా నిలబెట్టాలంటే మేధావులు భారతీయ జనతా పార్టీకి అండగా నిలవాల్సిన అవసరం ఉంది. అందుకే ఈరోజు డాక్టర్లు, ఫిజియోథెరపిస్టులు, పారామెడికల్ రంగంలో పనిచేస్తున్నవారు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరడం ఎంతో శుభపరిణామంగా భావిస్తున్నా అని అన్నారు. రాబోయే రోజుల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో కూడా మీ అందరి సహకారంతో హైదరాబాద్లో బీజేపీ మేయర్ను గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉంది. మజ్లిస్ పార్టీని రాజకీయంగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

దేశం ఎదుర్కొంటున్న ప్రమాదం ఎంఐఎం కేవలం తెలంగాణకో లేదా హైదరాబాద్కో మాత్రమే పరిమితం కాదు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అయితే రాబోయే రోజుల్లో ఈ పరిస్థితి తప్పకుండా మారుతుంది. కర్ణాటకలో కూడా బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తుంది. దేశం మొత్తం క్రమంగా కాషాయం వైపు సాగుతోందన్నారు. ఈ మార్పునకు నాంది పలకాల్సింది మేధావులే. తెలంగాణ రాజకీయాల్లో గుణాత్మకమైన మార్పు తీసుకురావాల్సిన బాధ్యత మీ అందరిదే.

ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి కృషి చేసిన డాక్టర్ సాయి చంద్ర మల్లాది కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# తుని, పల్నాడు ఘటనల వెనుక వైసీపీ గూండాలు

● రప్పా..రప్పా... అని జగన్ అంటుంటే రెచ్చిపోతున్న వైసీపీ బ్యాచ్ ● పండగపూట రాష్ట్రంలో దాడులు, అలజడులు ● అధికారం కోసం జగన్ హత్య, శవ రాజకీయాలు

● దాడులకు, దౌర్జన్యాలకు తెగబడితే ఉక్కుపాదంతో అణిచివేస్తాం : మంత్రి సవిత



జగన్ పై మంత్రి సవిత ఫైర్ పెనుకొండ శ్రీసత్యసాయి :జగన్ ప్రోద్బలంతోనే వైసీపీ గూండాలు రెచ్చిపోతున్నారని, పండగపూట తుని, పల్నాడులో జరిగిన హత్యలకు ఆయన వ్యాఖ్యలే కారణమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. సంక్రాంతి పండుగను ప్రజలంతా ఆనందోత్సవాలతో జరుపుకుంటుంటే, వైసీపీ గూండాలు మాత్రం రప్పా...రప్పా...అంటూ రాష్ట్రంలో దాడులకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. పల్నాడులో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణను కూలాలకు ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. తుని నియోజక వర్గం కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను అతి కిరాతికంగా హత్య చేశారన్నారు. దాడులకు, హత్యలకు పాల్పడేవారిని ఉక్కుపాదంతో అణిచి వేస్తామని మంత్రి హెచ్చరించారు. ఆదివారం పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. అధికారం కోల్పోవడంతో జగన్ మతిభ్రమి ఒచిందన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని, ప్రజలు ఆనందోత్సవాలతో సంక్రాంతి జరుపుకోవడాన్ని చూసి ఓర్వలేక పోతు న్నాడన్నారు. హత్య రాజకీయాలకు, శవ రాజకీయాలకు తెర లేపి, వైసీపీ గూండాలతో రాష్ట్రంలో అలజడులు సృష్టించడానికి కుట్ర పన్నాడని జగన్ పై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా, రప్పా... రప్పా...అని బెదిరించినా రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని మరింత పరుగులు పెట్టిస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

కులాల మధ్య కొట్లాటకు జగన్ కుట్ర : పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెలి గ్రామంలో ఇద్దరు దళిత యువకులు కత్తులతో ఘర్షణ జరిగి ఒక వ్యక్తి మృతి చెందాడని మంత్రి సవిత తెలిపారు. ఈ ఘటన బాధాకరమన్నారు. ఈ ఘటనపై జగన్ శవ రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత జరిగిన ఘర్షణను కులాలకు ఆపాదిస్తూ, కొట్లాటకు జగన్ కుట్ర పన్నుతున్నాడని మండిపడ్డారు. ఆయనకు మొదటి నుంచి శవ రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందన్నారు. తండ్రి శవంతోనే సీఎం కుర్చీ కోసం పాకులాడని ఘనుడని విమర్శించారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలోనూ, పల్నాడు జిల్లాలోనూ రక్తం ఏరులై పారిందన్నారు. ఎందరో ఎస్సీలను, బీసీలను, టీడీపీ నాయకులను హత్య చేశారన్నారు. బీసీలైన అమర్నాథ్ గౌడ్, తోట చంద్రయ్య హత్య చేయడంతో పాటు మాస్క్ అడిగిన పాపానికి దళిత వైద్యులు సుధాకర్ పై పిచ్చోడు ముద్ర వేసి ఏవిధంగా ప్రాణం తీసుకునే ఏవిధంగా వేధించారో ప్రజలందరికీ తెలుసన్నారు. దళిత డ్రైవర్ ను చంపిన డోర్ డెలివరీ చేసిన ఘటనలను ఎవరూ మరిచిపోలేదన్నారు.

జగన్ ప్రోద్బలంతోనే దాడులు : రప్పా...రప్పా... నరుకుతామంటూ జగన్ సహ వైసీపీ పెద్దలు బహిరంగంగానే అంటుండడంతో ఆ పార్టీ గూండాలు రెచ్చిపోతున్నారు. రాష్ట్రమంతటా సంక్రాంతి సంబరాలు జరుగుతుంటే, జగన్ ప్రోద్బలంతో వైసీపీ గూండాలు కత్తులతో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు దిగుతున్నారు.తుని నియోజక వర్గం కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను అతి కిరాతికంగా హత్య చేశారన్నారు. దాడులకు, హత్యలకు పాల్పడేవారిని ఉక్కుపాదంతో అణిచి వేస్తామని మంత్రి హెచ్చరించారు. ఆదివారం పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. అధికారం కోల్పోవడంతో జగన్ మతిభ్రమి ఒచిందన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని, ప్రజలు ఆనందోత్సవాలతో సంక్రాంతి జరుపుకోవడాన్ని చూసి ఓర్వలేక పోతు న్నాడన్నారు. హత్య రాజకీయాలకు, శవ రాజకీయాలకు తెర లేపి, వైసీపీ గూండాలతో రాష్ట్రంలో అలజడులు సృష్టించడానికి కుట్ర పన్నాడని జగన్ పై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.బీసీలైన అమర్నాథ్ గౌడ్, తోట చంద్రయ్య హత్య చేయడంతో పాటు మాస్క్ అడిగిన పాపానికి దళిత వైద్యులు సుధాకర్ పై పిచ్చోడు ముద్ర వేసి ఏవిధంగా ప్రాణం తీసుకునే ఏవిధంగా వేధించారో ప్రజలందరికీ తెలుసన్నారు. దళిత డ్రైవర్ ను చంపిన డోర్ డెలివరీ చేసిన ఘటనలను ఎవరూ మరిచిపోలేదన్నారు. గత రెండు మూడ్రోజుల నుంచి రాష్ట్రంలో జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనమన్నారు. తుని నియోజక వర్గం కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అలజడులు, దాడులు, హత్యలకు రప్పా...రప్పా... అంటే తప్పేంటి అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలే పరోక్షంగా కారణమయ్యాయన్నారు. దాడులకు, హత్యలకు పాల్పడేవారిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని మంత్రి హెచ్చరించారు.

## జనాభా దామాషా మేరకు బీసీలకు రిజర్వేషన్లను ఇవ్వాలి

● మోడీ-బాబులు చరితార్థులు కావాలి

●రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు కేసన శంకరరావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఎస్సీ-ఎస్టీలతో పాటు ఓసీలకు కూడా వారి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లిచ్చి అమలు జరుపుతున్న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు,బీసీలకు కూడా వారి దామాషా మేరకు రిజర్వేషన్లిచ్చి, మోడీ-బాబులు చరిత్ర పుటలలో చిరస్థాయిగా నిలిచిపోవాలని,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు.ఈరోజు స్థానికంగా జరిగిన మీడియా సమావేశంలో ఆ మేరకు ఆకాంక్షించారు.ఇంకా వారు తెలంగాణలో స్థానిక సంస్థలకు 42 శాతం గాని, ఏపీ కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానమైన చట్టసభలు- స్థానిక సంస్థలలో బీసీలకు 33-34 శాతాల రిజర్వేషన్లు అమలు జరపాలన్నా,ముందుగా సుప్రీం 50 శాతం పరిమితిని రద్దు పరచాలన్నారు. ఏనాడూ ఆధిపత్య వర్గాల వారు రోడ్డెక్కి అడక్కుండానే- వారిలో రెండు మూడు శాతం కూడా లేని పేదల కంటూ 103వ రాజ్యాంగ సవరణ చేసి మరీ,ఈ. డబ్ల్యూ.ఎస్ పేరిట 10 శాతం రిజర్వేషన్లు కేటాయించారన్నారు. అలాంటప్పుడు బీసీ రిజర్వేషన్ల కోసం కూడా రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం మించి ఎంతైనా రాష్ట్రాలు పెంచుకునేలా కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలన్నారు. అలా పెంచిన రిజర్వేషన్లకు శాశ్వత రాజ్యాంగ రక్షణ కల్పించేలా,తమిళనాడు తరహాలో షెడ్యూల్-9 లో చేర్చాలన్నారు. అందుకు ముందుగా ఈసారి జాతీయస్థాయిలో జనగణనతో పాటు జరిగే కుల గణనను సమగ్రంగా రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ ద్వారా నిర్దిష్ట మార్గదర్శకాలతో జరిపించాలన్నారు. ఈ మొత్తం ప్రక్రియ విజయవంతంగా పూర్తై బీసీలకు సామాజిక న్యాయం సక్రమంగా అందాలంటే,నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి-బీసీల పార్టీగా పేరొందిన తెలుగుదేశం పార్టీ అధినేతగా చంద్రబాబు నాయుడు వల్లనే అవుతుందని యావత్ బీసీ సమాజం భావిస్తుందన్నారు. కేంద్ర- రాష్ట్రాలలో డబుల్ ఇంజన్ సర్కార్లే ఉన్నందున,తప్పక బీసీ రిజర్వేషన్ల పెంపుపై పార్లమెంటులో సమగ్ర చట్టం చేసేలా మోడీని ఒప్పించాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఆ విధంగా బీసీల సాధికారితకు కృషిచేసి, బాబు-మోడీలు చరితార్థులు కావాలని శంకరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా ఈ సమావేశంలో పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

కలర్స్

LIFE IS A RAINBOW

# బహుమతిగా మారుతున్న నోబెల్




## అమ్ముకున్న వారు కొందరు... వేలం వేసిన వారు మరి కొందరు

## మారియా కొరీనా మచాడో నిర్ణయంపై సర్వత్రా చర్చ

**ప్రపంచంలో అత్యున్నత గౌరవంగా భావించే పురస్కారం ఏదైనా ఉందంటే అది నోబెల్ ప్రైజ్. ఒకసారి ఆ పేరు జీవితానికి అతుక్కుంటే, ఆ వ్యక్తి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాడు. శాస్త్రం, సాహిత్యం, శాంతి, ఆర్థికం... ఏ రంగమైనా సరే.. నోబెల్ అందుకోవడం అంటే వ్యక్తిగత విజయానికి మించి మానవాళికి చేసిన సేవలకు గుర్తింపు. కానీ అలాంటి పురస్కారం ఇప్పుడు మరోసారి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కారణం.. వెనెజువెలా విపక్ష నేత మారియా కొరీనా మచాడో చేసిన ఒక నిర్ణయం ఈక్రమంలోనే చరిత్రలో వేలం వేసిన, బహుమతులుగా అందించిన, అమ్మివేసిన సందర్భాల గురించి ఓ సారి పరికిస్తే....**

అమెరికా పర్యటనలో ఉన్న మచాడో... తనకు దక్కిన నోబెల్ పురస్కారాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు బహుమతిగా అందించారు. వెనెజువెలా ప్రజల స్వేచ్ఛ కోసం ట్రంప్ చేసిన ప్రయత్నాలకు గుర్తింపుగా ఈ అవార్డును ఇస్తున్నానని ఆమె వ్యాఖ్యానించారు. ఈ సంఘటన వెంటనే రాజకీయంగానే కాదు, నైతికంగా కూడా తీవ్ర చర్చకు దారి తీసింది. "నోబెల్‌ను ఇలా ఇచ్చేయొచ్చా?" అనే ప్రశ్న ప్రపంచవ్యాప్తంగా వినిపించింది.




**చరిత్రలో ఇలా..**

అయితే, చరిత్రలో నోబెల్ పురస్కారాన్ని "వదిలేసిన" ఘటనలు లేవా అంటే... ఉన్నాయి. చాలానే ఉన్నాయి. కానీ అవన్నీ గౌరవాన్ని తాకట్టు పెట్టినవి కాదు – చాలా సందర్భాల్లో మానవతా కోణంతో చేసిన నిర్ణయాలే.

**అరుదైన ఘట్టం..**

1962లో అమెరికా శాస్త్రవేత్త జేమ్స్ డి.వాట్సన్ వైద్యశాస్త్రంలో నోబెల్ అందుకున్నారు. అయితే, శాస్త్రీయ పరిశోధనల కోసం విరాళాలు సేకరించే క్రమంలో ఆ పురస్కారాన్ని ఆయన విక్రయించగా.. రష్యాకు చెందిన బిలియనీర్ అలిషెర్ ఉస్మనోవ్ కొనుగోలు చేశారు. ఆ పురస్కారాన్ని అలిషెర్ తన వద్ద ఉంచుకోకుండా తిరిగి వాట్సన్‌కే ఇచ్చేశారు ఈ అవార్డు శాస్త్రవేత్త వద్ద ఉండటమే సరైందని నాడు బిలియనీర్ అన్నారు.

**ఫిన్‌లాండ్ ప్రజల కోసం**

1939లో సోవియెట్ యూనియన్ ఫిన్‌లాండ్‌ను ఆక్రమించింది. ఆ సమయంలో ఫిన్‌లాండ్ ప్రజల కోసం విరాళాలు సేకరించేందుకు డెన్మార్క్ శాస్త్రవేత్తలు నీల్స్ బోర్, ఆగస్ట్ క్రోగ్ తమ నోబెల్ పురస్కారాలను వేలం వేశారు. ఈ వేలంలో అవార్డు కొనుక్కున్నవారు కొంతకాలం తర్వాత డెన్మార్క్ మ్యూజియంలకు వాటిని ఇచ్చేశారు.నీల్స్ బోర్ కుమారుడు ఆగే బోర్ కూడా 1975లో ఫిజిక్స్‌లో నోబెల్ అందుకున్నారు. దాన్ని 2011లో వేలం వేశారు. అయితే, 2019లో ఆయనకు మరోసారి నోబెల్ దక్కడం విశేషం.

**ఉక్రెయిన్ యుద్ధ శరణార్థుల కోసం**

2021లో నోబెల్ శాంతి బహుమతి అందుకున్న రష్యా జర్నలిస్టు దిమిత్రి మురటోవ్ తన మెడల్‌ను వేలం వేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. ఆ వేలంలో ఆ మెడల్‌కు రికార్డు స్థాయిలో 103.5 మిలియన్ డాలర్లు లభించాయి. ఆ మొత్తాన్ని ఆయన ఒక్క రూపాయి కూడా తన కోసం వినియోగించుకోకుండా... ఉక్రెయిన్ యుద్ధ శరణార్థుల చిన్నారుల కోసం యునిసెఫ్‌కు విరాళంగా అందించారు. ఇది నోబెల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన వేలంగా నిలిచింది.

**బహుమతిగా**

నాజీ సానుభూతిపరుడైన నార్వే రచయిత నట్ హామ్సన్‌కు 1920లో నోబెల్ సాహిత్య పురస్కారం దక్కింది. దాన్ని ఆయన రెండో ప్రపంచ యుద్ధం సమయంలో నాజీ జర్మనీ మంత్రి జోసెఫ్‌కు బహుమతిగా ఇచ్చేశారు.

**వేలంలో**

అమెరికా శాస్త్రవేత్త జాన్ నాష్ ఆర్థికశాస్త్రంలో నోబెల్ తీసుకున్నారు. ఆ అవార్డును 2019లో క్రిస్టీస్ ఆక్షన్ సంస్థ వేలం వేయగా.. 7,35,000 డాలర్లు పలికింది. ఈ మొత్తాన్ని జాన్ నాష్ పేరిట ఏర్పాటుచేసిన ట్రస్ట్‌కు ఇచ్చేశారు.

**ప్రజలకు సాయం కోసం..**

ఇక రెండో ప్రపంచ యుద్ధ కాలంలో డెన్మార్క్‌కు చెందిన శాస్త్రవేత్తలు నీల్స్ బోర్, ఆగస్ట్ క్రోగ్... ఫిన్‌లాండ్ ప్రజలకు సాయం చేయాలనే ఉద్దేశంతో తమ నోబెల్ పురస్కారాలను వేలం వేశారు. యుద్ధం ముగిసిన తర్వాత వాటిని మ్యూజియంలకు అందించారు. నీల్స్ బోర్ కుమారుడు ఆగే బోర్ కూడా నోబెల్ విజేతే. ఆయన అవార్డూ వేలానికి వెళ్లింది – కానీ గౌరవం మాత్రం ఎక్కడా తగ్గలేదు.

**అత్యంత వివాదస్పదం..**

అయితే, ప్రతి ఘటన మానవతా కోణంతోనే జరిగిందా అంటే కాదు. నాజీ భావజాలానికి మద్దతు తెలిపిన నార్వే రచయిత నట్ హామ్సన్... తన నోబెల్ సాహిత్య పురస్కారాన్ని రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీ జర్మనీ మంత్రి జోసెఫ్ గోబెల్స్‌కు బహుమతిగా ఇచ్చారు. ఈ ఘటన నోబెల్ చరిత్రలో అత్యంత వివాదాస్పద అధ్యాయంగా నిలిచింది.

**ఆ విషయం మాత్రం ఎప్పటికి మారదు**

ఇప్పుడు మారియా కొరీనా మచాడో వ్యవహారంలోనూ అదే ప్రశ్న ఎదురవుతోంది. ఇది గౌరవానికి సంకేతమా? లేక రాజకీయ ప్రకటననా?. నోబెల్ కమిటీ స్పష్టంగా చెప్పింది ఒక్కటే.. నోబెల్ ఇవ్వడం, తీసుకోవడం, తిరిగి ఇచ్చేయడం వ్యక్తిగత చర్య కావొచ్చు... కానీ చరిత్రలో ఆ పురస్కారం ఎవరిది అన్నది మాత్రం ఎప్పటికీ మారదు. అంతిమంగా చెప్పాలంటే నోబెల్ ఒక మెడల్ కాదు... ఒక రీవీ. దాన్ని చేతులారా ఇచ్చేయొచ్చు, వేలం వేయొచ్చు, దానం చేయొచ్చు. కానీ ఆ గౌరవాన్ని చరిత్ర నుంచి తొలగించటం మాత్రం ఎవరి వల్లా కాదు.

**నోబెల్ కమిటీ స్పందన**

ఈ పరిణామాలపై నోబెల్ కమిటీ కూడా స్పందించింది. ఇలా తన పుర స్కారాన్ని మరొకరికి ఇవ్వడం చట్టబద్ధం కాదని స్పష్టంచేసింది. నార్వే నోబెల్ ఇనిస్టిట్యూట్, నోబెల్ కమిటీ నిబంధనల ప్రకారం.. ఒకసారి నోబెల్ ప్రకటిం చిన తర్వాత.. దాని రద్దు, బదిలీ చేయడం లేదా ఇతరులతో పంచుకోవడం కుదరదు. అయితే గ్రహీతలు తమ మెడల్ లేదా నగదు బహుమతిని ఏదైనా చేసుకునే స్వేచ్ఛ ఉంటుంది. కాఅవార్డు మెడల్ లేదా నగదు బహుమతిని వ్యక్తిగతంగా ఏం చేసినా... నోబెల్ లారియేట్ హోదా మాత్రం ఎప్పటికీ మొదట అవార్డు పొందిన వ్యక్తికే చెందుతుందని తేల్చి చెప్పింది.

**నిబంధనల ప్రకారం..**

నార్వే నోబెల్ ఇనిస్టిట్యూట్ వెంటనే స్పందించింది. నోబెల్ కమిటీ నిబంధనల ప్రకారం – ఒకసారి నోబెల్ పురస్కారం ప్రకటించిన తర్వాత దాన్ని రద్దు చేయడం, బదిలీ చేయడం లేదా మరొకరికి అధికారికంగా ఇవ్వడం చట్టబద్ధం కాదు అని స్పష్టం చేసింది.

**నోబెల్ బహుమతి చరిత్ర**

నోబెల్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. స్వీడన్‌కు చెందిన సైంటిస్ట్ ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతీ సంవత్సరం ఈ నోబెల్ పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించారు. ఆయన జ్ఞప కార్థం ఆల్ఫ్రెడ్ నోబెల్ ట్రస్ట్ ద్వారా 1901 నుంచి ఈ నోబెల్ బహుమతులను ప్రకటించి అందిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మానవజాతి కోసం విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలను ఈ నోబెల్ పురస్కారంతో సత్కరిస్తున్నారు. ఇక ఈ నోబెల్ పురస్కారం దక్కించుకున్న గ్రహీతలకు 11 లక్షల స్వీడిష్ క్రోనర్ (10 లక్షల డాలర్లు అంటే మన భారత కరెన్సీలో సుమారు రూ. 8.33 కోట్లు )నగదు అందుతుంది.

**మొత్తం 6 రంగాల్లో విజేతలు**

ఇక ఈ నోబెల్ బహుమతులను మొత్తం ఆరు విభాగాల్లో ప్రకటిస్తున్నారు. మెడిసిన్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, లిటరేచర్, శాంతి, ఎకనామిక్స్ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా అద్భుత కృషి చేసిన వారికి ఏటా ఈ బహుమతులను ప్రదానం చేస్తున్నారు. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజున అంటే డిసెంబర్ 10వ తేదీన విజేతలకు ఈ నోబెల్ పురస్కారాలను అందజేస్తారు. నోబెల్ బహుమతులు గెలుచుకున్నవారికి పురస్కారంతోపాటు బంగారు పతకం, డిప్లొమా సర్టిఫికెట్‌ను కూడా అందజేస్తారు.

**మొట్టమొదటిసారిగా**

ఇక నోబెల్ శాంతి బహుమతి పతకాన్ని నార్వేజియన్ శిల్పి గుస్తాన్ విజెలాండఖ.. స్వీడిష్‌కి చెందిన ఎరిక్ లిండ్‌బర్గ్ సహకారంతో తయారు చేశారు. దీన్ని మొట్టమొదటిసారిగా 1902లో అవార్డు ప్రదానోత్సవానికి ఉపయోగించారు. మొదట ఈ పతకాన్ని 23 క్యారెట్ల బంగారంతో తయారు చేసేవారు. దాని బరువు 192 గ్రాములుగా ఉండేది. కానీ ఆ తర్వాత.. 1980లో దానికి కొన్ని మార్పులు చేశారు. 18 క్యారెట్ల బంగారంతో పతకాన్ని తయారు చేయడం ప్రారంభించారు. ఇక దాని బరువును 192 గ్రాముల నుంచి 196 గ్రాములకు పెంచారు. దాని వ్యాసం 6.6 సెంటీమీటర్లుగా ఉంటుంది. ఇక ఆ పతకం ముందు భాగంలో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ బొమ్మను చెక్కి ఉంచుతారు. ఆ బొమ్మ చుట్టూ నోబెల్ పేరు.. ఇతర వివరాలను పొందుపరుస్తారు. ఇక దాని వెనుక భాగంలో ముగ్గురు వ్యక్తులు హగ్ చేసుకుంటున్నట్లు ఉంటుంది.

వెంకటేశ్వర దాస్ సూర్య కల్చ రల్ రిపోర్టర్‌ం
– విశాఖపట్నం – 99892 65111

## నోబెల్ చరిత్రలో క్యూరీల మైలురాళ్లు



1903లో ప్రకటించిన నోబెల్ పురస్కారాల్లో భౌతిక శాస్త్రం విభాగంలో మేరీ క్యూరీ, పియరీ క్యూరీ పేర్లను విజేతలుగా ప్రకటించారు. వీరిద్దరూ రేడియేషన్‌పై చేసిన మార్గదర్శక పరిశోధనలకు గాను హెన్రీ బెకెరెల్‌తో కలిసి ఈ నోబెల్ బహుమతిని పంచుకున్నారు. 1911లో రసాయన శాస్త్రం విభాగంలో మరోసారి మేరీ క్యూరీకి నోబెల్ బహుమతి దక్కింది. రేడియం, పోలోనియం మూలకాలను కనుగొన్నందుకు గానూ మేడం క్యూరీకి ఈ పురస్కారం లభించింది. ఇక రెండు వేర్వేరు సైన్స్ విభాగాల్లో రెండు నోబెల్ ప్రైజ్‌లు గెలుచుకున్న ప్రపంచంలోనే మొదటి వ్యక్తిగా మేరీ క్యూరీ నిలిచారు. ఈ రికార్డు ఇప్పటికీ అలాగే కొనసాగుతుండటం గమనార్హం. 1935లో వెల్లడించిన నోబెల్ బహుమతుల్లో రసాయన శాస్త్రం విభాగంలో మేడం క్యూరీ కుమార్తె, అల్లుడు.. ఇరీన్ జోలియట్ క్యూరీ, ఫ్రెడరిక్ జోలియట్ క్యూరీలు పురస్కారాన్ని అందుకున్నారు. కృత్రిమ రేడియోధార్మికతను సృష్టించినందుకు.. క్యూరీ జంటకు నోబెల్ వరించింది. ఈ కృత్రిమ రేడియోధార్మికత ఆధునిక అణు వైద్యానికి పునాదులు వేయడం గమనార్హం.

## మహాత్మాగాంధీకి నోబెల్ దక్కకపోవడానికి కారణాలు



నోబెల్ శాంతి బహుమతి కోసం ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 5 సార్లు గాంధీజీ నామినేట్ అయినప్పటికీ.. ఆయన నామినేషన్లను నోబెల్ కమిటీ తిరస్కరించడానికి పలు కారణాలు ఉన్నాయి. మహాత్మాగాంధీ జీవితంలోని వివిధ దశల్లోని రాజకీయ పరిస్థితులు, నోబెల్ కమిటీ సభ్యుల రకరకాల అభిప్రాయాల కారణంగా ఆయన ఆ అదృష్టానికి నోచుకోలేకపోయారు.

**మొట్టమొదట 1937లో నోబెల్‌కు గాంధీ నామినేట్ :** నార్వేజియన్ పార్లమెంట్ సభ్యుడు ఓలే కొల్‌బ్యార్న్‌సెన్ 1937లో.. నోబెల్ శాంతి బహుమతికి మహాత్మా గాంధీని నామినేట్ చేశారు. అయితే నోబెల్ కమిటీ సలహాదారు అయిన ప్రొఫెసర్ జాకబ్ వార్మ్ ముల్లర్.. గాంధీజీని ప్రశంసించినప్పటికీ.. ఆయన అనుసరించిన విధానాల్లో తీవ్రమైన మలుపులు ఉంటాయని విమర్శలు చేశారు. గాంధీజీ తరచూ క్రీస్తులా కనిపిస్తారని.. కానీ అకస్మాత్తుగా ఒక సాధారణ రాజకీయ నాయకుడిగా మారిపోతారని పేర్కొంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. గాంధీజీ స్వాతంత్ర్య సమరయోధుడు, నియంత, ఆదర్శవాది, జాతీయవాది వంటి పాత్రల మధ్య వైరుధ్యం ఉందని జాకబ్ వార్మ్ ముల్లర్ పేర్కొన్నారు.

**1947లో భారత్–పాక్ వివాదం :** 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం, దేశ విభజన తర్వాత మహాత్మాగాంధీ మరోసారి నోబెల్ శాంతి బహుమతి విజేతల షార్ట్‌లిస్ట్‌లోకి వచ్చారు. అయితే ఆ సమయంలో నోబెల్ కమిటీ సభ్యులు.. భారత్–పాకిస్తాన్ సంఘర్షణను పరిగణలోకి తీసుకున్నారు. భారత్ పాక్ యుద్ధంలో గాంధీజీ భారత్‌కు బలంగా కట్టుబడి ఉన్నారని మార్టిన్ ట్రాన్మే సహా పలువురు సభ్యులు వాదించారు. అంతేకాకుండా అంతకుముందు జరిగిన ఒక ప్రార్థనా సమావేశంలో గాంధీ యుద్ధాన్ని స్థిరంగా తిరస్కరించే వైఖరిని వదులుకున్నట్లు సూచించారనే అంశాన్ని కమిటీ సభ్యులు గట్టిగా లేవనెత్తారు. ఈ క్రమంలోనే ఐదుగురు సభ్యుల ప్యానెల్‌లో ముగ్గురు సభ్యులు గాంధీజీకి నోబెల్ శాంతి బహుమతి ఇచ్చేందుకు వ్యతిరేకించడంతో.. 1947 ఏడాదికి క్వేకర్స్‌కు ఇవ్వాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.

**1948లో మరణానంతరం తిరస్కరణ :** ఇక 1948 జనవరిలో గాంధీజీ నోబెల్ శాంతి బహుమతికి చివరిసారి నామినేట్ అయ్యారు. కానీ.. ఆ ఏడాదిలో నామినేషన్ల గడువు ముగియడానికి కేవలం 2 రోజుల ముందు అంటే.. 1948 జనవరి 30వ తేదీన ఆయన గాడ్సే చేతిలో హత్యకు గురయ్యారు. నోబెల్ కమిటీ నియమం ప్రకారం.. విజేతను ప్రకటించిన తర్వాత ఆ వ్యక్తి మరణిస్తే తప్ప.. మరణానంతరం అవార్డు ఇవ్వడానికి వీలు లేదు. ఈ కారణంగానే జీవించి ఉన్న అభ్యర్థి ఎవరూ లేరని పేర్కొంటూ.. 1948 నోబెల్ శాంతి బహుమతిని ఎవరికీ ప్రకటించకుండా నిలిపివేశారు. దీంతో అన్నిసార్లు నోబెల్ శాంతి బహుమతి చేతి దాకా వచ్చినట్లే వచ్చి గాంధీజీకి దక్కకుండా పోయింది.

**1989లో విచారం వ్యక్తం చేసిన కమిటీ :** 1989 నోబెల్ శాంతి బహుమతి.. టిబెటన్ ఆధ్యాత్మిక నాయకుడు దలైలామాకు వరించింది. అయితే ఆ సమయంలో.. నోబెల్ శాంతి బహుమతిని గాంధీకి ఇవ్వకపోవడంపై నోబెల్ కమిటీ సభ్యులు విచారం వ్యక్తం చేశారు. ఆ అత్యున్నత పురస్కారం.. మహాత్మా గాంధీ జ్ఞాపకార్థం ఒక నివాళిలో భాగమని పేర్కొన్నారు.

# కళ్లు చెదిరే క్యాచ్ అందుకున్న వైభవ్

**బ్యాటింగే కాదు ఫీల్డింగ్లోనూ మనోడు చిచ్చరపిడుగే! - మ్యాచ్‌ను మలుపు తిప్పిన క్యాచ్- -వైరల్‌గా మారిన వీడియో**

అండర్-19 ప్రపంచకప్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్?లో టీమ్‌ఇండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ బ్యాట్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ సత్తాచా టాడు. బౌండరీ లైన్ వద్ద ఒక అద్భుతమైన క్యాచ్ పట్టి భారత జట్టుకు కీలకమైన వికెట్‌ను అందించాడు. దీంతో జట్టు విజయంలో బ్యాట్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ భాగ మైన సూర్యవంశీపై ప్రశంసలు కురుస్తున్నాయి. సూర్య వంశీ క్యాచ్ పట్టిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**సూపర్ క్యాచ్** రెండో ఇన్నింగ్స్లో 26వ ఓవర్‌ను ఆఫ్ స్పిన్నర్ విహాన్ మల్హోత్రా వేశాడు. విహాన్ వేసిన బంతిని బంగ్లా బ్యాటర్ మహ్మద్ సమీయున్ బసిర్ రతుల్ లాంగ్ ఆఫ్ మీదుగా భారీ షాట్ కొట్టాడు. దీంతో ఆ బంతి సిక్స్ వైపునకు దూసుకెళ్లింది. అయితే లాంగ్ ఆఫ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సూర్యవంశీ నమ్మశక్యం కానీ రీతిలో బంతి స్టాండ్స్‌లోకి వెళ్లకుండా ఆపగలిగాడు. సిక్స్ దిశగా వెళ్తున్న బంతిని బౌండరీ లైన్ వద్ద కళ్లుచెరిదే రీతిలో క్యాచ్ అందుకున్నాడు.

వెంటనే బౌండరీ లైన్ దాటకుండా తనను తాను కంట్రోల్ చేసుకోడానికి బంతిని స్టేడియంలోకి విసిరేశాడు. ఆ తర్వాత బౌండరీ లైన్లో కాలు పెట్టి, తిరిగి మైదానంలోకి వచ్చి బంతిని అందుకున్నాడు. ఇదంతా ఒక్క సెకన్లో జరిగిపోయింది. అలా వైభవ్ క్యాచ్ అందుకోవడంతో మహ్మద్ సమీయున్ ఔట్ అయ్యాడు. ఇది టీమ్‌ఇండియాకు చాలా కీలకమైన వికెట్ అయ్యింది. ఎందుకంటే ఆ తర్వాత బంగ్లాదేశ్ మ్యాచ్‌లో పుంజుకోలేకపోయింది. చివరికి భారత జట్టు చివరికి ఈ మ్యాచ్అబశ్రీశ్రీలో విజయం సాధించింది.

**విహాన్ మల్హోత్రా మాయాజాలం :** కానీ అద్భుతమైన బౌలింగ్‌తో టీమ్ ఇండియా ఆఫ్ స్పిన్నర్ విహాన్ మల్హోత్రా మ్యాచ్‌ను భారత్ వైపునకు టర్న్ చేసేశాడు. తన ఆఫ్‌స్పిన్‌తో బంగ్లాదేశ్‌ను తీవ్రంగా దెబ్బకొట్టాడు. మంచి టర్న్, బౌన్స్‌తో అతడు బంగ్లా మిడిలార్డర్ బ్యాటర్లను పెవిలియన్‌కు పంపాడు. 26 ఓవర్లలో 131/6తో నిలిచింది బంగ్లాదేశ్. తర్వాతి ఓవర్లో ఖిలాన్ ఓ వికెట్ పడగొట్టినప్పటికీ 12 రన్స్ ఇచ్చాడు. అయితే విహాన్ వేసిన 28వ ఓవర్లో బంగ్లా 3 పరుగులే ఇచ్చి 2 వికెట్లు తీశాడు. ఆఖరి ఓవర్లో ఇక్బాల్ హొస్సేన్‌ను హెనిల్ పటేల్ అవుట్ చేయడంతో టీమ్ ఇండియా విజయం సాధించింది.

**బంగ్లాపై భారత్ విజయం :** అండర్-19 ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా అదరగొట్టింది. ఈ టోర్నీలో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఆఫ్ స్పిన్నర్ విహాన్ మల్హోత్రా (4/14) మాయ చేసిన వేళ శనివారం వర్ష ప్రభావిత మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 18 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను తొలుత 49 ఓవర్లకు కుదించారు. భారత్ 48.4 ఓవర్లలో 238 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అభిజ్ఞాన్ కుందు (80; 112 బంతుల్లో 4x4, 3x6), వైభవ్ సూర్యవంశీ (72; 67 బంతుల్లో 6x4, 3x6) అదరగొట్టారు.వర్షం ఆటంకం కారణంగా బంగ్లాదేశ్ లక్ష్యాన్ని 29 ఓవర్లలో 165 పరుగులకు సవరించారు. బంగ్లాదేశ్ 28.3 ఓవర్లలో 146 పరుగులకే కుప్పకూలింది. అజిజుల్ హకిమ్ (51) టాప్ స్కోరఅబశ్రీశ్రీర్‌గా నిలిచాడు. బంగ్లా ఓ దశలో విజయం వైపునకు సాగినా, 22 పరుగుల వ్యవధిలో ఏడు వికెట్లు కోల్పోయి తీవ్రంగా దెబ్బతింది. టాస్ సమయంలో భారత్, బంగ్లా జట్ల కెప్టెన్లు షేక్ హ్యాండ్ ఇచ్చుకోలేదు. కానీ మ్యాచ్ అనంతరం ఆటగాళ్లు స్నేహపూర్వకంగా ఉన్నారు. షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నారు.



# హైదరాబాద్ కెప్టెన్‌గా మహ్మద్ సిరాజ్

## ముంబై, చత్తీస్‌గఢ్ మ్యాచ్‌లకు కెప్టెన్‌గా సిరాజ్

## 15 మందితో కూడిన హైదరాబాద్ జట్టు ప్రకటన



హైదరాబాద్ క్రికెట్ అభిమానులకు శుభవార్త. భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా నియమితులయ్యాడు. రంజీ ట్రోఫీ 2026లో హైదరాబాద్ జట్టుకు అతడు సారథ్యం వహించనున్నాడు. ముంబై, చత్తీస్‌గఢ్‌లతో జరిగే రంజీ మ్యాచ్‌లకు సిరాజ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) తెలిపింది. 15 మందితో కూడిన హైదరాబాద్ జట్టును బుధవారం సీనియర్ సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది.

ఇప్పటికే టీమిండియాలో కీలక పేసర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మహ్మద్ సిరాజ్.. ఇప్పుడు నాయకత్వ పాత్రలోకి అడుగుపెట్టాడు. తన అనుభవం, క్రమశిక్షణ, పోరాట తత్వంతో హైదరాబాద్ జట్టును విజయపథంలో నడిపిస్తాడని హెచ్‌సీఏ సెలెక్టర్లు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యువ ఆటగాళ్లకు సిరాజ్ నాయకత్వం ఎంతో ఉపయోగపడుత ంందని క్రికెట్ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

హైదరాబాద్ తరఫున మహ్మద్ సిరాజ్ గతంలో కీలక మ్యాచ్‌ల్లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఇప్పుడు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టడంతో.. ఆటతో పాటు వ్యూహాత్మక నిర్ణయాల్లోనూ తన సత్తా చాటే అవకాశం వచ్చింది. బౌలింగ్ యూనిట్‌ను సమర్థంగా నడిపిస్తూ జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో ఆయన పాత్ర కీలకంగా ఉండనుంది. మొత్తానికి హైదరాబాద్ కెప్టెన్‌గా సిరాజ్ నియామకం జట్టుకు కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. రానున్న దేశవాళీ సీజన్‌లో హైదరాబాద్ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

**హైదర్‌బాద్ జట్టు:** మహ్మద్ సిరాజ్ (కెప్టెన్), రాహు౯ సింగ్ (వైస్ కెప్టెన్), సివి మిలింద్, తనయ్ త్యాగరాజన్, రోహిత్ రాయుడు, హిమతేజ, వరుణ్ గౌడ్, అభిరథ్ రెడ్డి, రాహుల్ రాదేశ్ (కీపర్), అమన్‌రావు పేరాల, రక్షణ్ రెడ్డి, నితిన్ సాయియాదవ్, నితేష్ రెడ్డి, సాయి ప్రజ్ఞయ్ రెడ్డి (కీపర్), పున్నయ్య.

స్టాండ్‌బై ప్లేయర్స్: మికిల్ జైశ్వాల్, అవినాష్ రావు (కీపర్), కార్తికేయ, ప్రణవ్ వర్మ, నితీశ్ రెడ్డి.



# చెలరేగిన స్మృతి మంధాన

**ఆర్సీబీ వరుసగా నాలుగో విజయం**

డబ్ల్యూపీఎల్-4లో వరుసగా విజయాల తో దూసుకెళ్తున్న బెంగళూరు జట్టు మరోసారి తన సత్తా చాటింది. కేవలం 24 గంటల వ్యవధిలోనే మరో మ్యాచ్ ఆడిన ఆర్సీబీ, ఈసారి ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఘన విజయం సాధించింది. శనివారం జరిగిన ఈ కీలక పోరులో బెంగళూరు 8 వికెట్ల తేడాతో ఢిల్లీని ఓడించి, ప్లేఆఫ్స్ దిశగా మరో బలమైన అడుగు వేసింది.ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆరంభం లోనే భారీ ఎదురుదెబ్బ తగిలింది. కేవలం 10 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయి తీవ్ర ఒత్తిడిలో పడింది. లిజెలీ (4), లారా వోల్వార్ట్ (0), జెమీమా (4), మారిజేన్ కాప్ (0) తక్కువ స్కోర్లకే పెవిలియన్‌కు చేరారు. ఈ దశలో షెఫాలి వర్మ బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేసి ఢిల్లీ ఇన్నింగ్స్‌కు ప్రాణం పోసింది.

ఆర్సీబీ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు సంధిస్తూ ఢిల్లీపై ఒత్తిడి కొనసాగించారు. ముఖ్యం గా లారెన్ బెల్ అద్భుతమైన లైన్ అండ్ లెంగ్త్‌తో మూడు వికెట్లు పడగొట్టింది. సయాలి సత్ఘారే కూడా అదే స్థాయిలో బౌలింగ్ చేసి కీలక బ్రేక్‌లు అందించింది. ప్రేమ రావత్ కూడా మధ్య ఓవర్లలో చక్కగా రాణించింది. అయితే షెఫాలి వర్మ మాత్రం ఏమాత్రం వెనకడుగు వేయలేదు. 41 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులతో 62 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది.షెఫాలికి లూసీ హామిల్టన్ (36) మంచి సహకారం అందించగా, స్నేహ్ రాణా (22) కీలక పరుగులు జోడించింది. అయినప్పటికీ ఆర్సీబీ బౌలర్ల పట్టు వదలని దాడికి ఢిల్లీ 20 ఓవర్లలో 166 పరుగులకే ఆలౌటైంది. బెంగళూరు తరఫున లారెన్ బెల్ (3/26), సయాలి సత్ఘారే (3/27), ప్రేమ రావత్ (2/16) చక్కని ప్రదర్శన కనబరిచారు.

167 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు ఇన్నింగ్స్ ఆరంభంలో కొంత నెమ్మదిగా సాగింది. తొలి ఐదు ఓవర్లలో కేవలం 27 పరుగులు మాత్రమే సాధించి ఒక వికెట్ కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ స్మృతి మంధాన రంగంలోకి దిగడంతో మ్యాచ్ ముఖచిత్రమే మారిపోయింది. నందని బౌలింగ్‌లో సిక్స్‌తో తన జోరును ప్రారంభించిన స్మృతి, ఆ తర్వాత ఢిల్లీ బౌలర్లపై ఎదురుదాడి చేసింది.

జార్జియా వోల్ నుంచి స్మృతికి అద్భుతమైన సహకారం లభించింది. ఇద్దరూ కలిసి స్కోరు వేగాన్ని పెంచుతూ లక్ష్యాన్ని సులభం చేశారు. 10 ఓవర్లకే బెంగళూరు 83/1తో లక్ష్యం దిశగా దూసుకెళ్లింది. ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వని స్మృతి, కేవలం 31 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేసింది. సెంచరీకి చేరువైన స్మృతి మంధాన 96 పరుగుల వద్ద దురదృష్టవశాత్తు ఔటైంది. నందని బౌలింగ్‌లో లూసీ హామిల్టన్ పట్టిన అద్భుతమైన క్యాచ్‌కు ఆమె వెనుదిరిగింది.

అయినప్పటికీ అప్పటికే మ్యాచ్ పూర్తిగా బెంగళూరు చేతుల్లోకి వెళ్లిపోయింది. చివర్లో రిచా (7 నాటౌట్)తో కలిసి జార్జియా వోల్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా ముగించింది. 18.2 ఓవర్లలోనే రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి బెంగళూరు లక్ష్యాన్ని ఛేదించింది. జార్జియా వోల్ 54 పరుగులతో నాటౌట్‌గా నిలిచి విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ విజయంతో ఆర్సీబీ ఈ సీజన్‌లో వరుసగా నాలుగో గెలుపును నమోదు చేసి ప్లేఆఫ్స్‌కు మరింత చేరువైంది.

**సంక్షిప్త స్కోర్లు**:ఢిల్లీ క్యాపిటల్స్: 166 ఆలౌట్
(షెఫాలి వర్మ 62, లూసీ హామిల్టన్ 36, స్నేహ్ రాణా 22; లారెన్ బెల్ 3/26, సయాలి సత్ఘారే 3/27, ప్రేమ రావత్ 2/16)
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: **18.2 ఓవర్లలో** 169/2
(స్మృతి మంధాన 96, జార్జియా వోల్ 54 నాటౌట్; నందని 1/34, మారిజేన్ కాప్ 1/21)

# అఖిల్ అక్కినేని సెంచరీ..

## తెలుగు వారియర్స్ భారీ విజయం..!



సెలబ్రిటీ క్రికెట్ లీగ్ 2026 సీజన్‌లో తెలుగు వారియర్స్ అదరగొట్టింది. విశాఖపట్నంలోని ఏసీఏ--వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ దే షేర్ జట్టుపై 52 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. తెలుగు వారియర్స్ కెప్టెన్ అక్కినేని అఖిల్ సెంచరీతో జట్టు భారీ స్కోర్ చేసింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన తెలుగు వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 184 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ అఖిల్ అక్కినేని అసాధారణ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. కేవలం 56 బంతుల్లోనే 7 ఫోర్లు, 6 సిక్సర్లతో 101 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మరో ఎండ్‌లో అశ్విన్ బాబు 51 బంతుల్లో 9 ఫోర్లతో 60 పరుగులు చేసి అఖిల్‌కు చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి భాగస్వామ్యంతో తెలుగు వారియర్స్ భారీ స్కోరు సాధించింది.ఇక 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ దే షేర్ జట్టు తెలుగు వారియర్స్ బౌలర్ల ధాటికి ఎక్కువ సేపు నిలబడలేకపోయింది. 18.2 ఓవర్లలోనే 132 పరుగులకు ఆలౌటైంది. పంజాబ్ జట్టులో కరణ్‌వాహి (56), హర్డీ సంధు (28) మినహా మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. తెలుగు వారియర్స్ బౌలింగ్ విభాగంలో వినయ్ మహదేవ్ 3 వికెట్లు పడగొట్టగా.. సామ్రాట్ 2 వికెట్లు తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లను జియో హాట్‌స్టార్‌లో లైవ్ స్ట్రీమింగ్ ద్వారా అభిమానులు వీక్షించవచ్చు.

# కొత్త డ్రామా మొదలు పెట్టిన బంగ్లాదేశ్..

**2026 టీ20 వరల్డ్ కప్ వేదికల విషయంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య నడుస్తున్న వివాదం - పాకిస్థాన్ బాటలోనే నడుస్తూ, భారత్‌లో ఆడేందుకు సవాలక్ష సాకులు**

**ఐసీసీ ముందు ఒక వింత కోరికను ఉంచిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు బంగ్లాదేశ్ : కొత్త డ్రామా మొదలు పెట్టిన బంగ్లాదేశ్..అందుకు అసలు ఐసీసీ ఒప్పుకుంటుందా?**

2026 టీ20 వరల్డ్ కప్ వేదికల విషయంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య నడుస్తున్న వివాదం ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. పాకిస్థాన్ బాటలోనే నడుస్తూ, భారత్‌లో ఆడేందుకు సవాలక్ష సాకులు చెబుతున్న బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, ఇప్పుడు ఐసీసీ ముందు ఒక వింత కోరికను ఉంచింది. తన మ్యాచ్‌లను భారత్ నుండి తరలించడం సాధ్యం కాదని అర్థం చేసుకున్న బీసీబీ, ఇప్పుడు ఏకంగా గ్రూపు మార్చమంటూ కొత్త పల్లవి అందుకుంది. అసలు విషయం ఏమిటంటే.. ముస్తాఫి జుర్ రెహమాన్‌ను ఐపీఎల్ నుంచి తప్పించిన ఉదంతం తర్వాత భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీంతో 2026 టీ20 ప్రపంచకప్‌లో తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు మార్చాలని బీసీబీ మొండికేసింది. అయితే ఈ ప్రతిపాదనను ఐసీసీ ఏమాత్రం పట్టించుకోలేదు. షెడ్యూల్ మార్చడం కుదరదని స్పష్టం చేయడంతో, బంగ్లాదేశ్ ఇప్పుడు మైండ్ గేమ్ మొదలుపెట్టింది. “మా మ్యాచ్‌లు మార్చడం కుదరకపోతే.. కనీసం మాగ్రూపునైనా మార్చండి” అం టూ కొత్త ప్రతిపాదనను ఐసీసీ ముందు పెట్టింది.

ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ గ్రూప్-సిలో ఉంది. ఇందులో వెస్టిండీస్, ఇంగ్లాండ్, నేపాల్, ఇటలీ వంటి జట్లు ఉన్నాయి. బంగ్లాదేశ్ తన లీగ్ మ్యాచ్‌లను కోల్ కతా, ముంబైలలో ఆడాల్సి ఉంది. కానీ వీరికి భారత్‌లో ఆడటం ఇష్టం లేదు. అందుకే గ్రూప్-బిలో ఉన్న ఐర్లాండ్ స్థానంలో తమను చేర్చమని కోరుతోంది. ఎందుకంటే గ్రూప్-బి మ్యాచ్‌లు శ్రీలంకలోని కొలంబో, పల్లెకెలె వేది కగా జరగనున్నాయి. అంటే గ్రూపు మారితే ఆటోమేటిక్ గా వేదిక కూడా మారుతుందన్నది బంగ్లాదేశ్ ఎత్తుగడ. ఐర్లాండ్‌ను గ్రూప్-సికి పంపి, తమను శ్రీలంకలో ఆడే గ్రూపులోకి చేర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రతినిధులు ఇటీవల ఐసీసీ అధికారులతో భేటీ అయ్యారు. తమ టీమ్, మీడియా ప్రతినిధులు, అభిమానుల భద్రత దృష్ట్యా భారత్‌లో ఆడటం క్షేమం కాదని వారు వాదిస్తున్నారు. ఐసీసీ ప్రతినిధులు గౌరవ్ సక్సేనా, ఆండ్రూ ఎఫ్‌గ్రేవ్ ఈ భేటీలో పాల్గొన్నారు. భారత్‌లో కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని ఐసీసీ హామీ ఇస్తున్నప్పటికీ, బీసీబీ మాత్రం శ్రీలంక వైపే మొగ్గు చూపుతోంది.



బంగ్లాదేశ్ కోరుతున్నట్లుగా గ్రూపులను మార్చడం అంత సులభం కాదు. ఇది జరిగితే మొత్తం టోర్నమెంట్ షెడ్యూల్, టికెట్ సేల్స్, బ్రాడ్‌కాస్టింగ్ ఒప్పందాలన్నీ తారుమారవుతాయి. కేవలం ఒక దేశం కోసం ఇంతటి రిస్క్ తీసుకోవడానికి ఐసీసీ సిద్ధంగా లేదు. ఆచరణాత్మకంగా అనేక ఇబ్బందులు ఉన్నందున, బంగ్లాదేశ్ పెట్టిన ఈ గ్రూప్ మార్పిడి కండిషన్‌ను ఐసీసీ తిరస్కరించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

**కోహ్లీ పోరాటం వృథా..**

# కివీస్‌దే సిరీస్

ఇండోర్: న్యూజిలాండ్‌తో మూడో వన్డేలో భారత్ ఓటమిపాలైంది. కివీస్ 41 పరుగుల తేడాతో గెలిచి 2-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. విరాట్ 91 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. కోహ్లికి ఇది 54వ వన్డే సెంచరీ. ఈ మ్యాచ్‌లో కోహ్లీ (124) పోరాటం వృథా అయింది. నితీశ్(53), హర్షిత్‌రాణా(52) అర్ధశతకాలతో రాణించినా ఫలితం దక్కలేదు. కివీస్ నిర్దేశించిన 338 లక్ష్యాన్ని ఛేధించే క్రమంలో భారత్ 46 ఓవర్ల వద్ద 296 పరుగులకే ఆలౌటైంది. కివీస్ బౌలర్లలో ఫౌక్స్ 3, క్రిస్టియన్ 3, లనెక్స్ 2, జెమీసన్ 1 వికెట్ తీశారు.

అంతకు ముందు రాజ్‌కోట్ వేదికఅబశ్రీశ్రీగా జఅబశ్రీశ్రీరుగుతున్న నిర్ణఅబశ్రీశ్రీయాత్మఅబశ్రీశ్రీకఅబశ్రీశ్రీమైన మూడో వఅబశ్రీశ్రీన్డేలో టీమిండియాకు న్యూజిలాండ్ 338 పఅబశ్రీశ్రీరుగుల భారీ లఅబశ్రీశ్రీక్ష్యాన్ని నిర్దేశించింది.





టాస్ గెలిచిన ఫీల్డింగ్ ఎంచుకున్న టీమిండియాకు తొలుత బౌలఅబశ్రీశ్రీర్లు శుభారంభం అందించారు. ఆదిలోనే కీలకమైన మూడు వికెట్లు కోల్పోయిన కివీస్ జట్టును.. డారిల్ మిచెల్(137) తన దూకుడుతో భారీ సెంచరీ చేసి గాడిలో పెట్టాడు. ఓపెనర్లు కాన్వే(5), హెన్రీ నికోల్స్(0) స్వల్ప పరుగులకే పెవిలియన్ చేరగా.. డారిల్ మిచెల్(137), విల్ యంగ్(30) ఆదుకున్నారు. యంగ్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన గ్లె?న్ ఫిలిప్స్(106) చెలరేగాడు. మిచెల్, ఫిలిప్స్ ఇద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు ఏకంగా 219 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. భారత బౌలర్లు ఎలాంటి ప్రణాళికలు వేసినా ఫలించలేదు. మిచెల్ ఔటయ్యాక.. బ్యాటర్లంతా పెవిలియన్‌కు క్యూ కట్టారు. మిచెల్ హే(2), ఫోక్స్(10), క్లార్కే(11) విఫలమయ్యారు.

మిచెల్ 131 బంతుల్లో 15 ఫోర్లు, మూడు సిక్సఅబశ్రీశ్రీర్లఅబశ్రీశ్రీతో 137 పఅబశ్రీశ్రీరుగులు, ఫిలిప్స్ 88 బంతుల్లో తొమ్మిది ఫోర్లు, మూడు సిక్సఅబశ్రీశ్రీర్లఅబశ్రీశ్రీతో 106 పఅబశ్రీశ్రీరుగులతో రాణించారు. ఇద్దఅబశ్రీశ్రీరు కఅబశ్రీశ్రీలిసి నాలుగో వికెట్‌కు 188 బంతుల్లో 219 పఅబశ్రీశ్రీరుగుల భాగఅబశ్రీశ్రీస్వామ్యాన్ని నఅబశ్రీశ్రీమోదు చేశారు. ఇద్దఅబశ్రీశ్రీరు క్రీజులో కుదురుకోవఅబశ్రీశ్రీడంతో ఆ జఅబశ్రీశ్రీట్టు భారీ స్కోర్ సాధించఅబశ్రీశ్రీగఅబశ్రీశ్రీలిగింది. ఆ తఅబశ్రీశ్రీర్వాత ఇద్దఅబశ్రీశ్రీరు అవుట్ అవఅబశ్రీశ్రీడంతో కాస్త స్కోర్ తఅబశ్రీశ్రీగ్గింది. చివఅబశ్రీశ్రీరఅబశ్రీశ్రీలో కెప్టెన్ మైఖేల్ బ్రేస్‌వెల్ సైతం విరుచుకుపఅబశ్రీశ్రీడఅబశ్రీశ్రీడంతో స్కోర్ 330 పఅబశ్రీశ్రీరుగులు దాటింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా చెరో మూడు వికెట్లు తీయగా.. మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు.

# నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి

విశ్వ విఖ్యాత నట సారభౌమ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. ఫిల్మ్‌నగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి సినీ పరిశ్రమకు చెందిన పలు శాఖల ప్రముఖులు పూల మాలలతో నివాళి అర్పించారు. కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ 'తెలుగు సినిమా చరిత్రలో నంబర్‌వన్ ఎన్టీఆర్. ఆయన ఆ రోజున తెలుగుదేశం పార్టీ స్థాపించకపోతే ఈరోజున చాలామంది రాజకీ యాల్లో, పలు పదవుల్లో ఉండేవారు కాదు. తెలుగు ఇండస్ట్రీకి ఎన్టీఆర్, ఏయన్నార్ రెండు కళ్లు. ఇప్పుడు ఇద్దరూ లేరు. అక్కినేని నాగేశ్వరరావు విగ్రహం కూడా పెట్టాలని నా కోరిక. అందుకు పరిశ్రమ పెద్దలు కృషి చేయాలని కోరుకుంటున్నా' అని అన్నారు. మాదాల రవి మాట్లాడుతూ... 'తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి నందమూరి తారక రామారావు. తెలుగు జాతికి, సినిమాకు గుర్తింపు తీసుకొచ్చిన అలాంటి వ్యక్తి భారతరత్న ఇవ్వాలి. దానికోసం మనమంతా కృషి చేయాలి' అన్నారు. పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ 'మనదేశం' చిత్రంలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్ ప్రకారమే ఒక్కోమెట్టు ఎక్కుతూ ఏ స్థాయికి ఎదిగారో అందరికీ తెలిసిందే. ఆయన మనల్ని విడిచి 30 ఏళ్లు దాటిని... ఇప్పటికీ మా అందరికీ సజీవంగా వచ్చి పలకరిస్తునట్టే ఉంటుంది అని అన్నారు.



## త్వరలోనే పెద్ది బిగ్ షెడ్యూల్


● రాచ్ చరణ్

రామ్ చరణ్ తాజా చిత్రం స్పోర్ట్స్ డ్రామా పెద్ది. ఈ చిత్రానికి బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్నసంగతి తెలిసిందే. త్వరలోనే ఈ చిత్రం బిగ్ షెడ్యూల్ ప్రారంభం కాబోతోంది. ఈ షెడ్యూల్ కోసం రామ్ చరణ్ ప్రత్యేకంగా సిద్ధమవుతున్నారు. తాజాగా విడుదలైన స్టిల్ లో రామ్ చరణ్ బీస్ట్ మోడ్ లో కనిపించడం అదిరిపోయింది. రాక్ సాలిడ్ మసిల్స్, ఇంటెన్స్ గా కనిపించిన లుక్ క్షణాల్లో వైరల్ అయ్యింది. పెద్ది ఫస్ట్ సింగిల్ చికిరి చికిరి ఐదు భాషలలో 200 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించింది. త్వరలోనే మరో పాటని రిలీజ్ చేయబోతున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రి మూవీ మేకర్స్ గర్వంగా సమర్పించిన ఈ చిత్రంలో జాన్వి కపూర్ హీరోయిన్. మార్చి 27న పెద్ది థియేట్రికల్ రిలీజ్ కాబోతుందని మేకర్స్ మరోసారి అనౌన్స్ చేశారు.

## మల్టీస్టారర్స్‌కి రెడీ



విక్టరీ వెంకటేష్ లాస్ట్ సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం అంటూ వచ్చి సూపర్ హిట్ కొట్టాడు. ఈ సంక్రాంతికి ఆయన సినిమా లేదు కదా అనుకున్న ఫ్యాన్స్ కి మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ సినిమాతో సర్ ప్రైజ్ ఇచ్చాడు. అనిల్ రావిపూడి ఎలా వెంకీని ఎం.ఎస్.జి లో తీసుకొచ్చాడో కానీ సినిమాకు వెంకటేష్ కూడా అదనపు ఆకర్షణ అయ్యాడు. చిరంజీవి అంటే విపరీతమైన అభిమానం ఉన్న వెంకటేష్ ఇలా మెగా బాస్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం తెలుగు సినీ లవర్స్ కి సూపర్ జోష్ అందిస్తుంది. మల్టీస్టారర్స్ కి వెంకటేష్ రెడీ.. వెంకటేష్ ఇప్పుడే కాదు ఎప్పటి నుంచో మల్టీస్టారర్స్ కి తాను రెడీ అనేశాడు. రామ్ తో కలిసి మసాలా సినిమా చేశాడు వెంకటేష్. ఆ సినిమా అంత గొప్ప రిజల్ట్ అందు కోలేదు. ఆ తర్వాత మహేష్ తో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చేశాడు. ఆ సినిమాలో వెంకటేష్, మహేష్ ఇద్దరు స్టార్స్ గా కాకుండా జస్ట్ యాక్టర్స్ గా అలరించారు. ఇక పవన్ కళ్యాణ్ తో గోపాల గోపాల సినిమా చేసి ఆడియన్స్ ని మెప్పించారు. ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవితో కలిసి అదరగొట్టారు. సినిమాలో వెంకీ వచ్చేంత వరకు ఒక లెక్క అయితే వెంకటేష్ వచ్చాక చిరు, వెంకీ అలా ఇద్దరు లెజెండరీ యాక్టర్స్ ని తెర మీద చూస్తుంటే ఇది కదా సినీ లవర్స్ కోరుకునేది అన్నట్టుగా ఉంది. వెంకటేష్ ఓ పక్క తన సోలో సినిమాలతో తన ఫ్యాన్స్ ని అలరిస్తూనే ఉన్నాడు. లాస్ట్ ఇయర్ సంక్రాంతికి వస్తున్నాం లాంటి సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకున్నాడు. ఆ హిట్ జోష్ మర్చిపోకముందే మన శంకర వరప్రసాద్ తో మళ్లీ మరో సూపర్ హిట్ ఇచ్చాడు. ఎలాంటి ఈగో లేకుండా.. స్క్రీన్ స్పేస్ తక్కువ ఉన్నా.. వెంకటేష్ మాత్రమే ఇలా ఎలాంటి ఈగో లేకుండా ఎలాంటి రోల్ కి అయినా స్క్రీన్ స్పేస్ ఎంత తక్కువ ఉన్నా చేయగలడు. తన ఫ్యాన్ బేస్ తెలిసినా కూడా ఫ్యాన్స్ తనని ఎలా అయినా యాక్సెప్ట్ చేస్తారన్న నమ్మకంతోనే వెంకీ సార్ ఇలాంటి ప్రయత్నాలు చేస్తారని చెప్పొచ్చు. మన శంకర వర ప్రసాద్ చూస్తుంటే చిరు, వెంకీ తో సాధ్యమైంది కాబట్టి బాలయ్య, నాగార్జున కూడా కలిసి ఇలా నలుగురు హీరోలు కలిసి అదరగొట్టే సినిమా వచ్చే ఛాన్స్ కూడా ఉందనిపిస్తుంది.

## సందీప్‌రెడ్డి వంగా సక్సెస్ సీక్రెట్



స్టార్ హీరోల సినిమాలు, బడా ప్రొడక్షన్ కంపనీల కలయికలో స్టార్ డైరెక్టర్ సినిమా అంటే దాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. దానికి అడగకుండానే ప్రమోషన్ వచ్చేస్తుంటుంది. లీకులూ అదే స్థాయిలో బయటికి వచ్చేస్తుంటాయి. అయితే ఇదే సమయంలో తమ ప్రాజెక్ట్‌లకు సంబంధించిన అప్ డేట్‌లని అనుకున్న సమయానికి అందించే విషయంలో మాత్రం భారీ నిర్మాణ సంస్థలు, డైరెక్టర్లు ఆపసోపాలు పడుతుంటారు. కారణం పర్‌ఫెక్ట్ ప్లానింగ్ లేకపోవడం.. సరైన సమయానికి షూటింగ్ షెడ్యూల్స్‌ని పూర్తి చేయలేకపోవడం. ఈ కారణాల వల్లే సినిమాల రిలీజ్ డేట్‌లు, ఫస్ట్ లుక్ అప్ డేట్‌లు ఆలస్యం అవుతూ ఉంటాయి. కారణం స్టార్ హీరో..తన డేట్స్‌ని అడ్జెస్ట్ చేయలేని తనం.. అనుకున్న విధంగా హీరోని మౌల్డ్ చేసుకోలేకపోవడం.. ప్రాజెక్ట్ మొత్తం హీరో చేతుల్లోనే ఉండటం.. తను చెప్పినట్టే నడవడం.. ఇలాంటి కారణాల వల్ల షూటింగ్ ఆలస్యం కావడమే కాకుండా దీనికి సంబంధించిన అప్ డేట్‌లు కూడా అనుకున్న సమయానికి రావు అన్నది గత కొన్నేళ్లుగా ఇండస్ట్రీలో జరుగుతూనే ఉంది. అయితే దాన్ని ఇప్పుడో డైరెక్టర్ బ్రేక్ చేస్తున్నాడు. తనే సందీప్ రెడ్డి వంగ. యస్.. స్టార్ ఎవరైనా సరే.. ప్రొడక్షన్ కంపనీ ఏదైనా సరే అంతా తన చేతుల్లో ఉండాల్సిందే.. రణ్‌బీర్ కపూర్ లాంటి స్టార్ కూడా 'యానిమల్' మూవీ టైమ్‌లో సందీప్‌రెడ్డి వంగకు సరెండర్ అయ్యాడంటే అతని టాలెంట్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. సినిమాపై ఎన్ని వివాదాలు ఎదురైనా సింగిల్ హ్యాండ్‌తో సందీప్ హ్యాండిల్ చేసిన విధానం, సినిమా పబ్లిసిటీని డిజైన్ చేసిన తీరు బాలీవుడ్ వర్గాలనే విస్మయానికి గురి చేసిందంటే అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు ఇదే ఫార్ములాని, అదే ప్లానింగ్‌ని ప్రభాస్ 'స్పిరిట్'కి వాడేస్తున్నాడు సందీప్ రెడ్డి వంగ. పాన్ ఇండియా స్టార్ అయినా సరే ప్రభాస్‌ని ఒప్పించి తాను అనుకున్నది అనుకున్న టైమ్‌కు వచ్చేలా ప్లాన్ చేసుకుంటున్నాడు. డిసెంబర్‌లో ఈ మూవీ షూటింగ్ ని ప్రారంభించి రాకెట్ స్పీడుతో పూర్తి చేస్తున్నాడు. ప్రభాస్ లాంటి స్టార్ హీరోతో ఫస్ట్ షెడ్యూల్‌ని కంప్లీట్ చేయడానికి మిగతా వారు ఆపసోపాలు పడుతుంటే సందీప్ మాత్రం పర్‌ఫెక్ట్ ప్లానింగ్‌తో ఫినిష్ చేసి షాక్ ఇచ్చాడు. ప్రభాస్ వరుస ప్రాజెక్ట్‌లు చేస్తూ తీరికలేని షెడ్యూల్‌లో వర్క్ చేస్తూ ఉన్నా కానీ తనదైన ప్లానింగ్‌తో ఫస్ట్ షెడ్యూల్‌ని పూర్తి చేసి సందీప్ తన టాలెంట్ ఏంటో మరోసారి నిరూపించాడు.

## యూనిక్ కాన్సెప్ట్‌తో వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ



వరుణ్ తేజ్ 15వ చిత్రం, టాలెంటెడ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. యు.వి. క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్, గ్లింప్స్ జనవరి 19న రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా వరుణ్ కెరీర్‌లోనే వెరీ స్పెషల్, ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌గా ఉండబోతోంది. హారర్‌కామెడీ, ఇండియన్ ? కొరియన్ బ్యాక్‌డ్రాప్, యూనిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్. సత్య కీలక పాత్రలో కనిపించనున్నారు. 'తొలిప్రేమ' తర్వాత వరుణ్ థమన్ కాంబో మరోసారి అదరగొట్టే ఆల్బమ్ ఇవ్వబోతోంది.

# నష్టాలు వచ్చినా తీరు మారట్లా?

**సంక్రాంతి.. టాలీవుడ్ కు పెద్ద పండుగ అన్న విషయం అందరికీ తెలిసిందే. దీని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సంక్రాంతి బరిలో దిగాలని ప్రతిఒక్క హీరోకి ఉంటుంది. ఇటు హీరోలు అటు నిర్మాతలు ఇద్దరూ కూడా పోటీ పడుతుంటారు. సంక్రాంతి రిలీజ్ డేట్స్ కోసం ఎంతో ముందుగానే కర్చీపులు వేసేస్తారు. ఇక ఇది ప్రతీ ఏటా జరిగే సంబరమే. సినిమా సంబరం అని చెప్పవచ్చు. అలా ఏటా వివిధ సినిమాలు థియేటర్స్ లో విడుదలవుతుంటాయి. ఈసారి సంక్రాంతికి కూడా ఐదు తెలుగు స్ట్రయిట్ చిత్రాలు రిలీజ్ అయ్యాయి. అయితే సంక్రాంతి విండోలో ఎప్పుడైనా మూడు లేదా నాలుగు చిత్రాలకు స్కోప్ ఉంటుంది. కానీ అంతకు మించి విడుదలైతే అన్నీ ఇన్నీ పాట్లు కావు. అవేంటంటే ఒకటి డేట్లు గొడవ అయితే రెండోది థియేటర్ల గొడవ. ఇక థియేటర్స్ విషయంలో కచ్చితంగా ఇబ్బంది వస్తుంది. దీంతో సినిమాల్లో కంటెంట్ ఉన్నా.. స్క్రీన్స్ అనుకున్న స్థాయిలో దొరక్కపోవడం వల్ల.. అంచనా వేసిన వసూళ్లు రావు. అది అందరికీ తెలిసిన విషయమే.**






ఈసారి పొంగల్ కు అదే సీన్ రిపీట్ అయింది. ఐదుగురు హీరోలు ఒకేసారి రావడంతో.. కొందరి చిత్రాలకు థియేటర్స్ అనుకున్న విధంగా దొరకలేదు. దీంతో కచ్చితంగా ఆయా సినిమాల నిర్మాతలకు దాని వల్ల నష్టం వాటిల్లుతుంది. ఇప్పుడు సినీ ఇండస్ట్రీలో ఇదే హాట్ టాపిక్ గా మారింది. అంత పోటీ మధ్య రిలీజ్ చేయడం కన్నా.. తర్వాత విడుదల చేసి ఉంటే బాగుండేదని ఇండస్ట్రీలో కొందరు చెవులు కొరుక్కుంటున్నట్లు వినికిడి.

అయితే ఈ ఏడాది సంక్రాంతి సీజన్ కంప్లీట్ కూడా అవ్వలేదు.. అప్పుడే వచ్చే ఏడాది పొంగల్ సీజన్ కు పోటీ స్టార్ట్ అయింది. అదేంటి మరీ ఇంత త్వరగానా అంటే అదేంటో చూద్దాం. సంక్రాంతి సినిమా సంబరం గురించి సంవత్సరం ముందే చర్చ ప్రారంభమైంది. ఈసారి నష్టం వాటిల్లిన విషయం తెలిసినా కూడా అప్పుడే మళ్లీ ఆరుగురు నిర్మాతలు తమ సినిమాలు వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ చేయాలని చూస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే... అందులో కొందరు ఇంకా షూటింగ్స్ కూడా స్టార్ట్ చేయకపోవడం గమనార్హం.



వచ్చే ఏడాది సంక్రాంతికి పోటీ పడుతున్నట్టు టాక్ వినిపిస్తున్న సినిమాలు ఇవే... చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మెగా 158, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారు. తేజ సజ్జా చిత్రం, శ్రీను వైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న శర్వానంద్ చిత్రం, కమల్ హాసన్ నిర్మిస్తున్న రజనీకాంత్ తలైవర్ 173, వెంకటేష్– అనిల్ రావిపూడి కాంబోలో రాబోయే చిత్రం, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఒక మూవీ. అలా ఇప్పటికే లిస్ట్ లో ఆరు సినిమాలు చేరడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఒకేసారి అన్ని సినిమాలు అంటే అసలు వర్కౌట్ అయ్యే విషయం కాదు. ఏడాది పొడవునా విడుదల చేయకుండా.. అంతా సంక్రాంతి సీజన్ నే క్యాష్ చేయాలనుకుంటున్నారని ఇటు అభిమానులు అటు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ కోడైకూస్తున్నాయి. ఈ సంవత్సరం సంక్రాంతికి గందరగోళం ఏర్పడినా కూడా అదే తీరా అంటూ క్వశ్చన్ చేస్తున్నారు. మరి చివరికి ఏం జరుగుతుందో వేచి చూడాలి.










# సూర్య సినిమా

## చీరకట్టులో సంయుక్త సోయగాలు



సంయుక్త మీనన్.. పవన్ కళ్యాణ్ హీరోగా రానా కీలక పాత్రలో పోషిస్తూ వచ్చిన భీమ్లా నాయక్ సినిమాలో రానాకి జోడిగా.. తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఇకపోతే పలు చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన ఈమె గత ఏడాది బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన అఖండ సీక్వెల్ అఖండ 2 సినిమాలో నటించి తన అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ఇక ఈ ఏడాది శర్వానంద్ హీరోగా వచ్చిన నారీ నారీ నడుమ మురారి సినిమాలో హీరోయిన్గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతి సందర్భంగా వచ్చిన ఈ సినిమా మంచి కామెడీ ఎంటర్‌టైన్మెంట్ మూవీ అని చెప్పవచ్చు. ఇకపోతే ప్రస్తుతం సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి వచ్చిన నేపథ్యంలో మరొకవైపు తన అందంతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా పట్టుచీర కట్టుకొని అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా భిన్నభిన్నమైన ఫోజులు ఇస్తూ ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది. సింపుల్ హెయిర్ స్టైల్ తో జడలో మల్లె పువ్వులు పెట్టుకొని చేతిలో తామర పువ్వు పట్టుకొని ఏదో ఆలోచిస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా పెద్ద పెద్ద జుంకాలతో తన అందాన్ని రెట్టింపు చేసుకున్న ఈమె మెడలో ఏమీ లేకపోయినా తన అందంతో అభిమానులను ఆకట్టుకుంది..మొత్తానికైతే సంయుక్త మీనన్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్గా మారుతున్నాయి. 2016లో పాప్ కార్న్ అనే మలయాళం చిత్రంతో హీరోయిన్గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి.. తమిళ్, కన్నడ, తెలుగు సినిమాలలో నటిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది. భీమ్లా నాయక్ సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె.. కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన బింబిసారా సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. తర్వాత కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నేరుగా తెలుగులో చేసిన చిత్రం సార్. ఈ సినిమాలో టీచర్ పాత్రలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇక ఆ తర్వాత వచ్చిన విరూపాక్ష సినిమాలో మరోసారి తన నటనతో మంచి మార్కులు వేయించుకుందని చెప్పవచ్చు. హీరోయిన్గా ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఇందులో డెవిల్ పాత్రలో అందరిని భయపెట్టేసింది. అలా తన పర్ఫామెన్స్ తో మెప్పిస్తున్న ఈమె ఇప్పుడు నారి నారి నడుమ మురారి చిత్రంలో మరోసారి మెప్పించింది. ఇక ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు సినిమాలో నటిస్తోంది. ఇందులో మరో హీరోయిన్ నభా నటేష్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇక తర్వాత మహారాగ్ని అనే హిందీ సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా రామ్ అనే మలయాళం చిత్రంలో నటిస్తున్న ఈమె.. బెంజ్ అనే తమిళ చిత్రంలో కూడా నటిస్తోంది.

## యాక్షన్ కింగ్ ఎనర్జిటిక్, మాస్ సాంగ్



మల్టీ టాలెంటెడ్ నటుడు, దర్శకుడు యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో రాబోతోన్న కొత్త సినిమా సీతా పయనం. ఈ చిత్రంలో అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ మూవీలో నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. అర్జున్ కూడా ఓ ప్రత్యేకమైన పాత్రలో కనిపించనున్నారు. అర్జున్ మేనల్లుడు ధ్రువ సర్జా మరో స్పెషల్ కామియో రోల్ పోషించడం విశేషం. ధ్రువ సర్జా పాత్రను పరిచయం చేస్తూ వదిలిన 'బసవన్న' పాట ఎంతో అద్భుతంగా ఉంది. అనూప్ రూబెన్స్ ఇచ్చిన బాణీ ఎంతో పవర్ ఫుల్‌గా ఉంది. ఈ సినిమాలో 'బసవన్న' పాత్ర ఎంత ఇంపార్టెంట్ అన్నది ఈ పాటలో చూపించారు. కాసర్ల శ్యాం లిరిక్స్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండగా.. నకాస్ అజీజ్, ఎల్. కీర్తన గాత్రం శ్రోతలకు వినసొంపుగా ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని పూర్తి చేశారు. ఈ సినిమాను ఫిబ్రవరి 14న రిలీజ్ చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044